# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సూర్య 19వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 12 జనవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 83

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం బహుళ పక్షం నవమి మ.1.58, స్వాతి రా.10.35, వర్జ్యం తె.4.45 నుండి 6.31 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.27 నుంచి 11.11 వరకు తిరిగి మ.2.39 నుంచి 3.23 వరకు

### ప్రపంచమంతా అనిశ్చితి ఉన్నా

# భారత్‌లో మాత్రం స్థిరత్వం

- ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్
- మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా భారత్ పయనం
- అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థతో అదుపులో ద్రవ్యోల్బణం
- అత్యధికంగా వ్యాక్సిన్లు ఉత్పత్తి చేస్తున్న దేశం మనదే
- వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సును ప్రారంభించిన మోడీ



ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్న సమయంలో భారత్ రాజకీయ స్థిరత్వం, సుస్థిరతతో ఉందన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని అన్నారు. త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తుందని వెల్లడించారు. ప్రస్తుత సమయంలో మౌలిక సదుపాయాలతో పాటు, పరిశ్రమలకు సిద్ధంగా ఉన్న కార్మిక శక్తి అత్యంత అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆదివారం గుజరాత్ కచ్‌లో ఏర్పాటు చేసిన వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సును ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు.

6లో

### మదురోకు సాయం

# చేయొద్దు



6లో

- న్యాయవిచారణపై ఖర్చు చేస్తే ఖబడ్దార్
- వెనెజువెలా చమురు ఆదాయంపై ట్రంప్ కీలక ఆదేశం
- చమురుపై అమెరికా ప్రభుత్వంతోనే ఒప్పందాలు చేసుకోండి
- అమెరికా ఇంధన కంపెనీలకు ట్రంప్ సూచన

### శబరిమలలో మకరజ్యోతి

# దర్శనంకు సర్వం సిద్ధం



జనవరి 14వ తేదీ మధ్యాహ్నం 3.13 గంటలకు మకరజ్యోతి

వివరాలు-6లో



6లో

### రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల

# ప్రమాద బీమా

### రామగుండం బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు, సురేఖ

రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న 5.14 లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రామాద బీమా సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించనుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రామగుండం బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకడం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషకరం. ఇండ్లు కట్టుకోవడానికి స్థలాలు కూడా లేని నిరుపేదలకు స్థలాల ఇచ్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం ఆనందకరం. టిఆర్ఎస్ పదేళ్లు ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్న సమయంలో పేదవాడి అవసరాలు ఏమాత్రం తీర్చలేదు. టిఆర్ఎస్ నాయకులు దొరల మనస్తత్వంతో నాడు పరిపాలన చేస్తూ ప్రజలను పీడించారు.

## కుర్చీ కోసం కుమ్ములాట లేదు-అదంతా మీ సృష్టే

- కాంగ్రెస్‌లో సీఎం సీటు వార్ అంటూ బీజేపీ ప్రచారం
- సంక్రాంతి తర్వాత అసలు సినిమా ఉందన్న కమలనాథులు
- ఇదంతా ఉత్తుత్తిదేనని కొట్టిపారేసిన కర్ణాటక సీఎం సిద్ధరామయ్య



6లో

## ప్రపంచ చమురు నిధి వెనిజులా

- అపారమైన నిల్వలు ఉన్నా తప్పని సవాళ్లు
- అత్యధిక, ఆంక్షలు, మౌలిక సదుపాయాల కొరత
- పరిస్థితుల కారణంగా పడిపోతున్న చమురు ఉత్పత్తి



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### త్వరలో అదనపు

# తహశీల్దార్లు

- ఎన్నికల వేళ మంత్రి పొంగులేటి సంచలన ప్రకటన
- కేటీఆర్ పగటి కలలు మానుకోవాలని సెటైర్లు



2లో

త్వరలోనే రాష్ట్రంలోని ఎక్కువ జనాభా ఉన్న పట్టణాలకు అదనంగా ఎమ్మార్వోలను కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలోని లక్ష 50 వేల నుంచి 2 లక్షల జనాభా కలిగిన పట్టణాలు ఉన్నాయని ఈ పట్టణాలకు ఒక్కో తహశీల్దార్ ఉంటారు. కానీ ఇంత ఇంత మందికి ఒకరే తహశీల్దార్ ఉండటం వల్ల ఇబ్బంది ఉన్న మాట వాస్తవం అన్నారు.

### సంక్రాంతి పండుగతో ఖాళీ

# అవుతున్న నగరం

- బస్టాండ్‌ల వద్ద భారీ రద్దీ
- బస్సుల్లో, రైళ్లలో నో వేకెన్సీ
- అదనపు బస్సులు ఏర్పాటు చేయాలి
- ప్రైవేటు ట్రావెల్స్ భారీగా దోపిడి, ట్రాఫిక్‌తో నరకయాతన
- మూడు రోజుల్లో 30 లక్షలుపైగా ప్రయాణం



వివరాలు-3లో

### ప్రతిష్టాత్మకంగా ఎస్.ఎల్.బి.సి

# పునరుద్ధరణ

- యుద్ధప్రాతిపాదికన నిర్మాణానికి చర్యలు
- సొరంగం తవ్వడానికి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించాం
- తొలగించిన టి.బి.యం స్థానంలో అత్యాధునిక పద్ధతిలో టన్నెల్ తవ్వకాలు
- నిర్మాణపు పనులపై ప్రతీ సోమవారం సమీక్ష
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. యుద్ధప్రాతిపదికన పునరుద్దరణ పనులు పూర్తి చేసేందుకు అన్ని వైపులా చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.



2లో

## అంతా ఇంతే!




దేశమంతా 'ఓంకార నినాదం' ఇస్తారా సార్!

### ధమరుకం

# మోగించిన మోడీ



6లో

- సోమనాథ్ శౌర్య యాత్రలో ప్రధాని,శివయ్యకు ప్రత్యేక పూజలు
- సోమ్‌నాథ్ ఆలయ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వారికి గౌరవ సూచకంగా యాత్ర

గుజరాత్‌లోని సోమ్‌నాథ్‌లో స్వాభిమాన్ పర్వ్‌లో భాగంగా నిర్వహించిన శౌర్య యాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పూలతో ఆలంకరించిన వాహనంలో యాత్రలో పాల్గొన్న ఆయన, మధ్యలో ధమరుకం మోగించారు.

### తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక

# సమ్మక్క సారలమ్మ జాతర

- ప్రపంచానికి జాతరను పరిచయం చేస్తాం
- జాతర కోసం 251 కోట్లు వేచిస్తున్నాం
- 15 కల్లా జాతర పనులు పూర్తి
- మేడారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

సమ్మక్క సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదు ఈ వేడుక తెలంగాణ గుండె చప్పుడు ఆత్మ గౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మేడారంలో జాతర పనులను మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి జాతర ఏర్పాట్ల పై సమీక్షించి తదుపరి మీడియా తో మాట్లాడారు.ఆతరువాత అమ్మవారులను దర్శించుకున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా శాశ్వత నిర్మాణాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు.



3లో

### ఫ్యూచర్ సిటీ తెలంగాణ పేరుతో

# కొత్త వెబ్‌సైట్



2లో

- సరికొత్త వెబ్‌సైట్ రూపొందిస్తున్న సర్కారు
- సమస్త సమాచారం అరచేతిలోనే
- ఆన్‌లైన్‌లోనే అనుమతులిచ్చేలా సన్నాహాలు
- ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథరిటీ పేరుతో వెబ్‌సైట్ ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు

సూర్య
www.suryaa.com
సోమవారం 12 జనవరి 2026



# రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా

## రామగుండం బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న 5.14 లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రామాద బీమా సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించనుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రామగుండం బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకడం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషకరం. ఇండ్లు కట్టుకోవడానికి స్థలాలు కూడా లేని నిరుపేదలకు స్థలాల ఇచ్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం ఆనందకరం. టిఆర్ఎస్ పదేళ్ల ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్న సమయంలో పేదవాడి అవసరాలు ఏమాత్రం తీర్చలేదు. టిఆర్ఎస్ నాయకులు దొరల మనస్తత్వంతో నాడు పరిపాలన చేస్తూ ప్రజలను పీడించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సమాజానికి స్వేచ్ఛ, సమ సమాజ నిర్మాణం కోసం, ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే వచ్చే అవకాశాలు, వనరుల, ఉద్యోగాలు, ఆత్మగౌరవం కోసం తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు అధికారంలోకి తీసుకువచ్చారు. ఈ ప్రాంత అవసరాలు తీర్చాలని పాదయాత్ర సమయంలో ఒక నోట్ రాసుకొని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్కొక్క అవసరాలను తీరుస్తూ ముందుకు సాగుతున్నాం. ఇండ్లు లేని పేదవారు ఆత్మగౌరవంతో జీవించేలా రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రజా ప్రభుత్వం చేపట్టింది.రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 3,500 ఇండ్లకు తగ్గకుండా రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చే కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం తీసుకుంది.పేదవారికి గతంలో రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం ఇచ్చేవారు. వారు కూడా ఆత్మగౌరవంతో సన్న బియ్యంతో భోజనం చేయాలని ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని తీసుకువచ్చింది. నాడు పాదయాత్రలో పేదవారికి సన్నబియ్యం ఇస్తామని చెప్పాం ప్రజా ప్రభుత్వం రాగానే ప్రతి పేదవాడికి సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టాం.రాష్ట్రంలోని 96 లక్షల కుటుంబాలకి సన్న బియ్యం ఏకధాటిగా పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం, ఏకైక ప్రభుత్వం మనది మాత్రమే. రాష్ట్రంలోని పేద మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లులను పేదల తరపున రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ ప్రతి నెలా విద్యుత్ శాఖకు చెల్లిస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా నున్న 29 లక్షల వ్యవసాయ పంపుసెట్ల విద్యుత్ బిల్లులను కూడా ఆర్థిక శాఖ చెల్లిస్తోంది.ఆడబిడ్డలను మహాలక్ష్ములుగా భావిస్తూ వారికి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రజా ప్రభుత్వం కల్పించింది. అందులో భాగంగా మీ ప్రయాణ టికెట్ మొత్తాన్ని సుమారు రూ.8,600 కోట్లను ఆర్థిక శాఖ ఆర్టీసీకి చెల్లించింది. వికలాంగుల కోసం, వితంతు, ఒంటరి మహిళల రక్షణ కోసం పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం మాత్రమే ప్రజా ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తోంది. గత ప్రభుత్వం లాగా దోపిడీ చేయడం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం వంటి పనులు ప్రజా ప్రభుత్వం ఎన్నటికీ చేయదు. రూపాయి రూపాయి పోగేసి ఈ రాష్ట్ర ప్రజానీకం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందేలా, ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీపడేలా చేయడంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ ఏర్పాటే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుంది. ఈ ప్రాంతంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్నప్పుడు పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కావాలని ప్రజలు రైతులు ఎంతోమంది అడిగారు. అలాగే ఎప్పుడో నిజాం కాలంలో పెట్టిన థర్మల్ పవర్ ప్రాజెక్టు ఉత్పత్తి ఆగిపోయింది. ఇక్కడ మరొక థర్మల్ పవర్ ప్రాజెక్టు వస్తే ఉద్యోగాలు ఉపాధి లభిస్తుందని ఆనాడు పాదయాత్రలో కోరారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అతి త్వరలోనే ఎనిమిది వందల మెగావాట్ల థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ ప్రకటన చేసేందుకు ఇక్కడకు వస్తాం. ఈ రామగుండం పరిసర ప్రాంతాల్లో ఉన్న బొగ్గు బావులు, ఎన్టిపిసి, రామగుండం ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వల్ల ఇక్కడ ప్రజలకు రైతులకు ఉద్యోగ ఉపాధి ఆర్థిక అవసరాలు తీరుతున్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చినవి మాత్రమే. గత పదేళ్లు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతంలో కొత్తగా ఒక్క ప్రాజెక్టును కూడా తీసుకురాలేదు.ఏ ప్రభుత్వమైనా ఏ పాలకులైన ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను మాత్రమే చేయాలి. వారి వారి రాజకీయ అవసరాల కోసం ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టడం సముచితం కాదు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం సామాజిక స్పృహతో బాధ్యతతో ప్రజల ఆర్థిక అభ్యున్నతి కోసం పాటుపడుతుంది.సింగరేణి కాలరీస్ అనే సంస్థ తెలంగాణ రాష్ట్రానికి మకుటాయమానమైన సంస్థ. ఈ సంస్థలో నేరుగా 42 వేలకు పైగా రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారు. మరో 40 వేల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. ఈ సంస్థను కాపాడుకోవడం మనందరి బాధ్యత. మైనింగ్ చేయడంలో సింగరేణికి ఉన్నత నైపుణ్యం దేశంలో మరే సంస్థకు లేదు. సింగరేణి సంస్థ భవిష్యత్తులో రేర్ ఎర్త్ మినరల్స్ (అరుదైన భూ ఖనిజాలు) మైనింగ్ లో కూడా ముందుకు వెళ్లాలి. ఈ కార్యక్రమాల వల్ల భవిష్యత్తులో సింగరేణి సంస్థ విశ్వవ్యాప్తం కావడంతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింతగా లభిస్తాయి. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబం ఇబ్బంది పడకూడదని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ప్రమాద బీమాను ప్రకటించింది. అన్ని రకాల విద్యుత్ రంగా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకి కార్మికులకి ఈ భీమా సదుపాయాన్ని కల్పించాం అని అన్నారు.



# ప్రతిష్టాత్మకంగా ఎస్.ఎల్.బి.సి పునరుద్ధరణ

● యుద్ధప్రాతిపదికన నిర్మాణానికి చర్యలు ● సొరంగం తవ్వడానికి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగం ● తొలగించిన టి.బి.యం స్థానంలో అత్యాధునిక పద్ధతిలో టన్నెల్ తవ్వకాలు ● నిర్మాణపు పనులపై ప్రతీ సోమవారం సమీక్ష : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు పూర్తి చేసేందుకు అన్ని వైపులా చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ పనుల ప్రక్రియపై ఆదివారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో ఆయన నీటిపారుదల శాఖాధికారులు, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా,సలహాదారు ఆదిత్యా నాథ్ దాస్,జాయింట్ సెక్రటరీ కే. శ్రీనివాస్, సొరంగ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మెహ్రా,ఇంజినీర్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్ నీటిపారుదల రంగ సలహాదారు జనరల్ హరిపాల్ సింగ్ తదితరులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 22 న ప్రమాదవశాత్తు జరిగిన దుర్ఘటన తో నిలిచి పోయిన పనుల ను శరవేగంగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనుల పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. 1983 ప్రాంతంలో ప్రారంభమైన ఎలిమినేటి మాధవ రెడ్డి ప్రాజెక్ట్ లో కీలక భాగమైన ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గాన్ని పూర్తి చేయడం ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమన్నారు. శ్రీశైలం ఇన్ లెట్ దేవరకొండ ఔట్ లెట్ ల ద్వారా నిర్మిరమౌతున్న ఈ సొరంగ మార్గం యావత్ ప్రపంచంలోనే 44 కిలోమీటర్ల దూరం పొడవుగా రికార్డు నమోదు చేసుకుందన్నారు. ఇప్పటివరకు ఇన్ లెట్ నుండి 13.94 కిలోమీటర్లు,ఔట్ లెట్ నుండి 20.04 కిలోమీటర్ల దూరం సొరంగ మార్గం పూర్తి అయిందన్నారు. మిగిలిన 9.8 కిలోమీటర్ల దూరం పూర్తి చేయడానికి రెండు వైపుల నుండే ఏక కాలంలో పనులు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. ఔట్ లెట్ వైపు నుంచి ఉన్న టన్నెల్ బోర్ మిషన్ ను పూర్తిగా తొలగించామని తద్వారా పనుల పునఃప్రారంభానికి మార్గం సుగమం అయ్యిందని ఆయన తెలిపారు. సొరంగం మార్గం తవ్వకాల సమయంలో ఎదురౌతున్న సవాళ్ళను అధిగమించేందుకు ప్రభుత్వం టి.బి.యం విధానానికి స్వస్తి పలికిందని ఆయన వెల్లడించారు. అటువంటి సొరంగ మార్గంలో జరిగిన దుర్ఘటనతో ప్రభుత్వం సొరంగమార్గం తవ్వకాలలో అనుభవజ్ఞులను రప్పించి అన్ని వైపులా అధ్యయనం జరిపి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించి పనుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టిందని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆమోదంతో జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ కి చెందిన శాస్త్ర వేత్తలతో హెలికాప్టర్ ఆధారిత ఎలక్ట్రో మాగ్నాటిక్ సర్వే ను పూర్తి చేశాకే పునరుద్ధరణ పనుల ప్రారంభానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. గగనతలం నుండి నిర్వహించిన ఎలక్ట్రో మ్యాగ్నటిక్ సర్వే ద్వారా సొరంగ మార్గం నిర్మాణానికి అనుకూల మైన్ సమాచారం లభించిందని ఆయన వెల్లడించారు.అంతే గాకుండా ప్రమాదం సంభవించే ప్రాంతాలను ముందస్తుగా గుర్తించేందుకు గాను అడ్వాన్స్ వార్నింగ్ సిస్టం ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దానికి తోడు భూభౌతిక పరిస్థితి అంచనాలకు అనుగుణంగా నిర్మాణం చేపట్టడానికి 3డి మానిటరింగ్ సిస్టంను అమలులోకి తెస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేయడానికి అవసరమైన యంత్ర సామాగ్రి ,మానవ వనరులను నిర్మాణం చేపట్టిన సంస్థ ఇతర ప్రాంతాల నుండి రప్పించుకోవాలని నిర్మాణదారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. తద్వారా 24 గంటలు మూడు షిఫ్ట్ లలో పనులు జరిగితే కాంగ్రెస్



పార్టీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయొచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ప్రాజెక్ట్ నిర్మాణ డిజైన్ లను ఇతరత్రా భద్రత చర్యలను పర్యవేక్షించేందుకు గాను అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండాలని ఆయన ఆదేశించారు. అదే సమయంలో ప్రాజెక్టు నిర్మాణంలో విధులు నిర్వహించే సిబ్బందికి అదనంగా 25 శాతం జీతాలను పెంచుతున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రారంభం నుంచే ఎన్నో అవాంతరాలను ఎదుర్కొన్న ఈ ప్రాజెక్టును గడువుకు ముందే పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

అందుకు అవసరమైన నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన నిర్లక్ష్యంతోటే ఈ ప్రాజెక్టు పూర్తి కాలేదని ఆయన విమర్శించారు. ఎస్.ఎల్.బి.సి పూర్తి అయితే నల్లగొండ జిల్లా సస్యశ్యామలం కావడంతో పాటు 3 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# అధికారమంటే హెూదా కాదు..బాధ్యత

## అని నిరూపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న ప్రపంచ ప్రసిద్ధ మేడారం మహా జాతరను విజయవంతంగా నిర్వహించాలనే సంకల్పంతో మంత్రి సీతక్క నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. ప్రజల విశ్వాసమే అసలైన అధికారమని భావించే ఆమె, మంత్రి హెూదా, ప్రోటోకాల్ లను పక్కనపెట్టి జిల్లా కలెక్టర్, ఎస్పీ, సంబంధిత శాఖల అధికారులతో ముందుకు సాగుతున్నారు. మేడారం పరిసరాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, భద్రత, రవాణా, వైద్య సదుపాయాలు వంటి అన్ని మౌలిక వసతులు పకడ్బందీగా అమలవ్వేలా సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సుఖసౌకర్యాలతో జాతరలో పాల్గొనేలా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. పర్యాటక అభివృద్ధి దిశగా కూడా మంత్రి ప్రత్యేక దృష్టి సారించి, మేడారం పరిసరాలను సురక్షితమైన, సౌకర్యవంతమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, జనసంచార నిర్వహణ వంటి అంశాలను ఉన్నతాధికారులతో సమీక్షిస్తూ ప్రతి చిన్న విషయాన్ని సైతం గమనిస్తున్నారు. మంత్రి సీతక్క చూపిస్తున్న నిబద్ధత, క్షేత్రస్థాయి పర్యటనలు, నిరంతర సమన్వయం అధికార యంత్రాంగానికి మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. ఆమె వర్క్ స్టైల్ ప్రభావంతో అధికారులు ఎలాంటి అలసట లేకుండా రెట్టించిన శక్తితో పని చేస్తున్నారు.

మేడారం మహా జాతరను చరిత్రలో నిలిచే విధంగా, భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచేలా నిర్వహించాలన్న లక్ష్యంతో మంత్రి సీతక్క అంకితభావంతో ముందుకు సాగుతున్నారు. ప్రజల సేవే తన ధ్యేయమని ఆమె మరోసారి ఆచరణలో చూపిస్తున్నారు.

**మేడారంలోని జంపన్న వాగు వద్ద పాప మిస్సింగ్**

మేడారంలోని జంపన్న వాగు వద్ద పాప తప్పిపోయింది. తప్పిపోయిన పాపను చేరదీసిన మంత్రి సీతక్క. పాపకు ధైర్యం చెప్పి ఆందోళన దూరం చేసిన మంత్రి. పాప సురక్షితంగా



ఉందని.. తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని... పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కి వచ్చి పాపను తీసుకెళ్లాలని సూచించిన మంత్రి సీతక్క.



# ఫ్యూచర్ సిటీ తెలంగాణ పేరుతో కొత్త వెబ్‌సైట్

● సరికొత్త వెబ్‌సైట్ రూపొందిస్తున్న సర్కారు ● సమస్త సమాచారం అరచేతిలోనే ● ఆన్‌లైన్‌లోనే అనుమతులిచ్చేలా సన్నాహాలు ● ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథరిటీ పేరుతో వెబ్‌సైట్ ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న భారత్ ఫ్యూచర్ సిటీకి సరి కొత్త వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు వీలైనంత వేగంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథరిటీ పేరుతో వెబ్‌సైట్ ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఐటీశాఖలోని ఓ విభాగానికి ఈ పనిని అప్పగించారు.ప్రాజెక్టుల సమగ్ర వివరాలు : జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ వెబ్‌సైట్ల తరహాలోనే ఈ ఫ్యూచర్ సిటీ పోర్టల్ ఉండనుంది. ఫ్యూచర్ సిటీకి సంబంధించిన సమస్త సమాచారం ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు దీని ద్వారా తెలుసుకునేందుకు సులభమైన పద్ధతిలో వీలుంటుంది. ప్రస్తుతానికి ఫ్యూచర్ సిటీ తెలంగాణ పేరుతో ఒక వెబ్‌సైట్ మాత్రం అందుబాటులో ఉంచారు. ఇందులో రకరకాల ప్రాజెక్టుల సమగ్ర వివరాలున్నాయి.32 గ్రామాల పరిధిలో భారీ విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీ : రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్, బేగరికంచ గ్రామాల పరిధిలో ఫ్యూచర్ సిటీ నిర్మాణమవుతోంది. ఇటీవల ఇదే ప్రాంతంలో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్-2047 విజయవంతం కావడంతో నిరంతర అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకోనున్నాయి. ఐటీ, ఫార్మా సంస్థలతో పాటు గేమింగ్ జోన్లు, వినోద కేంద్రాలు కూడా ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు.ఆన్లైన్ ద్వారానే అన్నీ రకాల అనుమతులు : తొలిదశలో 32 గ్రామాల పరిధిలో 432 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఫ్యూచర్ సిటీ నిర్మించాలని ప్రతిపాదించగా, భవిష్యత్ విస్తరణకు అనువుగా 56 గ్రామాలు, 765 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో నిర్మాణం కానుంది. ఇందులో ఇళ్లు, బహుళ అంతస్తుల భవనాలు, పరిశ్రమలు, ప్రైవేటు విద్యా సంస్థలు ఏర్పాటుకు అనుమతులు ఇచ్చేందుకు ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్లను స్వీకరించనున్నారు.20 మంది సర్వేయర్లు : ఫ్యూచర్‌సిటీ పరిసర ప్రాంతాల్లో ప్రైవేటు భూములు, పట్టాలు, ప్రభుత్వ భూముల సరిహద్దులను నిర్ణయించేందుకు ప్రత్యేకంగా ఇరవై మంది సర్వేయర్లను ప్రభుత్వం నియమించింది. మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్‌సిటీ శాశ్వత భవన కార్యాలయాన్ని ఫిబ్రవరి నెలాఖరులోపు ప్రారంభించేందుకు అధికార వర్గాలు సన్నాహాలు చేస్తున్నారు. ఫ్యూచర్‌సిటీకి సంబంధించి కీలక అంశాలను ప్రశ్నలు, సమాధానాల రూపంలో ఫ్యూచర్‌సిటీ తెలంగాణ పోర్టల్‌లో అందులో ఉంచారు. ఇందులో ఇళ్ల నిర్మాణాలు, ప్లాట్ల క్రయవిక్రయాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఉన్నాయి. ప్రాజెక్టుపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు వెబ్‌సైట్‌లో ప్రశ్నలు-సమాధానాలు డిపార్ట్మెంట్లు కూడా ఏర్పాటు చేశారు.

**భారత్ ఫ్యూచర్ సిటీలో డిస్ట్రిక్ట్ కూలింగ్ విధానం :** భారత్ ఫ్యూచర్ సిటీలో డిస్ట్రిక్ట్ కూలింగ్ విధానం (డీసీఎస్) అమలులోకి తేనున్నారు. ఏసీ లేకుండానే చల్లబర్చే డీసీఎస్ను కొత్తగా నిర్మించే నగరాలు, టౌన్షిప్పులు, మాల్స్ ఇప్పుడు ఎక్కువగా వాడుతున్నారు. తెలంగాణలో మొదటగా ఫ్యూచర్సిటీలో అమలుకు సర్కారు వివిధ ప్రణాళికలు సైతం సిద్ధం చేసింది. ఇటీవల తెలంగాణ విజన్ 2047 డాక్యుమెంట్లో దీని గురించి ప్రకటన సైతం చేశారు.ఈ ఫ్యూచర్ సిటీలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్(సీబీడీ) అత్యంత కీలకం కానుంది. సీబీడీని క్రమంగా పలు జోన్లుగా అభివృద్ధి చేస్తారు. ఇందులో 300 ఎకరాల్లో ఏఐ సిటీ, 200 ఎకరాల్లో హెల్త్ సిటీ, 500 ఎకరాలను ఎడ్యుకేషన్ హబ్గా మారుస్తారు. 3 వేల ఎకరాల్లో లైఫ్ సైన్సెస్ హబ్ను డెవలప్ చేయనున్నారు. ఇక్కడ డిస్ట్రిక్ట్ కూలింగ్ విధానాన్నే అమలు చేయనున్నారు. గుజరాత్లోని గిఫ్ట్ సిటీలో డిస్ట్రిక్ట్ కూలింగ్ విధానాన్నే వాడుతున్నారు. అలానే రాష్ట్రంలోని పోచారంలో ఇన్ఫోసిస్, ఐటీ కారిడార్లోని ఒక గేటెట్ కమ్యూనిటీలో ఈ తరహాలోనే కూలింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పుడు అధునాతమైన డీసీఎస్ను సిటీకి ప్రభుత్వం పరిచయం చేయనుంది.




# విబి - జి రామ్ జి చట్టం పారదర్శకతకు ప్రతీక

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:భారతదేశంలో ఉపాధి హామీ పథకాలు 1960ల నుంచే అమలులో ఉన్నప్పటికీ, దశాబ్దాలుగా వచ్చిన ప్రతి పథకమూ నిర్మాణాత్మక లోపాలు, లీకేజీలు, అవినీతితో బారిన పడి పేద ప్రజలకు అన్యాయం జరిగిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. ఈ లోపాలను సరిదిద్దేందుకే పారదర్శకత, జవాబుదారీతనం కలిగిన ఆధునిక సాంకేతికతతో వి బి జి రామ్ జి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. ఈ రోజు రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన వి బి జి రామ్ జి వర్క్‌షాప్ లో ఆయన మాట్లాడారు. భారతదేశం 2047 నాటికి వికసిత్ భారత్‌గా మారే దిశగా దృఢంగా ముందుకెళ్తోందని పేర్కొన్నారు. ఒకప్పుడు 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ నేడు అతిపెద్ద 4వ స్థానానికి చేరుకుందని, త్వరలోనే ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతోందని తెలిపారు. రాజీవ్ గాంధీ లేదా ఇందిరా గాంధీ పేర్లకు బదులుగా హైదరాబాద్ విమానాశ్రయానికి మహాత్మా గాంధీ పేరు ఎందుకు పెట్టలేదని నిలదీశారు. 2021 మార్చి 16న బ్రౌన్ యూనివర్సిటీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, కాంగ్రెస్ మోడల్ రన్ అవుట్ ఆఫ్ స్టీమ్ అయిపోయింది అని, 1990ల విజన్‌ను 2004లో ప్యాకేజింగ్ చేయడం ఇక పనిచేయడం లేదని స్వయంగా అంగీకరించారని గుర్తుచేశారు. దానికి భిన్నంగా వి బీ జీ రాంజీ చట్టం 60:40 నిధుల భాగస్వామ్య మోడల్‌ను ప్రవేశపెడుతుందని, దీని ద్వారా రాష్ట్రాల బాధ్యత, ఆర్థిక క్రమశిక్షణ, జవాబుదారీతనం పెరుగుతాయని తెలిపారు.ఖూరూ పాలన కాలంలో కింద జరిగిన కుంభకోణాలపై డాక్యుమెంటెడ్ ఉదాహరణలను కూడా ఆయన ప్రస్తావించారు.ఉత్తరప్రదేశ్‌లో (2011) నకిలీ జాబ్ కార్డులు, కల్పిత పనులు, లేనిపోని వ్యక్తులకు చెల్లింపుల ద్వారా రూ.10,000 కోట్లకు పైగా దుర్వినియోగం జరిగిందని చెప్పారు. అలాగే ఒడిశా సంబల్పూర్ జిల్లాలో (2012) మరణించినవారికి, పని చేయలేని వారికి, పెన్షనర్లకు వేతనాలు చూపించడం, డూప్లికేట్ బిల్లులు వంటి అవకతవకలు జరిగాయని వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యదర్శి ఓం ప్రకాష్ ధన్ కర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎన్. గౌతమ్ రావు, బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మీనర్సయ్య, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్, సీనియర్ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, శ్రీ పాపయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో దళిత బహుజన పార్టీ పోటీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరిగే నగరపాలక సంస్థలు పలు మున్సిపాలిటీలకు మరియు నగర పంచాయతీలకు జరిగే మున్సిపల్ ఎన్నికలలో దళిత బహుజన పార్టీ తరపున అగ్గిపెట్టె ఎన్నికల గుర్తుతో పోటీ చేస్తున్నామని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ తెలిపారు నేడు పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఫిబ్రవరి మొదటి వారంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి మద్దతు ఇవ్వాలని తద్వారా స్థానిక సంస్థల ఎన్నికలలో అండదండలు అందించాలని మున్సిపల్ వాటర్ మహా జనులకు పిలుపునిస్తున్నామని తెలిపారు ఇప్పటికే ఎన్నికలు జరగక మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాద్ తో సహా పలు మున్సిపల్ కార్పొరేషన్ లో మున్సిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించలేకపోవడం వల్ల సమస్యలు అస్తమస్తు ఉన్నాయని దేవస్థానంతా అస్తమయం అయిందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర బిజెపి ప్రభుత్వం మున్సిపాలిటీలకు ఇటువంటి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహించాలని ఆరోపించారు రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు రాజకీయ డ్రామాలు ఆడుతూ ఓటర్ సమాజాన్ని మోసం చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రధాన దోపిడీకుల పార్టీలు కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ మున్సిపాలిటీ సమస్యల పరిష్కారంలో రాజకీయ గ్రామాలు ఆడుతున్నారని ఆ సమస్యలు పరిష్కారం రావాలంటే ఈ దఫా దళిత బహుజన పార్టీ అభ్యర్థులకు ఓటర్లు అవకాశ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఈ మున్సిపల్ ఎన్నికలలో ఎస్సీ ఎస్టీ బీసీ జనాభా రిజర్వేషన్ స్థానాలు ఖరారు చేయాలని బీసీలకు 42శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ను డిమాండ్ చేశారు ఓటర్ లిస్ట్ లను తక్షణమే మున్సిపల్ కార్యాలయాలలో పబ్లిక్ డెమోను ప్రజలకు



అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు మున్సిపల్ ఎన్నికలపై తీసుకోవాల్సిన చర్యలపై అఖిలపక్షాల పార్టీల సమావేశాన్ని తక్షణమే రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్వహించాలని ఈ సమావేశానికి గుర్తింపు పొందిన పార్టీలతో పాటు అన్ని రిజిస్టర్ పార్టీల ప్రతినిధులను ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు పి మోహన్ రావు నగర కార్యవర్గ సభ్యులు ఇటికాల గణేష్ కె నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.




# శాస్త్రీజీకి ఘన నివాళులు

● నిజాయితీకి ప్రతిరూపంగా నిలిచిన మహానేత లాల్ బహదూర్ శాస్త్రి
● వర్ధంతి సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశ రెండవ ప్రధాని, నిజాయితీకి ప్రతిరూపంగా నిలిచిన మహానేత లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన శాస్త్రి సేవలను స్మరించుకుంటూ దేశానికి ఆయన అందించిన అసమాన సేవలను కొనియాడారు. "జై జవాన్.. జై కిసాను అనే నినాదంతో దేశ రక్షణకూ, రైతుల సంక్షేమానికీ సమాన ప్రాధాన్యం కల్పించిన మహానేత లాల్ బహదూర్ శాస్త్రి అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. అతి సాధారణ జీవితం గడుపుతూ అసాధారణ నాయకత్వాన్ని ప్రదర్శించిన ఆయన దేశ ప్రజలకు శాశ్వత స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధ సమయంలో దేశాన్ని ధైర్యంగా నడిపించిన శాస్త్రి నాయకత్వం భారత గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా పెంచిందని గుర్తుచేశారు. రాజకీయాల్లో విలువలు, నిజాయితీ, క్రమశిక్షణలకు ప్రతీకగా నిలిచిన ఆయన జీవితం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. శాస్త్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని స్పష్టం చేశారు. రైతులు, సైనికులు, పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# త్వరలో అదనపు తహశీల్దార్లు..

● ఎన్నికల వేళ మంత్రి పొంగులేటి సంచలన ప్రకటన
● కేటీఆర్ పగటి కలలు మానుకోవాలని సెటైర్లు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : త్వరలోనే రాష్ట్రంలోని ఎక్కువ జనాభా ఉన్న పట్టణాలకు అదనంగా ఎమ్మార్వోలను కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలోని లక్ష 50 వేల నుంచి 2 లక్షల జనాభా కలిగిన పట్టణాలు ఉన్నాయని ఈ పట్టణాలకు ఒక్కో తహశీల్దార్ ఉంటారు. కానీ ఇంత ఇంత మందికి ఒకరే తహశీల్దార్ ఉండటం వల్ల ఇబ్బంది ఉన్న మాట వాస్తవం అన్నారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని కేబినెట్?లో చర్చించి అదనంగా పట్టణప్రాంతాల్లో తహశీల్దార్లను కేటాయిస్తామని ప్రకటించారు. ఇవాళ పెద్దపల్లి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడిన పొంగులేటి.. ఈ ప్రభుత్వం పేదలకు అనేక కార్యక్రమాలు చేస్తున్నందునే కంటోన్మెంట్, జూబ్లీహిల్స్, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలిచారన్నారు. త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలపై ఈ ప్రభుత్వం పాజిటివ్ గా స్పందిస్తుందని భరోసా ఇచ్చారు.

**కేటీఆర్.. పగటి కలలు మానుకో:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?పై ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ బై ఎలక్షన్?లో ప్రజలు చిత్తుగా ఓడించాక కూడా మున్సిపల్ ఎన్నికల్లో గెలుస్తామని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు వరుసగా బీఆర్ఎస్ ను ఓడించినా నిస్సిగ్గుగా మళ్లీ మున్సిపల్ ఎన్నికలను సెమీ ఫైనల్ అని మాట్లాడుతున్నారని అసలు బీఆర్ఎస్ అడ్రస్ ఎక్కడుందని విమర్శించారు. ఇంట్లో చిచ్చును ఇంటి ఆడబిడ్డకు న్యాయం చేయని కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్నా పగటి కలలు కంటూ అవాకులు చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. ఇకనైనా పగటి కలలు మానుకోవాలని హితవు పలికారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు ఇవ్వాలనే ఆలోచన చేయలేదన్నారు. ఇండ్లు కడితే కమిషన్లు రావని కమిషన్లు వచ్చే కాళేశ్వరం కట్టారని విమర్శించారు. ఈ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని, పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. కేటీఆర్ ది కాకిగోల, సీఎం సీటుపై తాపత్రయం తప్ప ఇంకేమి కాదన్నారు. గత బీఆర్ఎస్ పాలనకు ప్రస్తుతం ప్రజా పాలనకు నక్కకు నాకలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి :జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు నిజాయితీతో కృషి చేయాలని ఆయన కోరారు. ఆదివారం గద్వాల పట్టణంలోని అనంత ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జోగులాంబ గద్వాల జిల్లా మూడో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిస్టులు సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను బయట పెట్టి సమాజ హితం కోసం పాటు పడాలని అన్నారు. తన పరిధిలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు తదితరులు ప్రసంగించారు. జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ గిరిబాబు అధ్యక్షతన జరిగిన మహాసభలో ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు అక్బర్ బాష,వనపర్తి జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# సమ్మక్క సారలమ్మ జాతర

● తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక ● ప్రపంచానికి జాతరను పరిచయం చేస్తాం ● జాతర కోసం 251 కోట్లు వెచిస్తున్నాం
● 15 కల్లా జాతర పనులు పూర్తి ● మేడారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సమ్మక్క సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదు ఈ వేడుక తెలంగాణ గుండె చప్పుడు ఆత్మ గౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మేడారంలో జాతర పనులను మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి జాతర ఏర్పాట్ల పై సమీక్షించి తదుపరి మీడియా తో మాట్లాడారు.ఆతరువాత అమ్మవారులను దర్శించుకున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా శాశ్వత నిర్మాణాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు.ఈ జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 251 కోట్లు ఖర్చు చేస్తుందని ఇందులో జాతర నిర్వహణ కోసం 150 కోట్లు శాశ్వతంగా గుడి నిర్మాణ పనులకు గాను 101 కోట్లు విచ్చిస్తున్నట్టు వివరించారు. నిధుల ఖర్చు చేయాల్సిన పనులు అన్ని విషయాలను మేడారంలో సమీక్షించి ఇక్కడికి ఇక్కడే నిర్ణయాలు చేసినట్టు డిప్యూటీ సీఎం మీడియాకు వివరించారు. రెండు రోజుల్లో పనులు పూర్తి కాబోతున్నాయని తెలిపారు. ఇప్పటికీ జాతర పనులు సగటున 85శాతం పూర్తి చేశారు. మిగిలిన పనులు 15వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. జాతర సందర్భంగా అవసరమైన నిధులు విడుదల చేశాం, పూర్తి చేసిన పనులకు 24గంటల్లో బిల్లులు మంజూరు చేస్తున్నామని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. గతం లో జాతర నిర్వహణకు 75 కోట్లు, 100 కోట్లు ఖర్చా చేస్తే తమ ప్రభుత్వం 251 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.ప్రధానంగా ఆరోగ్య, విద్యుత్, పంచాయతీ శాఖ అధికారులు జాతర పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని వీరితో పాటు యావత్ శాఖల సిబ్బంది అధికారులు జాతర ను సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం లిమంత్రి సీతక్క మాట్లాడుతూ, మేడారానికి ఈ రోజు ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో వాహనాల రాక మరింతగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ రోజు దాదాపు ఐదు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు. మేడారం జాతర పనులపై తాను అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తానని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జాతర సమయంలో ప్రజల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తొక్కిసలాట వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రౌడ్ కంట్రోల్‌కు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తమ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మేడారం జాతరను కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతర తెలంగాణ గుండె చప్పుడుగా, ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. జాతరకు సంబంధించిన నిధులు, అవసరమైన సామగ్రి అన్నింటినీ తక్షణమే మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్న నేపథ్యంలో అక్కడే కేబినెట్ సమావేశం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జాతర పర్యవేక్షణ కోసం రూ.150 కోట్లను విడుదల చేశామని, ఇందులో దేవాలయానికి మాత్రమే రూ.101 కోట్లను వెచ్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ మేడారం మహాజాతరను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

**మేడారం జాతర పనులపై ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక సమీక్ష :** మేడారం మాస్టర్ ప్లాన్‌తో దర్శన సామర్థ్యం పెంపు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మేడారం జాతర పనుల పురోగతిపై ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క,ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేడారంలో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర తొలుత జాతర పనుల వివరాలను మంత్రులకు వివరించారు. దాదాపు పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఈ నెల 15వ తేదీలోపు పూర్తిచేస్తామని ఆయన వెల్లడించారు. ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించిన కొన్ని పనులు స్వల్పంగా మిగిలి ఉన్నప్పటికీ, నిత్యం భక్తుల రద్దీ దృష్ట్యా కొంత ఆలస్యం అయినా నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.మేడారం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా మేడారం ప్రాంతాన్ని పూర్తిగా కోర్ ఏరియా, పెరిఫెరల్ ఏరియాలుగా విభజించినట్లు కలెక్టర్ తెలిపారు. కోర్ ఏరియాలో కేవలం దేవాలయ ప్రాంతం మాత్రమే ఉండేలా రూపకల్పన చేశామని చెప్పారు. గత జాతరలో కోర్ ఏరియా విస్తీర్ణం సుమారు 32 వేల చదరపు అడుగులు ఉండగా, ఈసారి దాన్ని 54 వేల చదరపు అడుగులకు పెంచినట్లు వివరించారు.గతంలో ఒకేసారి సుమారు 3 వేల మంది భక్తులు దర్శనం చేసుకునే అవకాశం ఉండగా, ఈసారి ఒకేసారి 8 వేల మంది భక్తులు దర్శనం చేసుకునేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించినట్లు తెలిపారు. మేడారం జాతర లైవ్ కవరేజ్‌కు అనుకూలంగా నాలుగు మీడియా వాచ్ టవర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.గద్దెల ప్రాకారాన్ని గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా రూపొందిస్తూ మొత్తం 8 గేట్లను నిర్మించామని, ప్రాకార గోడలపై ఆదివాసీ జీవనశైలి ప్రతిబింబించేలా ప్రత్యేక శిల్పాలను చెక్కినట్లు కలెక్టర్ సమీక్ష సమావేశంలో వివరించారు. జాతర ఏర్పాట్లన్నీ సంప్రదాయాలకు భంగం కలగకుండా, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టినట్లు అధికారులు మంత్రులకు వివరించారు.అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులతో పనుల పురోగతిని విడివిడిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ శాఖ పనులను నిర్దిష్ట గడువులోగా అన్ని పనులు తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాతర క్యూ లైన్లకు సంబంధించిన పనుల పురోగతిని ఈఈ పంచాయతీ రాజ్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా రెండు క్యూ లైన్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రాకారం మరియు క్యూ లైన్ మధ్య సుమారు 12 అడుగుల లోతు వ్యత్యాసం ఉన్న ప్రాంతాలను మట్టితో నింపి ఈ నెల 15లోపు పూర్తి చేస్తామని తెలిపారు. క్యూ లైన్‌ల కోసం మొత్తం 1,086 రైలింగ్ ఫ్యాబ్రికేషన్ సిద్ధంగా ఉన్నట్లు వివరించారు.దేవాలయ పరిసరాల్లో ల్యాండ్‌స్కేపింగ్ పనులపై జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ వివరణ ఇచ్చారు. ఆలయం వెనుక భాగంలో ఒక భాగం పనులు పూర్తయ్యాయని, మరో ప్రాంతంలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.విద్యుత్ శాఖకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు మంత్రికి వివరించారు. రెండు సబ్ స్టేషన్ల నుంచి మేడారానికి విద్యుత్ సరఫరా చేస్తున్నామని, షార్ట్ సర్క్యూట్‌లు, విద్యుత్ చోరీలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.

**పారిశుద్ధ్య పనులపై డీపీఓ :** నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి, కుంభమేళాను ఉదాహరణగా తీసుకుని అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలను మేడారంలోనూ అనుసరించాలని ఆదేశించారు. పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని స్పష్టం చేశారు.రవాణా ఏర్పాట్లపై ఆర్‌టీసీ డీఎం వివరాలు అందజేశారు. జాతర కోసం మొత్తం 3,600 బస్సులను 51 పాయింట్ల నుంచి నడుపుతున్నామని తెలిపారు. గత జాతరలో సుమారు 16 లక్షల మంది భక్తులు ఆర్‌టీసీ బస్సుల్లో ప్రయాణించగా, ఈ ఏడాది దాదాపు 20 లక్షల మంది భక్తులు బస్సుల్లో జాతరకు రానున్నట్లు అంచనా వేస్తున్నామని వెల్లడించారు.

ప్రజారోగ్యంపై ములుగు జిల్లా డీఎంహెచ్‌వో శాఖ పనులను వివరించారు. గద్దెల సమీపంలోని టీటీడీ కళ్యాణ మండపంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, అలాగే 30 పెరిఫెరల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనంగా '108' అంబులెన్స్ 30 అందుబాటులో ఉంచుతున్నామని వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి, 24ఇ7 స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.పోలీస్ శాఖ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సుదీర్ రామ్‌నాథ్ కేకన్



వివరాలు వెల్లడించారు. జాతర విధులకు మొత్తం 13 వేల మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. 480 సీసీ కెమెరాలు, 20 డ్రోన్‌లతో నిఘా ఏర్పాటు చేశామని, నేర నియంత్రణ కోసం పొరుగు జిల్లాల నుంచి ప్రత్యేక బృందాలను కూడా మోహరించినట్లు చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకునేలా ముందస్తు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.

దేవాలయ లైటింగ్‌కు సంబంధించి, టీటీడీలో పని చేసిన అనుభవం కలిగిన ప్రత్యేక ఏజెన్సీని నియమించినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. లైటింగ్ ప్రోటోటైప్‌ను మంత్రులకు ప్రదర్శించగా, లైటింగ్ పూర్తిగా ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించేలా ఉండాలని మంత్రులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, మేడారానికి ఈ రోజు ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో వాహనాల రాక మరింతగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ రోజు దాదాపు ఐదు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు. మేడారం జాతర పనులపై తాను అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తానని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జాతర సమయంలో ప్రజల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తొక్కిసలాట వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రౌడ్ కంట్రోల్‌కు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తమ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మేడారం జాతరను కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతర తెలంగాణ గుండె చప్పుడుగా, ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. జాతరకు సంబంధించిన నిధులు, అవసరమైన సామగ్రి అన్నింటినీ తక్షణమే మంజూరు చేసినట్లు తెలిపారు.

ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్నట్లు వెల్లడించారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జాతర పర్యవేక్షణ కోసం రూ.150 కోట్లను విడుదల చేశామని, ఇందులో దేవాలయానికి మాత్రమే రూ.101 కోట్లను వెచ్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ మేడారం మహాజాతరను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపు నిచ్చారు.

ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్ అండ్ బి ఈ ఎన్ సి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సినిమా టికెట్ల రేట్ల పెంపుపై సీపీఐ నారాయణ ఆగ్రహం

● సినిమా వాళ్లు సిగ్గులేకుండా అడిగితే ప్రభుత్వాలు బుద్ధి లేకుండా ధరలు పెంచుతున్నాయని మండిపాటు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సినిమా టికెట్ ధరల అంశంపై సీపీఐ నేత నారాయణ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా వాళ్లు సిగ్గులేకుండా టికెట్ ధరలు పెంచమని అడిగితే ప్రభుత్వాలు బుద్ధి లేకుండా టికెట్ ధరలు పెంచుతున్నాయని మండిపడ్డారు. వందల కోట్లు ఖర్చు చేసి సినిమాలు చేస్తే వాళ్లకు నష్టం వస్తుందని ప్రజల నుండి దోచుకుంటారా అని ప్రశ్నించారు. వందల కోట్లు పెట్టి సినిమాలు ఎవరు తీయమని చెప్పారని అడిగారు. సినిమా చూసేందుకు ప్రజలు వెళితే వాటర్ బాటిల్ కూడా తీసుకువెళ్లనివ్వరని, బిస్కెట్లు కూడా తీసుకువెళ్లనివ్వరని చెప్పారు. అక్కడ కొనాలంటే వందల రూపాయలు ఖర్చు చేయాలన్నారు. చాలా మంది వ్యాపారాలు చేస్తున్నారని మరి వాళ్లందరికి నష్టాలు వస్తే ప్రభుత్వం ఇస్తుందా అని ప్రశ్నించారు. సినిమా మాఫియా, ప్రభుత్వాలు కలిసి ప్రజలను లూటీ చేస్తున్నాయని మండిపడ్డారు. ఇదిలా ఉంటే కొత్త సినిమాల విడుదలకు ముందు బెనిఫిట్ షోలతో పాటు పదిరోజుల పాటు టికెట్ ధరలు పెంచుకునేందుకు ప్రభుత్వాలు అనుమతి ఇస్తున్న సంగతి తెలిసిందే. ప్రీమియర్ షో టికెట్ ధరలు అయితే వెయ్యి రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. దీంతో ధరలు పెంచవద్దని సీపీఐ నారాయణ డిమాండ్ చేశారు.

## సీఎం రేవంత్ విప్లవకారుడు

కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తెలంగాణ కాంగ్రెస్ క్రమ శిక్షణా సంఘం చైర్మన్, నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయని చెప్పారు. తెలంగాణలో ఇప్పుడు సామాజిక న్యాయం జరుగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక వైద్యుడు, సామాజిక విప్లవకారుడు అని మల్లు రవి కొనియాడారు. రేవంత్ రెడ్డి పాలన వందేళ్ల పాటు వర్ధిల్లాలని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందని విమర్శించారు. ప్రజలు వారిని నమ్మడం లేదని అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో, ఎంపీ ఎన్నికలతో పాటు మొన్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే ప్రూఫ్ అయిందని అన్నారు. ఇక తెలంగాణలో బీజేపీకి అవకాశం లేదని చెప్పారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 12 ఏళ్లకు పైగా అవుతున్నా.. తెలంగాణ అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు బీజేపీ నమ్మే పరిస్థితుల్లో లేరు అని అన్నారు.

## స్వచ్ఛతా యాత్ర'ను ప్రారంభించిన ప్లాస్టిండియా ఫౌండేషన్

● ప్రయాణంలోనే వ్యర్థాలను రీసైకిల్ చేసే మొబైల్ ట్రక్కు ప్రారంభం
● హైదరాబాద్ నుండి ఢిల్లీ వరకు ప్రయాణం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వ సహకారం తో ప్లాస్టిక్స్ పరిశ్రమ , ఈ రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్లాస్టిండియా ఫౌండేషన్ ముందుకు వచ్చింది. 'స్వచ్ఛతా యాత్ర' లో భాగస్వాము అయ్యింది. ఈ వాహనం ఢిల్లీకి ప్రయాణిస్తు ఢిల్లీకి వెళ్లే మార్గంలో సుమారు 40,000 కిలోల వ్యర్థాలను రీసైకిల్ చేస్తుంది. ఆదివారం టి హబ్‌లో ప్లాస్టిండియా ఫౌండేషన్ అధ్యక్షుడు రవీష్ కామత్ జెండా ఊపి ఈ వాహనం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం మరియు స్విచ్‌కో సహకారంతో ప్లాస్టిండియా ఫౌండేషన్ నేతృత్వంలో చేపట్టిన ఈ మార్గదర్శక చొరవలో, క్షేత్రస్థాయిలో వ్యర్థాల ప్రాసెసింగ్ మరియు రీసైక్లింగ్‌ను ప్రదర్శించడానికి రూపొందించిన అత్యాధునిక "సస్టైనబిలిటీ ఆన్ వీల్సు మొబైల్ యూనిట్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. సస్టైనబిలిటీ ఆన్ వీల్స్ ప్రచారం ప్రధాన ఆకర్షణ. ప్లాస్టిండియా ఫౌండేషన్ అధ్యక్షుడు రవీష్ కామత్ మాట్లాడుతూ "ప్లాస్టిక్ పరిశ్రమ భారతదేశ వృద్ధి లో అంతర్భాగం, కానీ వృద్ధితో గొప్ప బాధ్యత వస్తుంది చెత్త వేయడం సవాలును పరిష్కరించడానికి మేము కట్టుబడి ఉన్నామని ఈ యాత్ర ద్వారా దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నాము అని తెలిపారు. ఈ స్వచ్ఛతా యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో టాప్మా (తెలంగాణ ᷍ ఆంధ్రప్రదేశ్ ప్లాస్టిక్ తయారీదారుల సంఘం) అధ్యక్షుడు నరేంద్ర బల్వా, ప్లాస్ట్ ఇండియాకు చెందిన కె.ఆర్. పద్మజా రెడ్డి, ప్లాస్టిండియా-2026కు చెందిన డాక్టర్ ప్రకాష్ కుమార్ ఖేమాని, స్విచ్‌కోకు చెందిన అక్షయ్ దేశ్‌పాండే పాల్గొన్నారు.

## హైదరాబాద్ విద్యుత్ వినియోగంలో టాప్

● విద్యుత్ వినియోగంలో మహా నగరాల్లో టాప్
● కేంద్ర విద్యుత్ సంస్థ గణాంకాల్లో వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ మహానగరం విద్యుత్ వినియోగం, డిమాండ్‌లో రారాజు కానుంది. 2025-26, 2026-27, 2027-28 ఆర్థిక సంవత్సరాల్లో దేశంలోని అన్ని మహా నగరాలను దాటేయనుంది. ఈ మేరకు 20వ ఎలక్ట్రిక్ పవర్ సర్వే ఆఫ్ ఇండియా ఫలితాలను కేంద్ర విద్యుత్ సంస్థ (సీఈఏ) వెలువరించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ-150 డివిజన్లు) ఉన్న ప్రాంతం పరిగణనలోకి తీసుకొని ఈ లెక్కలు వేశారు. దీని ప్రకారం బెంగళూర్, చెన్నయ్, కోల్‌కతా, ముంబైలను హైదరాబాద్ దాటేసింది. 2025-26లో ముంబై డిమాండ్ 4937 మెగావాట్లు కాగా... అదే హైదరాబాద్ డిమాండ్ 4667 మెగావాట్లు. ఇక 2026-27లో ముంబై డిమాండ్ 5153 మెగావాట్లు కాగా... హైదరాబాద్ డిమాండ్ 5154 మెగావాట్లు. ఇక 2027-28లో ముంబై డిమాండ్ 5396 మెగావాట్లు కాగా... హైదరాబాద్‌లో విద్యుత్ పీక్ లోడ్ 5682 మెగావాట్లుగా ఉంటుందని గుర్తు చేసింది. కాగా, 2025-26లో హైదరాబాద్ విద్యుత్ అవసరాలకు 28,419 మిలియన్ యూనిట్ల కరెంట్ అవసరం ఉంటుందని లెక్కలు తీయగా... అదే ముంబైలో 27,693 మిలియన్ యూనిట్లుగా ఉంది. ఇక 2026-27లో హైదరాబాద్ విద్యుత్ అవసరాలకు 30,622 మిలియన్ యూనిట్లు అవసరం ఉంటుందని, అదే ముంబైకి ఈ కాలంలో 28,857 మిలియన్ యూనిట్లుగా అంచనా వేశారు. ఇక 2027-28లో ముంబైకి 30,200 మిలియన్ యూనిట్లు, హైదరాబాద్‌కు 32,913 మిలియన్ యూనిట్లు కావాల్సి ఉంటుందని గుర్తుచేసింది. ఇక బెంగుళూర్, చెన్నై, కోల్‌కతాలు హైదరాబాద్‌కు దారిదాపుల్లో కూడా లేవు. ఇక విద్యుత్ వినియోగంలో కూడా హైదరాబాద్ టాప్‌గా ఉంది. 2025-26 లో హైదరాబాద్ 25,896 మిలియన్ యూనిట్లుగా ఉండనుందని తెలిపింది. మరోవైపు.. దేశంలో వివిధ కేటగిరీల విద్యుత్ వినియోగం భారీగా పెరగనుందని గణాంకాలు చెబుతున్నాయి.



## సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీ కలిగిన మోసగాడు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజాయితీ కలిగిన మోసగాడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆనాటి వెనుకటి రోజులు తెస్తానని.. మోసం చేసేవారికే ప్రజలు అధికారం కట్టబెడతారని ముందే చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పుడు సరిగ్గా తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి ఆనాడు రెట్టింపు పెన్షన్లు, రైతుబంధు, దళిత బంధు, రెండు లక్షల ఉద్యోగాలు, పీఆర్‌సీ ఇలా అనేక కార్యక్రమాలను ప్రకటించి ఒక్కదాన్నీ అమలు చేయకుండా విజయవంతంగా తెలంగాణ ప్రజలను 24 నెలలుగా మోసం చేస్తున్నారని అన్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు :** తాజాగా నిరుద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తున్నారని, వారు చేస్తున్న ఆందోళనను గౌరవించి వారిని పిలుచుకొని ఉద్యోగాలు ఇస్తామని భరోసా ఇవ్వాలని కేటీఆర్ అన్నారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వెంటనే ఇవ్వాలని, తూతూ మంత్రంగా కేవలం మీడియా హెడ్‌లైన్ల కోసం ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌పై దృష్టి సారించి దాన్ని అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరుసగా దిల్‌సుఖ్‌నగర్, ఆర్టీసీ క్రాస్‌రోడ్‌తో పాటు అనేక చోట్ల విద్యార్థులు, నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనలను పట్టించుకోవాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని కోరారు.

**కేటీఆర్ ఎద్దేవా :** ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో బట్టల షాపు ప్రారంభోత్సవానికి వెళ్లిన రేవంత్ రెడ్డి పక్కనే గతంలో రాహుల్ గాంధీ నిరుద్యోగులతో సమావేశమైన గాంధీనగర్‌కు పోలేకపోయారని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి అవి మావయ్య అని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని.. కానీ ఆ అబద్ధాలు ఎక్కువ రోజులు నడవవని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి రైతులను, రైతు కూలీలను, కౌలుదారులను, విద్యార్థులను, మహిళలను, వృద్ధులను, ప్రభుత్వ ఉద్యోగులను ఇలా అందరినీ మోసం చేశారని కేటీఆర్ అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయమని అడిగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని అన్నారు. ఆయా వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే రేవంత్ రెడ్డి తనకు తెలిసిన భాషలో మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డికి తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలు రావు కానీ ఆయనకు వచ్చిన ఏకైక భాష బూతుల భాష అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. హామీలను అమలు చేయమన్నందుకు ప్రతిపక్షాలను, ప్రజలను, ప్రతి ఒక్కరినీ బూతులతో తిడుతున్నారని అన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావుకు

## వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు 2026

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: స్వామి వివేకానంద సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచ వేదికపై ఎలుగెత్తి చాటారని భారతీయ జనతా పార్టీ మ మాజీ శాసన మండలి సభ్యులు ఎన్. రామచంద్రరావు అన్నారు. శనివారం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తార్నాకలోని ఆయన నివాసంలో స్వామి వివేకానంద 164వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని గడపాలని దేశ సమగ్రత, ఐక్యదాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ అవినీతికి, అరాచకాలకు, అక్రమాలకు, సాంఘిక దురాచారాలకు యువత వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. జాతీయ పర్యావరణవేత్త ప్రముఖ విద్యావేత్త డాక్టర్ లయన్. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ యువత రేపటి భారతదేశానికి బలమైన పునాదులని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గత 45 సంవత్సరాలుగా విద్యార్థి, యువజన విభాగాల్లో నిరంతరం సేవలందిస్తూ, ప్రముఖ హైకోర్టు న్యాయవాదిగా ఎన్నో వేల మందికి చట్టం, న్యాయం పట్ల అవగాహన శిబిరాలు నిర్వహించి జాగృతి చేసినందుకు, భారతీయ జనతా పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి శాసనమండి సభ్యులుగా గెలిచి నేడు రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా ఎనలేని సేవలందిస్తున్న శ్రీ ఎన్. రామచంద్రరావుకు ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం నుండి నుండి ఒక్కరికి ఇచ్చే స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు 20 26 ను మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ తో పాటు కార్యదర్శి ప్రొఫెసర్ మహమ్మద్ అక్తేర్ అలీ, ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవితేజ చౌహాన్, విద్యావేత్తలు, టిఐఎఫ్ కోఆర్డినేటర్ జి వేణుగోపాల్ తదితరులు రామచందర్ రావు కు పూలమాల, శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించి అవార్డు ప్రధానం చేసి అభినందించారు.





## సంక్రాంతి పండుగతో ఖాళీ అవుతున్న హైదరాబాద్

● బస్టాండ్‌ల వద్ద భారీ రద్దీ ● బస్సుల్లో, రైళ్లలో నో వేకెన్సీ ● అదనపు బస్సులు ఏర్పాటు చేయాలి
● ప్రైవేటు ట్రావెల్స్ భారీగా దోపిడి ట్రాఫిక్‌తో నరకయాతన ● మూడు రోజుల్లో 30 లక్షలు పైగా ప్రయాణం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల రద్దీ కొనసాగుతోంది. నగరంలోని ప్రధాన బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. దిల్‌సుక్ నగర్, ఉప్పల్, ఎల్బీనగర్, హయత్ నగర్ బస్టాండ్లలో ప్రయాణికుల తాకిడి భారీగా పెరిగింది. సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు.. భాగ్యనగరం పల్లె బాట పడుతుంది. ఈ ఏడాది కూడా అదే దృశ్యం పునరావృతమవుతోంది. నగరంలోని ప్రధాన బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. గడిచిన మూడు రోజుల్లోనే నగరం నుంచి సుమారు 30 లక్షల మందికి పైగా ప్రయాణికులు తమ స్వగ్రామాలకు తరలివెళ్లారు. భాగ్యనగరం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఇతర జిల్లాలకు వెళ్లే ప్రయాణికులతో ప్రధాన కూడళ్లు కిటకిటలాడుతున్నాయి. ప్రధాన కేంద్రాలైన దిల్‌సుక్ నగర్, ఉప్పల్, ఎల్బీనగర్, హయత్ నగర్, జేబీఎస్ బస్టాండ్లలో ప్రయాణికుల తాకిడి విపరీతంగా పెరిగింది. బస్టాండ్లు ప్రయాణికులతో నిండిపోయినప్పటికీ.. సమయానికి బస్సులు రాకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వగ్రామాలకు వెళ్లేందుకు నగరవాసులు పెద్ద సంఖ్యలో బయలుదేరడంతో బస్టాండ్లన్నీ రద్దీగా మారాయి. టిక్కెట్లు దొరక్క, బస్సుల కోసం గంటల తరబడి వేచి చూస్తూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలతో వచ్చిన వారైతే.. మరిన్ని తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రయాణికుల డిమాండ్ భారీగా పెరగడంతో రేపటి వరకు బస్సులు, రైళ్లలో అన్ని రిజర్వేషన్లు పూర్తిగా ఫుల్ అయ్యాయి. ఆన్‌లైన్, కౌంటర్ రిజర్వేషన్లు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి రద్దీ దృష్ట్యా ఆర్టీసీ, రైల్వే శాఖలు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నప్పటికీ, ప్రయాణికుల సంఖ్యకు అవి సరిపోవడం లేదు. రేపటి వరకు అన్ని ప్రధాన రైళ్లు, ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్లు పూర్తిగా నిండిపోయాయి.

సమయానికి బస్సులు రాకపోవడం ప్రయాణికుల సమస్యలను మరింత పెంచుతోంది. షెడ్యూల్ ప్రకారం బస్సులు నడవకపోవడంతో బస్టాండ్లలో గందరగోళం నెలకొంది. కొన్నిచోట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులను ప్రశ్నించారు. ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో అదనపు బస్సులు నడపాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రద్దీని నియంత్రించేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు.రిజర్వేషన్లు దొరక్కపోవడంతో చాలా మంది ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. దీన్నే అవకాశంగా తీసుకుని.. ప్రైవేట్ బస్సుల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రెట్టింపు ధరలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ వాహనాల్లో సీట్లు దొరకని ప్రయాణికులు చేసేదేమీ లేక ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. దీన్ని అదునుగా చేసుకున్న ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు.. సాధారణ చార్జీల కంటే మూడు రెట్లు అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు ప్రయాణికుల నుంచి రవాణా శాఖ అధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి..హైదరాబాద్ నుంచి బయటకు వెళ్లే ఎగ్జిట్ పాయింట్ల వద్ద ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ముఖ్యంగా విజయవాడ వైపు వెళ్లే పంతంగి టోల్ ప్లాజా, వరంగల్ వైపు వెళ్లే రహదారులపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు తమ ప్రయాణ సమయాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అధికారిక లెక్కల ప్రకారం, గడిచిన మూడు రోజుల్లో హైదరాబాద్ నగరం నుంచి 30 లక్షల మందికి పైగా ప్రయాణికులు తరలివెళ్లినట్లు సమాచారం. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

 సోమవారం 12 జనవరి 2026

suryaeditpage@gmail.com

## సంక్రాంతి

ఆకాశంలోని పతంగులు
రేకెత్తుతున్న ఆశలు
వాకిళ్ళలో రంగవల్లులు
రాత్రి వచ్చిన స్వప్నాలు
చుట్టూ చేరినాలు
అతిథులకు ఆత్మీయ
పలకరింపులు
కోడి పందాలు
పతాక పోరుపాలు



ఇంటి ముంగిట్లో గొబ్బెమ్మలు
కన్నె పిల్లల సమావేశాలు
దూ దూ బసవన్నలు
కపటం లేని ప్రేమ రూపాలు
హరిదాసు కీర్తనలు

ఆధ్యాత్మిక భావకాలు
పండుగ నోములు
అతివల ప్రేమ లోగిళ్లు
పాల పొంగులు
సంతోషాల సంబరాలు
ఎన్నో సందేశాల సంక్రాంతి!
కొత్త కాంతులు నింపే
పండుగ!!

**జగ్గయ్య.జి 9849525802**

## వచన కవితా సంపుటాలకు ఆహ్వానం..

"వెన్నెల సాహితీ పురస్కారం-2025" కొరకు..2024,2025 సం. లలో ప్రచురించిన కవితా సంపుటాలు నాలుగు (4) ప్రతులను, 28 ఫిబ్రవరి 2026 లోపు పంపగలరు.సిద్దిపేటలో జరుగు సాహిత్య కార్యక్రమంలో నగదు, పురస్కారం అందజేయబడును.
చిరునామా..పర్కపెల్లి యాదగిరి, ఇం.నెం.17-3-86/35, జ్యోతి నిలయం, వినాయక్ నగర్ రోడ్-2, రంగధాంపల్లి చౌరస్తా దగ్గర, సిద్ధిపేట, 502103,cell. 9299909516, 9848261284. - పర్కపెల్లి యాదగిరి, వెన్నెల సాహితీ సంగమం, ప్రధాన కార్యదర్శి

## చిరు దివ్వెలు



చిరు దివ్వె చిన్నదే అయినా
చీకటిని చీల్చే మిణుగురులా
వెలుగును ప్రసరింపజేసే జ్యోతి!
తన కాంతి ధారలతో
అజ్ఞానాంధకారాన్నితరిమివేసి
జ్ఞాన వెలుగునుఅందించే దీప్తి!
చిటికెడు వెలుగును పంచే చిరుదివ్వెలు
దారీ తెన్నూ కానరాని జీవితానికి
చిన్ని చిన్ని ఆశల జ్వాలలతో
మార్గనిర్దేశక హేతువులవుతాయి!
ఆశలు ఆశయాలుగా మారి
మనిషిని ముందుకు నడిపిస్తాయి
జీవితానికి అర్థం చెబుతాయి!
ఆశ అనే చిరు దివ్వెలు
నిరాశా నీడలను నిశ్శబ్దంగా
కరిగించే మృదువైన జ్వాలలు!
చిరు దివ్వెలు సమూహమైజ్వలిస్తే
చీకట్లు మటుమాయమై
వెలుగులు విరజిమ్ముతాయి!
దేవుని ముందు వెలిగే దీపజ్యోతి
భక్తి విశ్వాసాల ప్రతిరూపమై
మన హృదయాల్లో వెలిగే
పరబ్రహ్మ స్వరూపమవుతుంది!

**పి.వి.ప్రసాద్ 9440176824**

## అలిశెట్టి ప్రభాకర్ జయంతి

అలిశెట్టి ప్రభాకర్ జయంతి సందర్భంగా 12వ తేదీ ఉదయం 10 గంటలకు రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ హైదరాబాద్ లో తెలంగాణ సాహిత్యకాడమీ అలిశెట్టి ప్రభాకర్ జయంతి కార్యక్రమం నిర్వహిస్తుందని ప్రకటించారు. భాషా సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేసే ఈ కార్యక్రమానికి అకాడమీ కార్యదర్శి డా. బాలాచారి అధ్యక్షత వహిస్తారు. అతిథులుగా ప్రొ. కోదండరాం, ప్రొ. జయధీర్ తిరుమలరావు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ నరసింహారెడ్డి పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో అలిశెట్టి ప్రభాకర్ కవిత్వము సంక్షిప్తి అంశంపైన డాక్టర్ నాళేశ్వరం శంకరం మరియు అలిశెట్టి కవిత్వం సామాజికత అంశంపైన బద్రీ నర్సన్ ప్రసంగిస్తారు. తదనంతరం యువకవుల కవి సమ్మేళనం ఉంటుంది. అందరూ ఆహ్వానితులే.

## పుస్తకాల తోటలో (73)

**డా: అమ్మిన @ 77298 83223**




తెలంగాణ వ్యాప్తంగా తెలుగు బాలసాహిత్యం అన్ని జిల్లాలకు విస్తరిస్తున్న శుభ తరుణం ఇది, అందులో భాగంగా అడవుల జిల్లా ఆదివాసుల ఖిల్లా అయిన ఆదిలాబాద్ జిల్లాలోని లక్ష్మపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వ్రాసిన విలక్షణ కథల సమహారం "ఆరోగ్య పాఠశాల కథలు"

సాధారణంగా బాలసాహిత్యంలో నీతి కథలు, యుక్తి కథలు, స్ఫూర్తి కథలు, కనిపిస్తాయి, కానీ అందుకు భిన్నంగా ఈ కథ సంకలనంలో ఆరోగ్య ప్రధాన ఇతివృత్తంగా వ్రాయబడ్డ కథలే ఉన్నాయి, ఆ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం ఆరోగ్య బోధనలను ప్రవేశపెట్టడమే కాక విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహిస్తూ చక్కటి కథలు రాయడానికి కారణవ-ంయ్యారు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి అశోక్ ,ఈ కథలు రాసిన వారు అంతా 7,8,9, తరగతులు చదివే విద్యార్థినిలు కావడం మరో విశేషం!!,

మనం వాడి పడవేసే పనికిరాని వస్తువుల ద్వారా పరిసరాల్లో చెత్త పేరుకు పోతుంది దీని ద్వారా పరిసరాలు అంద హీనంగా తయారు కావడమే కాదు, అంతు పట్టని రోగాలు వస్తాయి, అనే విషయం మనలో చాలామందికి తెలుసు, కానీ మనం ఈ అనారోగ్య కారకాల పట్లే అప్రమత్తంగా ఉండాలి, అలా అని చెత్త లేని వ్యర్థాలు రాని జీవితమే ఉండదు, కానీ ఆ చెత్తను ఒక క్రమ విధానంలో ఒకే చోట వేయడం వల్ల పరిసరాలు శుభ్రంగా ఉంటాయి, రోగకారక క్రిములు ప్రమాదాలు తేవు, ఈ విషయంలో రాజు, రాకేష్, అనే ఇద్దరు స్నేహితులు కలిసి తమ గ్రామాన్ని శుభ్రంగా ఆరోగ్య దాయకంగా ఎలా తీర్చిదిద్దారో తెలుసుకోవాలి అంటే "ఊరంతా మారింది మనము మారుదాం" కథ చదవాలి, పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ఎంత అవసరమో చక్కగా వివరించిన కథ "వ్యక్తిగత శుభ్రత - ఆరోగ్యానికి రక్ష" దీనిలో శివ అనే పిల్లవాడు అమ్మానాన్నల అతి గారాబం వల్ల అనారోగ్యం పాలై అందరితో ఎలా అవమానం పాలైనాడు తెలుపుతూ, చివరికి తన తప్పు తెలుసుకుని వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ తన ఆరోగ్యం రక్షంచుకోవడమే కాక అందరి చేత గౌరవించబడటం ఇందులోని ప్రధాన ఇతివృత్తం,

పెద్దలు చెప్పినట్టు గాక పెద్దలు చేసినట్టు చేయటం పిల్లల నైజం, దీనికి సరితూగే చక్కని కథ "గురువు మాట ఆదర్శ బాట" రవి అనే పిల్లాడు ఎలాంటి అల్లరి పనులు చేయకుండా బుద్ధిగా ఉంటాడు, కానీ అతని తండ్రి గంగన్న మద్యానికి మత్తు పదార్థాలకు బానిసయి నిత్యం తాగుతూ ఉంటాడు, పెద్దలను అనుసరించే పిల్లల మనస్తత్వంతో రవి ఒకరోజు తన తండ్రి తాగి వదిలేసిన మద్యం మత్తుపదార్థాలు తీసుకుని తాగుతాడు, అందులో ఏదో గమ్మత్తు అనిపించి రోజు దొంగ చాటుగా తండ్రి తాగి వదిలేసిన మత్తు పదార్థాలకు బానిస అవుతాడు,
అదృష్టంగా ఆ దృశ్యం చూసిన వాళ్ల టీచర్ ఒక మంచి పిల్లవాడు అలా ఎలా అయ్యాడో? తెలుసుకుని వెంటనే కారకుడైన అతని తండ్రికి తగిన బుద్ధి చెప్పి అతని ఏకైక కొడుకు రవి పరిస్థితి చెబుతాడు, కొడుకు క్షమం కోరిన గంగన్న తాను మత్తుమందుకులకు దూరం కావడమే కాదు, కొడుకును దూరం చేస్తాడు, రాము అనే విద్యార్థి మత్తు పదార్థాలు అలవాటు పడిన సోము అనే స్నేహితుడిని ఎలా మంచి మార్గంలోకి మార్చాడు వివరించే మరో చక్కని కథ "మత్తు వదలరా - మన్నన నొందరా" అదేవిధంగా ఆకుకూరల వల్ల కలిగే ఆరోగ్య విధానం, చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల వల్ల ఆరోగ్యం ఎలా కాపాడుకోవచ్చు తెలిపే కథ, మత్తు వ్యసనాలకు బానిసైన భర్తను మార్చిన భార్య కథ, ఇందులో మనం చదవవచ్చు, సెల్ఫోన్ వల్ల కలిగే నష్టాలు వివరించే వినూత్న కల్పిత కథ "ఫోను వద్దు పుస్తకం ముద్దు" ఇందులో చక్కగా చదవవచ్చు,

కథల్లో, వస్తు రూపంలో, ఎంచుకున్న శ్రద్ధ లాగే... పేర్లు నిడివి తక్కువగా పెట్టడం, విరామ చిహ్నాలు ఉపయోగించడం, పునరావృత పదాలు లేకుండా ఉండేట్టు శ్రద్ధ తీసుకుంటే పాఠకులకు మరింత ఆకర్షణీయంగా ఆసక్తిదాయకంగా ఉండేవి,
ఈ విషయాలు మినహా కథ సంకలనం కూర్పులో సంపాదకుల కృషి అభినందనీయం, ఈ మంచి బాలసాహిత్యం ఎంచుకొని అందరూ చదవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**లక్ష్మపూర్ బడి పిల్ల కథలు, పేజీలు:23, వెల:40/- రూ, ప్రతులకు: సంపాదకులు, సెల్:94414 73049.**



# రుక్మిణీ శ్రీకృష్ణుల కల్యాణం

## శ్రీ మహాభాగవత కథ-68



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెదరి భాగవతమిది,**
**చదివించును కృష్ణు, దమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

విదర్భ దేశంలో, కుండిన నగరాన్నిరాజధానిగా చేసుకుని భీష్మకుడు అనే మహారాజు పాలిస్తున్నాడు. అతడికి ఐదుగురు కొడుకులు, ఒక కూతురు. అందరిలోకి పెద్దవాడైన రుక్మికి మంచి పేరు లేదు. కూతురు పేరు రుక్మిణి. రుక్మిణీదేవి పుట్టిన వేళావిశేషం వల్ల భీష్మక మహారాజు ఇల్లు దేదీప్యమానంగా ప్రకాశించ సాగింది. చిన్నతనం నుండే ఆమె శ్రీకృష్ణమూర్తి కోసమే పుట్టిందా అన్నట్లు పెరిగి యౌవనవతి అయింది. అయిదుగురు అన్నలకు ముద్దుల చెల్లెలైన రుక్మిణి తన ఇంటికి వచ్చి పోయేవారి మాటలు ఆకళింపు చేసుకుని, తనకు శ్రీకృష్ణుడే తగిన వరుడని మనసులో నిశ్చయం చేసుకుంది. అయితే ఆమె అన్న రుక్మి మాత్రం ఆమెను శిశుపాలుడికి ఇచ్చి పెళ్లి చేయాలని నిర్ణయించాడు.
రుక్మిణీదేవి అన్న అభిప్రాయాన్ని తెలుసుకుని ఎంతగానో దుఃఖించింది. తనకు ఆప్తుడైన ఒక బ్రాహ్మణుడిని పిలిచి, అతడిని ద్వారకా పట్టణానికి పోయి, తన అన్న రుక్మి అభిప్రాయాన్ని శ్రీకృష్ణుడికి విన్నవించమని కోరింది. తన తండ్రి కూడా తనను శిశుపాలుడికి ఇచ్చి పెళ్లి చెయ్యాలని రుక్మి చేస్తున్న ప్రయత్నాన్ని ఆపలేకపోతున్నాడని, కాబట్టి, తన మనస్సును కృష్ణుడికి తెలియచేసి అతడిని శీఘ్రంగా తీసుకుని రమ్మని బ్రాహ్మణుడిని కోరింది రుక్మిణి. ఇలా మరికొన్ని రహస్య వచనాలను చెప్పి, బ్రాహ్మణుడిని ద్వారకా నగరానికి పంపింది రుక్మిణి. ద్వారకకు పోయిన బ్రాహ్మణుడు కృష్ణుడిని కలిశాడు. అతడిని పెండ్లికొడుకువు కమ్మని దీవించాడు. ఆయన మనస్సులోని మాట ఏమిటని ప్రశ్నించాడు కృష్ణుడు. విదర్భ దేశ రాజైన భీష్మకుడి కూతురు రుక్మిణి ఆదేశం మేరకు మంగళకరమైన వివాహ శుభ వార్తను ఆయనకు చేరవేయడానికి వచ్చానని చెప్పాడు బ్రాహ్మణుడు. రుక్మిణి సందేశాన్ని వినిపించాడు.
కృష్ణుడి మీదే తన మనస్సు లగ్నమై వుందని, తనను కరుణించమని, ఆయన్ను వివాహమాడుదామనుకున్న తనను శిశుపాలుడు వాంఛిస్తున్నాడని, ఆ అధముడిని యుద్ధంలో ఓడించి తన్ను పరిగ్రహించాలని, రుక్మిణి మాటలుగా చెప్పాడు బాహ్మణుడు. రాక్షస వివాహంలో తనను చేసుకుని తీసుకుపోవాలని రుక్మిణి చెప్పిందని, అలా తీసుకుపోవడానికి ఉపాయం కూడా ఆమె చెప్పిందని, పెళ్లికి ముందు పార్వతీదేవి ఆలయానికి మొక్కుకోవడానికి తనను పంపుతారని, అప్పుడు తనను తీసుకుపోవచ్చని రుక్మిణి అన్నదని బ్రాహ్మణుడు చెప్పాడు. కృష్ణుడి అనుగ్రహం తనమీద ప్రసరించకపోతే, వ్రతనిష్ఠను పూని, నూరు జన్మలకైనా కృష్ణుడే తన భర్త కావాలని ధ్యానిస్తూ ప్రాణాలను ఆయనకే అర్పిస్తానని రుక్మిణి చెప్పిందని కూడా అన్నాడు. ఇలా రుక్మిణీదేవి పంపిన సందేశాన్ని తెలియచేసిన బ్రాహ్మణుడు ఆమె రూప సౌందర్యాలను వర్ణించాడు. ఇద్దరూ ఒకరికొకరు సరైన ఈడూజోడని వెంటనే వచ్చి రుక్మిణి తీసుకుపో అని చెప్పాడు.
తాను తక్షణమే విదర్భ దేశానికి వచ్చి రుక్మిణీదేవిని తీసుకుని వస్తానని, శత్రువులు అడ్డుకుంటే యుద్ధంలో హతమారుస్తానని చెప్పాడు కృష్ణుడు. రుక్మిణీదేవి పెళ్లి ముహూర్తం ఎప్పుడో అడిగి తెలుసుకున్నాడు కృష్ణుడు. బ్రాహ్మణుడితో కలిసి రథం ఎక్కాడు. ఒక్క రాత్రిలో విదర్భ దేశానికి చేరుకున్నాడు. అక్కడ రుక్మిణిని శిశుపాలుడికి ఇవ్వడానికి పెళ్లి ప్రయత్నాలు జరుగుతున్నాయి. రుక్మిణీదేవిని పెళ్లికూతురుగా తగు రీతిలో అలంకరించారు. పున్యాహవచనం చేయించారు. శిశుపాలుడు కుండిన నగరానికి చేరుకున్నాడు. అతడికి మద్దతుగా జరాసంధుడు, దంతవక్త్రుడు, సాల్వుడు, విదూరకుడు, పౌండ్రక వాసుదేవుడు మొదలైన వారొచ్చారు. కృష్ణుడు ఒక్కడే వెళ్లాడని తెలుసుకున్న బలరాముడు కూడా బయల్దేరి వచ్చాడు. ఇదిలా వుండగా కృష్ణుడి రాక కోసం ఎదురు చూస్తున్న రుక్మిణి ఇంకా ఆయన రాలేదేమిటా అని మనసులో సంశయించ సాగింది. తనలో తానే ఇలా తర్కించుకున్నది.

**మ: ఘనుడా భూసురుడేగెనో? నడుమ మార్గశ్రాంతుడై చిక్కెనో**
**విని కృష్ణుం డిది తప్పుగా దలచెనో? విచ్చేసెనో యీశ్వరుం**
**డనుకూలింప దలంచునో తలపడో?యార్యామహాదేవియున్**
**నను రక్షంప నెరుంగునో ఎరుగదో నా భాగ్యమెట్లున్నదో?**

తన విచారాన్ని రుక్మిణి కనీసం తల్లికి కూడా చెప్పుకోలేదు. కృష్ణుడు వచ్చే మార్గం వైపే చూపులను నిలిపింది. కృష్ణ ఎప్పుడొస్తాడో అని ఎదురు చూస్తున్న ఆమె ఎడమ కన్ను, ఎడమ భుజం అదిరాయి. ఇంతలో ఆమె పంపిన బ్రాహ్మణుడు వచ్చాడు. శ్రీకృష్ణుడు నగరానికి వచ్చాడని శుభవార్త చెప్పాడు. బలరామకృష్ణులు కూడా తన కూతురు వివాహానికి వచ్చారని విన్న భీష్మకుడు వారికి తగురీతిన మర్యాదలు చేశాడు. నగరంలోని వారంతా కృష్ణుడు వచ్చిన వార్త తెలుసుకుని అతడే రుక్మిణికి సరైన భర్త అని అనుకున్నారు.
ముత్తైదువలు తన వెంట రాగా, రుక్మిణీదేవి, పార్వతీదేవి పూజకు బయల్దేరింది. శ్రీకృష్ణుడిని మనస్సులో తలుస్తూ రుక్మిణి గౌరీదేవి ఆలయానికి వచ్చింది. గౌరీదేవికి బ్రాహ్మణులు అభిషేకం చేశారు. అప్పుడు రుక్మిణీదేవి గౌరికి మొక్కుతూ ఇలా ప్రార్థన చేసింది:

**ఉ: నమ్మితి నా మనంబున సనాతను లైన యుమామహేశులన్**
**మిమ్ముఁ బురాణదంపతుల మేలు భజింతుఁ గదమ్మ! మేటి పె**
**ద్దమ్మ! దయాంబురాశివి గదమ్మ! హరిం బతిఁ జేయు మమ్మ! నిన్**
**నమ్మినవారి కెన్నడును నాశము లేదు గదమ్మ! యీశ్వరీ!**

ఇలా ప్రార్థించి ముత్తైదువులను పూజించింది. వారామెను దీవించారు. తలమీద శుభాక్షతలు వుంచారు. గౌరీదేవికి మొక్కి రుక్మిణి ఆలయం నుండి బయల్దేరింది. కాలి నడకన శ్రీహరి రాక కోసం ఎదురు చూస్తూ, రాజవీరులను మోహింపచేస్తూ వీరమోహినియై రుక్మిణీదేవి నడచి వస్తున్నది. రుక్మిణీదేవిని చూసి రాజులంతా మోహాన్ని పొందారు. రాజసమూహాన్ని చూస్తూ నడవ సాగింది.
ఇంతలో, శ్రీకృష్ణుడిని చూసింది రుక్మిణీదేవి. ఆ మహానుభావుడి తేజస్సుకి సంతోషించింది. త్వరగా ఆయన రథం ఎక్కాలన్న కుతూహలం కలిగింది. పుండరీకాక్షుడు కూడా ఆమెను చూసి, తక్షణమే, శత్రురాజులు చూస్తుండగా, రుక్మిణీదేవిని తీసుకుని వచ్చి తన రథం మీద కూర్చోబెట్టుకున్నాడు. శంఖాన్ని పూరిస్తూ, బలరామాదులు, సైన్యం వెంట రాగా,ద్వారకా నగరం వైపు వెళ్లాడు. ఇది చూసి జరాసంధుడు మొదలైన రాజులు రోషావేశంతో, తమ తమ చతురంగ బలాలతో యుద్ధవీరులను అడ్డుకున్నారు. ఇది చూసి బలరామాది యాదవ వీరులు శత్రురాజుల మీద బాణపరంపరలను కురిపించారు. ఆ ధాటికి రాజ సమూహం చెదిరిపోయింది. రణరంగ భూమి చాలా భీభత్సంగా తయారైంది. జరాసంధుడు, శిశుపాలుడు ఒకరినొకరు ఊరడించుకున్నారు. దేహంలో ప్రాణం వుంటే ఏ విధంగానైనా జీవించవచ్చని అనుకున్నారు. ఆనాటి పరిస్థితిలో కృష్ణుడిని జయించడం కష్టమని జరాసంధుడన్నాడు. అంతా కలిసి శిశుపాలుడికి నచ్చ చెప్పి యుద్ధాన్ని విరమించుకున్నారు.
అనంతరం రుక్మిణీదేవి అన్నైన రుక్మి ఒక అక్షౌహిణి సేనతో కృష్ణుడిని వెన్నాడుతూ పోయాడు. సారథిని అదలించి రథన్ని కృష్ణుడి సమీపానికి తోలించాడు. మూడు వాడి బాణాలను కృష్ణుడి మీద ప్రయోగించాడు. కృష్ణుడికి మానం, మర్యాద లేవని, ఆయన రాజు కూడా కాదని, వావి వరుసలు లేవని దూషిస్తూ, తన చెల్లెలిని వదలకపోతే అతడి అహంకారాన్ని అణచి వేస్తానని కృష్ణుడితో అన్నాడు రుక్మి. శ్రీకృష్ణుడు నవ్వి, ఒకేఒక్క బాణంతో రుక్మి ధనస్సును నరికాడు. సారథిని చంపాడు. జండాని నరికాడు. అతడి ఆయుధాలన్నీ ముక్కలు చేశాడు. రుక్మి ఆగకుండా రథం దిగి కత్తి పట్టి కృష్ణుడి మీదికి ఉరికాడు. ఇది సహించని కృష్ణుడు తన ఒరలో కత్తిని తీసి అతడి శిరస్సు ఖండించాలని తయారయ్యాడు. అప్పుడు రుక్మిణీదేవి అడ్డం వచ్చి అపరాధం చేసిన తన అన్నను కాపాడమని కృష్ణుడిని ప్రార్థించింది. తన తల్లిదండ్రులకు పుత్రశోకం కలిగించవద్దని కోరింది. దాంతో కృష్ణుడు రుక్మిని చంపడం మానుకున్నాడు. కాకపోతే, గడ్డం, మీసం, తల గొరిగి కురూపిని చేశాడు. అన్న గర్వ భంగానికి ఖిన్నురాలైన రుక్మిణిని బలరాముడు ఓదార్చాడు.
శత్రువులందరినీ గెలిచిన కృష్ణుడు రాజసంతో రుక్మిణీదేవిని తన పట్టణానికి బంధువులంతా స్తుతిస్తుంటే తీసుకుని వచ్చాడు. పెళ్లి పనులు ప్రారంభమయ్యాయి. వివాహానికి ఆహ్వానించబడ్డ రాజులు రాసాగారు. ఎక్కడ చూసినా తోరణాలు కట్టబడి వున్నాయి. జెండాలు ఎగిరాయి. ఆ శుభ సమయంలో శ్రీకృష్ణుడు రుక్మిణీదేవిని వివాహం చేసుకున్నాడు. ఆయన కీర్తి నాల్గు దిక్కులా వ్యాపించింది. రుక్మిణీ శ్రీకృష్ణులకు పురజనులంతా కానుకలు సమర్పించారు. రాజులంతా సంతోషించారు. ఆదిలక్ష్మి అయిన రుక్మిణీదేవితో శ్రీకృష్ణుడు కూడి వుంటే ప్రజలు అన్ని భయాలు వదిలి మహదానందాన్ని పొందారు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# కంద పద్యాల సుమధుర "సుకృతి" శతకం

నూరుద్యాల రచన కలిగినది శతకం. ప్రస్తుతం 108 వరకు శతక పద్యాలను వివిధ కవులు రాస్తున్నారు. శతకం లో మకుట నియమం ఉంటుంది .పద్యాలు వేటికవే స్వతంత్రంగా ఉంటాయి. ముక్తాలుగా చెప్పవచ్చు. శతకాలు నీతి శతకాలు, భక్తి శతకాలు, వైరాగ్య శతకాలుగా ఉంటాయి . ఇవి విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందిప చేయడానికి, సత్ప్రవర్తనకు మార్గదర్శనం చేస్తాయి ."కంద పద్యాలు రాసిన వాడే కవి" అంటారు. కందపద్యంలో అనేక ఛందో నియమాలు ఉంటాయి. వాటన్నింటినీ అవపోసన పట్టి ఆ నియమాలకు అనుగుణంగా కంద పద్యం రాయడం అనేది కవులకు "కత్తి మీద సాము" లాంటిది. వర్ధమాన కవి నల్ల అశోక్ తెలుగు బాషా పండితుడుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హవేళీ
ఘనపూర్, మెదక్ జిల్లా యందు విధులు నిర్వహిస్తున్నారు. కంద పద్యాలను అవలీలగా రచిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నారు అశోక్ గారు. తాను చెప్పదలుచుకున్న విషయాన్ని సూటిగా చక్కటి దుష్టాంతాలతో "సుకృతి" అనే మకుటంతో 108 పద్యాలను రాశారు. ప్రతి ఒక్క పద్యంలో చక్కటి విలువలతో కూడి, నైతిక విలువలను తెలియ జెప్పే ప్రయత్నం చేశారు కవి గారు. తన తొలి రచనను ప్రచురిస్తున్న నల్ల అశోక్ గారు కందపద్యంలో గణనాథన్ని ప్రార్థిస్తూ శతకాన్ని మొదల ుపెట్టాడు . పద్య సంపదను తనకు నిరంతరంగా ఇవ్వవ ుని వేడుకున్నాడు.

**కం: గణనాథ నీకెప్పుడు / ప్రణమిల్లుడు విఘ్నరాజ**
**పార్వతి తనయ గణనీయ పద్య సంపద**
**గుణముగ నిరతమ్మొసగుము గొప్పగ సుకృతి**

తన వాదన తప్పని తెలిసిన కూడా నరుడు ఏ మాత్రం తగ్గకుండా వినని వెట్టి గాథ వినిపిస్తాడని 09వ పద్యంలో కవి వివరించాడు.

**కం: తన వాదన సరికాదని / తనకెప్పుడు తెలిసియున్న**
**తగ్గక తానున్ / తన గెలుపే కోరి నరుడు**
**వినిపించును వినని గాథ వెట్టిగా సుకృతి**




కలియుగంలో విలువలు వెల వెల బోయాయని తన ఆవేశాన్ని 17వ పద్యంలో తెలియ చెప్పాడు.

**కం: విలువలు వెలవెలబోయెను/కలియుగమున మోసమంత కల్లలునంతన్/ బలియగుటే ప్రతి భూమిని నలినాక్షుడు ప్రోవకున్న నరకము సుకృతీ**

చెప్పుడు మాటలు చేటును కలిగిస్తాయని 30వ పద్యంలో కవి ఆక్రోశించాడు .

**కం: అప్పటికప్పుడు పుట్టిన / చెప్పుడు మాటలు వినినను చేటేమనకున్ / గొప్పల కొరకే మనుజులు చెప్పుట మానరు ధరణిని చిరముగా సుకృతీ**

తన కోపమే తన తనువును బలహీనము చేస్తుందంటాడు 87వ పద్యములో

**కం: తన కోపమే తనదగు తను/ వును బలహీనముగ చేయు పూర్తిగ నెపుడున్ / తన సహనమే ధన సంపద / తన యోర్పే కీర్తి పెంచు దండిగా సుకృతీ**

106 వ పద్యంలో పుస్తక ప్రాధాన్యతను చక్కటి కందంలో చిక్కగా కవి నల్ల అశోక్ గారు వివరించారు.

**కం: పుస్తకమిచ్చు జ్ఞానము / పుస్తకము మనుజుల పుణ్యపురుషుల జేయున్ / పుస్తకము జీవితమిడును పుస్తకము పథమును జూపు పుడమికి సుకృతీ**

ఈ పుస్తకములోని ప్రతి పద్యం ఒక చక్కటి సందేశాన్ని, లోకం పోకడను తెలియజెప్పే ప్రయత్నం చేశారు నల్ల అశోక్ గారు. తొలి ప్రయత్నం లోనే కవిగా విజయం సాధించాడు అనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. ఈ సుకృతి శతకంలోని ప్రతి పద్యం విద్యార్థులు కంఠస్థం చేసే విధంగా సరళమైనటువంటి పదాలతో వివరించాడు కవి గారు. తను రాసిన కంద పద్యాలకు సుకృతి అనే మకుటాన్ని పెట్టడం వెనక నిగూడార్థం ఉంది. ఈ పుస్తక ముఖచిత్రం అందంగా ఉంది . మొత్తం పేజీల సంఖ్య 44. పుస్తకం ధర 50 రూపాయలు. ఇలాంటి చక్కటి శతక పద్యాలు మరెన్నో యువకవి కలం నుండి జాలు వారాలని కోరుకుంటూ ,వర్ధమాన కవి నల్ల అశోక్ గారిని అభినందిస్తూఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేద్దాం

**పుస్తక ప్రతులకు: నల్ల అశోక్ , వెల్కటూరు , సిద్ధిపేట జిల్లా చరవాణి:8008385335**

**పుస్తక సమీక్షకులు: యాడవరం చంద్రకాంత్ గౌడ్ 9441762105**

## విషాద రాగం

ఈ పుణ్య భూమిలో
స్వంత రాజ్యాంగం అమలవుతోంది
ధిక్కార స్వరం పేట్రేగుతోంది
నన్ను కన్న ఈ విశాల జగతి
అంపశయ్య మీద ఉంది
కొన ఊపిరితో ఉన్న
శ్వాసకు ఏ ఊపిరులద్దాలి?

తరతరాల అభిజాత్యం
మేకపోతు గాంభీర్యం చూపుతోంటే
నిమిష మాత్రుడనై
తిలకించడం వినా



ఖండించే ఖలేజా నాకెక్కడిది?
పిరికితనాన్ని
తిరుగుబాటు వెక్కిరిస్తే
తడబడే అడుగుల ప్రస్థానం
తప్పుదారిలో పయనిస్తోంది
పౌరసత్వం రెక్కలు విప్పుకుని
ఎగురుతోంది

స్వదేశాన్ని వీడుతూ
స్వలాభానికి కన్నపేగు
తాకట్టులో చిక్కుకుంటే
ఇక ఈ గుండెమీద

బండ బరువు తీరేదెలా?
ఈ ధరిత్రి నిండా
ఎంతో స్వార్థం..
రక్తపాశం చట్టుబండలై
నినదించే రోజు గతం..
ఆ గతాన్ని స్వగతంలా
మారుస్తూ
నిత్య నిశీధిలో నేను
నాదాలు ఆలపిస్తున్నాను
వినేవారు కరువైనా!

**- పంతంగి శ్రీనివాస రావు**
**సెల్. 9182203351**

## తెలుగు సాహితీవనం కథ పురస్కారం -2026

ఈ మెసేజ్ తెలుగుఅబ్రశ్రీశ్రీలో ఉన్నట్లు అనిపిస్తోంది. తెలుగు సాహితీవనం ఆధ్వర్యంలో "డా. రాణీ పులోమజాదేవి కథ పురస్కారం - 2026"డా. రాణీ పులోమజాదేవి గారి జ్ఞాపకార్థం నగదు పురస్కారం అందజేయాలని వారి కుటుంబం సంకల్పించింది. కథ రచయితలు 2024, 2025 సంవత్సరాల్లో వారు ప్రచురించిన కథ సంపుటాలు రెండు కాపీలను క్రింది చిరునామాకు 10.02.2026 లోగా పంపించవలసినదిగా కోరుతున్నాము. విజేతకు జూలైలో హైదరాబాద్ నందు జరిగే తెలుగు సాహితీవనం వార్షికోత్సవంలో రూ 5,000 నగదుతో పురస్కార ప్రదానం ఉంటుంది. విజేతలు తప్పనిసరిగా సభకు వచ్చి పురస్కారం అందుకోవాలి. ఈ పురస్కారం నిమిత్తం పరిశీలనకు పంపిన పుస్తకాలను తిప్పి పంపడం వీలుకాదు. చిరునామాఫ డా. తిక్కా సత్యమూర్తి, ప్లాట్ నెం- డి42, ఫ్లాట్ నెం-504, సాయి లక్ష్మ ఎన్ క్లేవ్, మధురానగర్, హైదరాబాద్ - 500038, మొబైల్: 9849344109

**నిర్వహణ: శాంతికృష్ణ ఒ టీం - తెలుగు సాహితీ వనం**

# కవిత్వ జీవనది- సప్తపది

అతి స్వల్ప కాలంలో అత్యంత ప్రచారం పొందిన లఘు కవితా ప్రక్రియ సప్తపది ఈ లఘు కవితా ప్రక్రియ సృజనకర్త సుధామ. "మేలిమి" పేరుతో మొత్తం 500 సప్త పదులను, వివిధ సప్తపది కవులు వ్రాసిన వాటిని సప్తపదుల 'పంచశతి' పేరుతో ప్రచురించారు. ఇవి జీవిత సత్యాల ఆవిష్కరణ, సామాజిక బతుకు సంఘటనల వ్యాఖ్యానంగా చెప్పుకోవచ్చు. ఈ పుస్తకం సంపాదకులు 'హితవరి' విహారి గారు. ఆరవ తరగతి చదివే పిల్లలనుండి 60 ఏళ్లు దాటిన వయోధికుల వరకు ఎందరో ఈ సప్తపది ప్రక్రియను అందిపుచ్చుకొని లఘు కవితలు వెలువరిస్తుండడం పట్ల ఆ ప్రక్రియకు లభిస్తున్న సమాదరణే! దజన్ల సంఖ్యలో సప్తపదుల గ్రంథల ప్రచురణ. ఇదంతా సాహిత్య ప్రపంచపు సౌమనస్యమే అంటారు 'సుధా మధురం' అనే శీర్షికతో ముందుమాటలో సుధామ. ఓసారి చూడండి.. అంతే! వాట్సాప్ ప్రసార సంచికలో మొట్ట మొదటగా ఈ ప్రక్రియ పరిచయం చేయబడింది, 2023 డిసెంబర్ 5న. సప్తపదుల్ని విహారి గారి సంపాదకత్వంలోనే "నవీన" పేరుతో సప్తపదుల సప్తశతి కవితా సంకలనాన్ని వెలువరించారు. ఆ తరువాత మరొక 700 సప్త పదులతో ద్వితీయ కవితా సంకలనం 'సప్తశతి' గత ఏడాది సంక్రాంతి నాడు ప్రచురించారు. ఈ పరంపరకు ప్రారంభంగా ఒరవడి దిద్దిన విహారి గారి సంపాదకత్వంలో సప్తపదులు నూట పదహార్లు' పేరుతో ప్రచురించి, ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంలో వారి సహకారం ఎంతో ఉంది. కేవలం రెండేళ్ల వ్యవధిలో సప్తపది లఘు కవితా ప్రక్రియకు ఇంతటి సమాదరణ తెలుగు కవితా ప్రపంచంలో లభిస్తుందని ఊహించని సప్తపది లఘు కవితా ప్రక్రియ సృష్టికర్తగా, సుధామ గారికిది ఆనంద సందాయకం, జీవనానంద సుధామధురాన్ని కలిగించింది. ఆదరణ వితరణ పెనవేసిన సప్త పదియుల సహకారమే ఈ ప్రచురణ అని అంటారు.
ఆ సప్తపదుల ప్రక్రియలోనే వెలువరించిన కవితా సప్తపది తొలి సంపుటిగా వెలువడిన నాటినుండి నేటి వరకు వివిధ కవులు వ్యక్తిగతంగా సుమారు 12 కు పైనే సంపుటాలను వెలువరించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విహారి గారు.. 'ఇంతటి ఆదరణ, విజయానికి కారణం- సప్తపది నియమ నిబంధనలు పాటిస్తూ వాటిలో మెరుపుని రస హృదయులైన పాఠకులు గ్రహించి ఆనందించడం వల్లనే సాధ్యమవుతుంది' అని అభిప్రాయపడ్డారు.. ఈ పుస్తకానికి రాసిన ఒక ముందుమాటలో. ఆధునిక వచన కవిత దీర్ఘ కవిత మినీ కవిత హైకూ నాని నానో రెక్కలు కిరణాలు ఏక వాక్య కవిత.. ఇలా భిన్న ప్రక్రియా రూపాల్లో వర్ధిల్లుతూ ఆధునిక వచన కవిత అనే మహా వృక్షన్ని శాఖోప శాఖలుగా విస్తరింప చేస్తూ తెలుగు కవిత్వాన్ని సుసంపన్నం చేస్తోంది అంటారు. ఊగడం/ తూగడం/ జీవితమంటే ఊయల సాగటం తుదకు ఆగడం/ అన్న కాటేగారు పాండురంగ విట్టల్ గారి కవిత ఇందులో మొదటిది. కొట్టేవాడు/ నెట్టేవాడు/ మనిషి కావాలి- పదుగురికి అన్నం పెట్టేవాడు/ పరోపకార లక్షణం మనిషికి ఎంత అవసరమో మూడు పాదాల్లో ముచ్చటగా శ్రీపెరంబుదూరు నారాయణరావు గారు చెప్పారు. స్థలాలు/ పొలాలు/ పెళ్ళికి తప్పక చూస్తున్నారు వధూవరుల జాతక ఫలాలు/ అనే కవిత ఏడవ తరగతి చదువుతున్న టీ. ధరణి రాయడం ఈ కవితా ప్రక్రియకు ఆబాల గోపాలం నుండి లభిస్తున్న ఆదరణకు చిహ్నం. అలాగే మూడు/ఏడు/ ఇరువురు ఒకటై కలకాలం సాగే తోడు/ అంటూ జూలూరి శైలజ తన కవితలో చెప్పగా




మూడవ తరగతి చదువుతున్న సాయి అకిరా నందిని 'ఇచ్చుకో/ పుచ్చుకో/ ఒకరికొకరిని సాయం చేస్తూ- మంచి పేరు తెచ్చుకో/ అన్న సందేశం ఇస్తూ రాయడం వయసు భాష పాండిత్యంతో సంబంధం లేకుండా చిన్నారులకు సైతం తేలికగా వశమౌతూ ఈ ప్రక్రియను ముందుకు నడిపించడం హర్షదాయకం.
ఒక పదంతో కొత్త అర్థం ఆవిర్భవించి మరో పదంతో సౌందర్యం సమన్వయించి మొత్తం ఏడో పదంతో అద్భుత సాహితీ గంగావతరణం గావించే నూతన ప్రక్రియ' అని ప్రశంసిస్తారు ఆచార్య కొలకలూరి ఇనాక్.
ఈ ప్రక్రియ రచన ప్రారంభంలో సుధామ ఇచ్చిన కొన్ని ఉదాహరణలు.. కాఫీ/ సాఫీ/ ఉదయం గొంతులో పడ్డాకే నిరుత్సాహం మాఫీ/ అలాగే బడి/గుడి/ బాల్యం నుండి వృద్ధాప్యానికి సాగు నడవడి/ మరొకటి 'వలపు/ వగపు/ ఆమె పురస్కార తిరస్కారాల బతుకు మలుపు/ అంటూ సులభంగా ఆకర్షణీయంగా అతి క్లుప్తంగా, మర్రి విత్తనంలా లోతైన, భావ సాంద్రత కలిగిన కవితలు- సప్తపది ప్రక్రియలో వెలువడటం తెలుగు భాషకే అందం చందం. నవ్యం భవ్యం కవితాత్మగా వెలసి దీపించు సప్తపది దివ్యం' అన్న సుధామ గారి అభిప్రాయంతో పాఠకులు, కవులు తప్పక ఏకభవిస్తారు.
'భాష మీద పట్టు ఉన్నవారికి ఈ సప్తపది ప్రక్రియ మంచి భాషాపరమైన వ్యాయామం కూడా' అంటారు జీ.వి. పూర్ణచంద్. ఈ ప్రక్రియ గురించినటువంటి ప్రకటన సోదాహరణంగా విలువరించగానే దాదాపుగా 98 మందిలో ఈ లఘు కవితా ప్రక్రియ స్ఫూర్తిని కలిగించింది, రగిలించింది. అలా 24 గంటల్లో 600 కవితల్ని కవులు పంపడం ఆషామాషీ కాని విషయంగా ఆయినంపూడి శ్రీలక్ష్మ చెబుతారు. సప్తపది కవితలలో సామాజికాంశాలు జీవన విలువల మేళవింపు తాత్వికాంశాలు కవిత్వ పరిమళ భరితమైన ఈ ప్రక్రియ అత్యంత తక్కువ సమయంలో భాషా ప్రియులందరినీ అయస్కాంత శక్తితో ఆకర్షించిన ప్రక్రియగా కనిపిస్తుంది. కవితా ప్రియంభావుకులైన తెలుగు కవుల 'భావవల్లరుల అల్లరులు- సప్తపదులని సంభావించారు సిఎస్ రాంబాబు. శేషం/ సశేషం/ రెండింటికి తేడా తెలియని మనిషి విశేషం/.. అంటారు లలిత చండీ. జ్యోతిముప్వల జాతకము/ సూతకము/ నడుమధ్య బతికే బ్రతుకే ఒక నాటకము/ అన్న తాత్విక సుగంధాన్ని ఈ సప్తపది పూర్వకంగా వెలువరించారు. ఆహారం/ విహారం/ తప్పక చెల్లించుకోవాలి శృతిమించితే- పరిహారం/.. అంటారు అమృతవల్లి అవధానం, ఆయుస్సూత్రాన్ని జ్ఞప్తి చేస్తారు తమ కవితలో. వేదన/ రోదన/ అర్థం చేసుకోని మనుషలతో మనకెందుకు వాదన/ అన్న హైమా కందుకూరి గారి సప్తపదితో అందరూ ఏకీభవిస్తారు. కోరకు/ చేరకు/ అనవసర విషయాల మధ్యన ఎప్పుడు- దూరకు/ అన్న సింహాద్రి వాణి గారి మాట హితవరి వచనం. ఘోరాలు/ నేరాలు /పాపాలు పెరిగితే భగవంతుడు ఎత్తుతాడు- అవతారాలు/ అంటారు శ్రీహరి కె. ఆధ్యాత్మిక స్ఫూర్తితో. సేద్యం/ వైద్యం/ వదిలేసి ప్రభుత్వం పాడుతోంది -మద్యం పద్యం/ అని మురళి ఎల్లాప్రగడ చురక వేస్తారు. గెలుపు/ మలుపు/ ఎంత సాధించినా జీవితానికి రాకూడదు -అలుపు/ అనే జి.కృష్ణమనోహర్ మాటల్లో జీవిత సత్యమే ఆణిముత్యమై వెలుగులు చిందుతుంది. "
"సుధామ ది కన్న పాత్ర/ విహారి ది పెంచిన పాత్ర/ ఇద్దరిదీ పితామహ పాత్ర" అన్నది అక్షరాల నిజం అంటారు "నేటి నిజం" సంపాదకులు బైసా రామదాసు. పసుపులేటి సత్య శ్రీనివాస్, సహరి వారపత్రిక డిజిటల్ మ్యాగజైన్ నిర్వాహకులు..ఈ ఏడు పదాలలోనే ఏడు రంగుల ఇంద్రధనస్సుల భావ స్వరాలు పలుకుతాయి'. అని మెచ్చుకుంటారు. 'సంచిక' వెబ్ పత్రిక కొల్లూరి సోమశంకర్ 'భాషాపరంగా సప్తపది ఒక చక్కని ప్రక్రియ' అంటూ లోకజ్ఞాత తాత్వికత ఈ రచనకు కావాలంటూ పఠితకు ఆలోచన ప్రేరకం, అనుభూతిదాయకం రస స్ఫోరకం కావాలన్న సప్తపది ఆకాంక్ష -అన్న సుధామ గారి సృజనను విహారి గారు వివరించిన చందంగా ప్రతివారం సంచిక పత్రికలో ప్రచురితమవుతున్న 25 సప్త పదులను చదువుతుంటే కవులు ఎన్నో అంశాలను చక్కని అభిరుచితో వెల్లడించడం అందరి గమనంలో ఉన్న విషయ-ంమే' అంటారు.. తపస్వి మనోహరం అంతర్జాల తెలుగు సాహిత్య పత్రిక చీఫ్ ఎడిటర్. ఈ మధ్యకాలంలో అతి తక్కువ సమయంలో ఇంత మంచి పేరు సంపాదించుకున్న లఘు కవితా ప్రక్రియ మరొకటి లేదు అని ప్రకటించడం కూడా సత్యదూరం కాదు. 'మాధురి' స్నేహ సాహితి వారు- పాఠకులు కవులు సాహిత్య ప్రియులు తమకు తోచిన భావాలను సంక్షప్తంగా చెప్పి చమత్కృతితో రాయడానికి ఉపకరించే మంచి భావపూర్ణ సాహిత్య లఘు రూప విధానం ఈ సప్తపది' అని ప్రశంసిస్తారు. 6500 పద్యాల చందస్సుందర మహా కావ్య కర్తగా, సుప్రసిద్ధమైన ఆరు వచనా కవితా సంపుటాలు రెండు దీర్ఘ కావ్యాలు విలువరించిన ఆధునిక కవిత్వ ప్రేమికునిగా, 75 గ్రంథల కర్తగా నేను సప్త పదిని ఆరాధిస్తున్నానని" విహారి గారే స్వయంగా, గర్వంగా చెప్పుకోవడంలో అతిశయోక్తి ఏమీ లేదు.
సప్తపది కేవలం ఏడు పదాల పంక్తి రథం మాత్రమే కాదు, పది మంది రాసిన సప్తపదులు చూసి ఆ వరవడిలో రాసేద్దామని ప్రయత్నిస్తే అది సినిమా పాట బాణీలా పందిళ్ళలో పాడుకే పారడీనో, గారడీనో అవుతుంది" అనే హెచ్చరికను కూడా చేస్తారు. రోజురోజుకు పెరిగిపోతున్న జీవన దుఃఖం వ్యామోహాలు అంతుచిక్కని రుగ్మతలకు నిలయం అవుతున్న మానవ హృదయాలకు ఈ కవన గుళికలు సంజీవనిలా పనిచేస్తాయి. ఏడు పదాల్లోనే వేగవంతమైన భావాన్ని జనజీవన అస్తిత్వ చైతన్యానికి దారి వేస్తున్న సప్తపదిలివి. ఇవి మానసిక స్వేచ్ఛకు జీవం పోస్తాయి. కొన్ని సప్తపదులు తల్లిని చూసి శ్రమించడం నేర్చుకునేట్లు ఉన్నాయి. మరికొన్ని విజయంతో వచ్చిన బిడ్డను ఆలింగను చేసుకున్నట్లు ఉన్నాయి. ఇంకొన్ని శోకాన్ని నివారించే ఆయుధాల్లా ఉన్నాయి. ఈ సప్తపదులు పాఠకునికి పిడికెడు దయను, ప్రేమను మానవీయ స్నేహ హస్తాన్ని అందిస్తాయి. నన్నయకు నారాయణ భట్టు తోడైనట్లు సుధామకు విహారి తవడం మరింత ముదాహం" అంటారు డాక్టర్ నాళేశ్వరం శంకరం.

**మల్లేశ్వరరావు ఆకుల 79818 72655**

# ఆల్--న్యూ కియా సెల్టోస్ ఆవిష్కరణ

- ముఖ్య అతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




హైదరాబాద్? 11 జనవరి 2026: ల్యాండ్‌మార్క్ గ్రూప్ సౌత్‌కు చెందిన ల్యాండ్‌మార్క్ కియా సంస్థ ?బో?యిన్‌పల్లి షోరూమ్‌లో ఆల్--న్యూ కియా సెల్టోస్ కారును తెలంగాణ రాష్ట్ర గౌరవనీయులైన కేబినెట్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ల్యాండ్‌మార్క్ గ్రూప్ సౌత్ సీఈఓ మహేంద్రబాబు, ల్యాండ్‌మార్క్ కియా ఏవీపీ సందీప్ కుమార్, ల్యాండ్‌మార్క్ గ్రూప్ డీజీఎం ఏ.ఆర్. రెడ్డి మాట్లాడుతూ కియా సంస్థ తీసుకొస్తున్న అత్యాధునిక సాంకేతికత, నూతన ఫీచర్లు, అలాగే వినియోగదారులకు ప్రీమియం అనుభవాన్ని అందించడంలో ల్యాండ్‌మార్క్ కియా కట్టుబాటును వివరించారు.

# రేమండ్ లైఫ్‌స్టైల్ లిమిటెడ్ సిఎఫ్‌ఓగా ప్రసాద్ ఈసీ



ముంబై : రేమండ్ లైఫ్‌స్టైల్ లిమిటెడ్ తన చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ గా ప్రసాద్ ఈసీ ని నియమించింది. తన కొత్త పాత్రలో, ప్రసాద్ కంపెనీ ఆర్థిక పనితీరును నడిపించడం, ఆర్థిక పాలనను బలోపేతం చేయడం మరియు స్థిరమైన వ్యాపార వృద్ధిని నడిపించడానికి వ్యూహాత్మక నిర్ణయం తీసుకోవడంలో మద్దతు ఇవ్వడం వంటి బాధ్యతలను నిర్వర్తిస్తారు. రేమండ్ లైఫ్‌స్టైల్ తన 'లైఫ్‌స్టైల్ 2.0' దార్శనికతను వేగవంతం చేస్తున్నందున ప్రసాద్ వ్యూహాత్మక మార్పు దశలో నాయకత్వ బృందంలో చేరారు. రేమండ్ లైఫ్‌స్టైల్‌లో చేరడానికి ముందు, ప్రసాద్ బజాజ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌లో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా పనిచేశారు, అక్కడ ఆర్థిక పాలనను బలోపేతం చేయడంలో, వ్యూహాత్మక ఆర్థిక ప్రణాళికను మెరుగుపరచడంలో మరియు సంస్థాగత పరివర్తనను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు. గతంలో, అతను వోల్టాస్ లిమిటెడ్ (ఎ టాటా ఎంటర్‌ప్రైజ్)లో కీలక నాయకత్వ పదవులను నిర్వహించారు, అక్కడ అతను ఆల్ ఇండియా కమర్షియల్ మేనేజర్ మరియు ఫైనాన్స్ హెడ్ – ఇంటర్నేషనల్ ఆపరేషన్స్‌గా పనిచేశారు. వాణిజ్య నిర్వహణ మరియు ఆర్థిక కార్యకలాపాలలో తన నైపుణ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ అతను ఎమామి లిమిటెడ్‌తో కూడా పనిచేశారు. ప్రసాద్ కోల్‌కతాలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నుండి చార్టర్డ్ అకౌంటెంట్ మరియు కోల్‌కతాలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అండ్ వర్క్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నుండి కాస్ట్ అకౌంటెంట్. అతను హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుండి ఫైనాన్స్‌లో ఎగ్జిక్యూటివ్ ఎంబిఏ కూడా పొందారు.

రైడర్స్ కోసం 5000+ టూ-వీలర్

# ఫాస్ట్ ఛార్జర్లకు ఏథర్ ఎనర్జీ యాక్సెస్



భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారులలో ఒకటైన ఏథర్ ఎనర్జీ, ఈరోజు ఏథర్ రైడర్స్ ఎల్‌ఈసీసీఎస్ (లైట్ ఎలక్ట్రిక్ కంబైన్డ్ ఛార్జింగ్ సిస్టమ్) కనెక్టర్‌తో కూడిన 5000o పబ్లిక్ ఫాస్ట్ ఛార్జర్‌లకు యాక్సెస్ కలిగి ఉన్నారని ప్రకటించింది. ఈ నెట్‌వర్క్ 395o నగరాల్లో విస్తరించి ఉంది మరియు ఏథర్ ఎనర్జీ ద్వారా నేరుగా నిర్వహించబడే 3,675o ఫాస్ట్ ఛార్జర్‌లను కలిగి ఉంది, భాగస్వామి నెట్‌వర్క్‌ల ద్వారా 1400o ఛార్జర్‌లతో అనుబంధించబడింది. అథర్ ఎనర్జీ సిబిఓ రవ్నీత్ సింగ్ ఫోకేలా మాట్లాడుతూ, "ఎలక్ట్రిక్ వాహనాలను స్వీకరించడానికి మౌలిక సదుపాయాలను ఛార్జ్ చేయడం చాలా కీలకమైన అంశం, మరియు మేము అభివృద్ధి చెందుతున్న కొద్దీ, ఈ నెట్‌వర్క్‌ను విస్తరించడం మాకు కీలక దృష్టిగా ఉంది. గత ఏడు సంవత్సరాలుగా, మేము నగరాలు మరియు పట్టణాలలో మాత్రమే కాకుండా, హైవేలు మరియు ఇంటర్‌సిటీ కారిడార్‌లలో ఛార్జింగ్‌ను నిర్మించడంలో స్థిరంగా పెట్టుబడి పెట్టాము, కాబట్టి రైడర్లు నమ్మకంగా సుదీర్ఘ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవచ్చు. నేడు 5,000 కంటే ఎక్కువ ఫాస్ట్ ఛార్జర్‌లకు యాక్సెస్‌తో, అథర్ యజమానులు రోజువారీ ప్రయాణం అయినా లేదా ఇంటర్‌సిటీ ట్రిప్ అయినా, వారు ఎక్కడికి వెళ్లినా సులభంగా రీఛార్జ్ చేసుకోవచ్చని తెలుసుకుని రైడ్ చేయవచ్చు. నెట్‌వర్క్‌ను విస్తరించడంతో పాటు, మేము ఛార్జింగ్ అనుభవాన్ని కూడా మెరుగుపరుస్తూనే ఉన్నాము, ఇటీవల కొత్త ఫాస్ట్ ఛార్జర్‌ను ప్రారంభించడం ద్వారా. యాజమాన్య అనుభవాన్ని మరింత సజావుగా, ఊహించదగినదిగా మరియు సౌకర్యవంతంగా మార్చే దిశగా ఇది మరొక అడుగు." అన్నారు.

# బ్యాంకులకు ఈ వారంలో వరుస సెలవులు




బ్యాంకింగ్ కస్టమర్లకు బిగ్ అలర్ట్. జనవరిలో వరుస సెలవులు రావడంతో బ్యాంకులు మూతపడనున్నాయి. సంక్రాంతితో పాటు వివేకానంద జయంతి లాంటి పండుగలు ఉండటంతో వచ్చే వారంలో బ్యాంకులు బంద్ కానున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెలవుల ప్రకారం వచ్చే వారంలో బ్యాంకులకు భారీగా సెలవులు వచ్చాయి. వీటి గురించి కస్టమర్లు ముందే తెలుసుకుని తమ బ్యాంకు లావాదేవీలు ప్లాన్ చేసుకోవాలి. ఆర్బీఐ సెలవులు రాష్ట్రాలను బట్టి మారుతూ ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్థానిక పండుగలకు బ్యాంకులకు సెలవులు ప్రకటించవచ్చు. ఆర్బీఐ, స్థానిక ప్రభుత్వాలు ఇచ్చే హాలీడేస్ ప్రకారం వచ్చే వారంలో బ్యాంకుల సెలవుల జాబితా ఒకసారి చూద్దాం.

**వచ్చే వారంలో సెలవులు ఇలా..**

-జనవరి 12 వివేకానంద జయంతి సందర్భంగా పశ్చిమబెంగాల్‌లో బ్యాంకులకు సెలవు

-జనవరి 14న సంక్రాంతి పండగ, మాఘ్ బిహు పండుగలను పురస్కరించుకుని గుజరాత్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, అసోంలో బ్యాంకులకు సెలవు

-జనవరి 15న సంక్రాంతి సందర్భంగా ఏపీ, తెలంగాణ, సిక్కిం, కర్ణాటక, తమిళనాడులో బ్యాంకులు బంద్

-జనవరి 16న కనుమ సందర్భంగా ఏపీలో బ్యాంకులు క్లోజ్ కానున్నాయి

-జనవరి 16న తిరువళ్లువర్ దినోత్సవం సందర్భంగా తమిళనాడులో బ్యాంకులు పనిచేయవు

-జనవరి 17న ఉళవర్ తిరునాళ్ పురస్కరించుకుని తమిళనాడులో బ్యాంకులు క్లోజ్

-జనవరి 18న ఆదివారం బ్యాంకులకు సాధారణ సెలవు

**సెలవు రోజు ఇవి పనిచేయవు**

బ్యాంకులకు సెలవు రోజున చెక్కుల సర్వీసులు నిలిచిపోతాయి. చెక్కులు డిపాజిట్ చేయడం కుదరదు. ఇక ప్రామిసరీ నోటుకు సంబంధించిన లావాదేవీలు కూడా ఆగిపోతాయి. అయితే ఏటీఎం ద్వారా డబ్బులు డిపాజిట్, విత్ డ్రా, ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. ఇక మొబైల్, నెట్ బ్యాంకింగ్, యూపీఐ వంటి సర్వీసులు యథవిధిగా పనిచేస్తాయి.

# ఇండియన్ ఆర్మీ తో ఎల్ అండ్ టి భాగస్వామ్యం

ముంబై :స్వదేశీ పినాకా మల్టీ-రాకెట్ లాంచర్ సిస్టమ్స్ యొక్క మరమ్మత్తు, అప్‌గ్రేడ్ మరియు వాడుకలో లేని నిర్వహణ కోసం, భారత సైన్యం యొక్క ఎలక్ట్రానిక్స్ మరియు మెకానికల్ ఇంజనీర్స్ కార్ప్స్ ద్వారా ఎల్ అండ్ టి సరఫరా ఆర్డర్‌ను పొందింది.

ఫ్రంట్‌లైన్ ఫిరంగి వ్యవస్థల జీవనోపాధి కోసం దేశీయ ప్రైవేట్ వా ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారు మరియు ఇండియన్ ఆర్మీ మధ్య ఈ ప్రత్యేకమైన భాగస్వామ్యం, మేడ్-ఇన్-ఇండియా, ఇన్-సర్వీస్ ఫిరంగి వ్యవస్థల ఉత్పత్తి జీవితచక్ర మద్దతు కోసం ఒక ముఖ్యమైన అడుగు. అని చెప్పాలి ఇండియన్ ఆర్మీ యొక్క ఈఎంఈ కార్ప్స్‌తో భాగస్వామ్యం ప్రస్తుతం భారత సైన్యంతో సేవలో ఉన్న పినాకా రెజిమెంట్‌ల దీర్ఘకాలిక కార్యాచరణ లభ్యత మరియు ఆధునీకరణను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం పాత భాగాలను నిర్వహించడం, కీలకమైన ఉప-వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేయడం మరియు ఆర్మీ బేస్ వర్క్‌షాప్‌లకు స్థిరమైన సాంకేతిక మద్దతును అందించడంపై దృష్టి పెడుతుంది. ఈ అనుబంధం ఫ్రంట్‌లైన్ ఫిరంగి వ్యవస్థలకు రక్షణ జీవనాధారం మరియు జీవితచక్ర మద్దతులో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య నమూనాను కూడా తిరిగి అమలు చేస్తుంది.

పినాకా ఫిరంగి వ్యవస్థల రూపకల్పన మరియు సరఫరా కోసం ఎల్ అండ్ టి రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ మరియు భారత సైన్యానికి దీర్ఘకాల అభివృద్ధి భాగస్వామి. భారత సైన్యం మరియు ఎల్

# యాక్సిస్ ఫైనాన్స్ వ్యాపార్ బిజినెస్ లోన్ సులభతరం

భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో ఒకటైన యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్ 'యాక్సిస్ ఫైనాన్స్ వ్యాపార్ బిజినెస్ లోన్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది – ఇది భారతదేశంలోని సెమీ-అర్బన్ మరియు గ్రామీణ మార్కెట్లలోని సూక్ష్మ మరియు చిన్న వ్యాపారాల ఫైనాన్సింగ్ అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన అనుషంగిక రహిత క్రెడిట్ పరిష్కారం.

వ్యాపర్ బిజినెస్ లోన్ ?10 లక్షల వరకు రుణాలు, సౌకర్యవంతమైన కాలపరిమితి మరియు సున్నా అనుషంగిక అవసరాలను అందించడం ద్వారా రిటైల్, సర్వీస్ మరియు ట్రేడింగ్ విభాగాలలోని సూక్ష్మ మరియు చిన్న వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉత్పత్తి వర్కింగ్ క్యాపిటల్, వ్యాపార విస్తరణ లేదా పరికరాల అప్‌గ్రేడ్‌ల కోసం అనుకూలమైన ఫైనాన్సింగ్ పరిష్కారాన్ని అందిస్తుంది. కనీస డాక్యుమెంటేషన్ మరియు సరళీకృత ప్రక్రియతో, ఇది భారతదేశ స్వయం ఉపాధి సమాజానికి త్వరితంగా మరియు ఇబ్బంది లేకుండా క్రెడిట్ యాక్సెస్‌ను నిర్ధారిస్తుంది.

ఈ ఆవిష్కరణ సందర్భంగా యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్ ఎండి – సిఈఓ సాయి గిరిధర్ మాట్లాడుతూ, "భారతదేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ మరియు చిన్న వ్యవస్థాపకులు వెన్నెముక. వ్యాపార్ బిజినెస్ లోన్ ద్వారా, దేశవ్యాప్తంగా దుకాణదారులు, వ్యాపారులు మరియు సేవా ప్రదాతలకు పూచీకత్తు లేని ఆర్థిక సహాయం అందించడం ద్వారా అధికారిక క్రెడిట్‌ను మరింత కలుపుకోవడమే మా లక్ష్యం. ఈ ఉత్పత్తి చిన్న వ్యాపార యజమానులు కార్యకలాపాలను స్కేల్ చేయడానికి, వర్కింగ్ క్యాపిటల్‌ను మెరుగుపరచడానికి మరియు వృద్ధి ఆకాంక్షలను నమ్మకంగా మరియు సామర్థ్యంతో నెరవేర్చుకోవడానికి వీలు కల్పిస్తుంది." అన్నారు.

# 12 ఏళ్ల తర్వాత కోకా-కోలా ఐకానిక్ ఎఫ్ఐఎఫ్ ఏ వరల్డ్ కప్ ట్రోఫీ




న్యూఢిల్లీ : కోకా-కోలా నిర్వహిస్తున్న ఎఫ్ ఐ ఎఫ్ ఏ వరల్డ్ కప్ ట్రోఫీ టూర్‌లో భాగంగా అసలు ఎఫ్ ఐ ఎఫ్ ఏ వరల్డ్ కప్ ట్రోఫీ భారతదేశానికి చేరుకుంది. ఇది ఎఫ్ ఐ ఎఫ్ ఏ వరల్డ్ కప్ 2026 కంటే ముందు పన్నెండు సంవత్సరాల తర్వాత భారతదే శానికి తిరిగి రావడాన్ని సూచిస్తుంది. ట్రోఫీ టూర్ యొక్క ప్రత్యేక భాగస్వామిగా, కోకా-కోలా ప్రపంచం లోని అత్యంత ప్రసిద్ధ క్రీడా చిహ్నాలలో ఒకదాన్ని భారతీయ అభిమానులకు దగ్గరగా తీసుకురావడం ద్వారా ఫుట్‌బాల్‌తో తన దీర్ఘకాల అనుబంధాన్ని కొనసాగిస్తోంది. ఈ పర్యటన ఎఫ్ ఐ ఎఫ్ ఏ చార్టర్ ల్యాండింగ్‌తో ప్రారంభమైంది, ఆ తర్వాత ఢిల్లీలోని మాన్ సింగ్ రోడ్‌లోని తాజ్ మహల్ హోటల్‌లో అసలు ఎఫ్ ఐ ఎఫ్ ఏ వరల్డ్ కప్ ట్రోఫీని అధికా రికంగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో గౌరవనీయులైన కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవి యా; మాజీ బ్రెజిలియన్ ప్రపంచ కప్ విజేత ఆట గాడు, ఎఫ్ ఐ ఎఫ్ ఏ లెజెండ్ గిల్బెర్టో డి'సిల్వా; క్రీడా చరిత్రకారుడు మరియు రచయిత బోరియా మజుం దార్; మరియు కోకా-కోలా నాయకత్వం, కోకా-కోలా ఇండియా మరియు నైరుతి ఆసియా అధ్యక్షుడు సంకేత్ రే; కోకా-కోలా ఇండియా మరియు నైరుతి ఆసియా మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ గ్రీష్మా సింగ్; మరియు కోకా-కోలా ఇండియా మరియు నైరుతి ఆసియా పబ్లిక్ అఫైర్స్, కమ్యూనికేషన్స్ మరియు సస్టైనబిలిటీ వైస్ ప్రెసిడెంట్ దేవయాని రాణా.

ఈ సందర్భంగా కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడ ల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ మాట్లాడు తూ, "గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి దార్శనిక నాయకత్వంలో, క్రీడలు జాతీయ ప్రాధాన్యతగా ఉద్భవించాయి. ముఖ్యంగా మన యువతలో క్రమశిక్షణ, విశ్వాసం మరియు వ్యక్తిత్వా న్ని పెంపొందించడానికి క్రీడలు ఒక శక్తివంతమైన సాధనమని మేము గట్టిగా విశ్వసిస్తున్నాము. 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోని అగ్ర ఐదు క్రీడా దేశాలలో ఒకటిగా ఉంచాలనే మా ఆకాంక్షతో ఎఫ్ ఐ ఎఫ్ ఏ ప్రపంచ కప్? ట్రోఫీ టూర్ బలంగా ప్రతిధ్వనిస్తుంది. 2047 నాటికి భారతదేశం విక్షిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారతదేశం)గా మారే దిశగా ముందుకు సాగుతున్నప్పుడు, క్రీడలు దేశ నిర్మా ణం మరియు యువత సాధికారతకు కీలకమైన స్తంభంగా నిలుస్తాయి." అన్నారు.

కోకా-కోలా ఇండియా మరియు నైరుతి ఆసియా అధ్యక్షుడు సంకేత్ రే మాట్లాడుతూ, "భారతదేశంలో క్రీడలు ఒక నిర్వచించే దశలోకి ప్రవేశిస్తున్నాయి, విస్తృత భాగస్వామ్యం, బలమైన మౌలిక సదుపాయా లు మరియు పెరుగుతున్న ప్రపంచ నిశ్చితార్థం ద్వారా ఇది గుర్తించబడింది. దేశవ్యాప్తంగా యాక్సెస్, సౌకర్యాలు స్థానిక నిశ్చితార్థాన్ని బలోపేతం చేస్తున్న స్థిరమైన ప్రభుత్వ నేతృత్వంలోని చొరవ ద్వారా ఈ పురోగతి సాధ్యమైంది. ఎఫ్ఐఎఫ్ తో మా దీర్ఘకాల భాగ స్వామ్యం అటువంటి మైలురాయి క్రీడా క్షణాలను భారతీయ వినియోగదారులకు దగ్గరగా తీసుకురావడానికి మాకు వీలు కల్పిస్తుంది."న్నారు.

# ఫోన్‌పే నుంచి అదిరిపోయే ఫీచర్

-ఇకపై సీవీవీ కొట్టక్కర్లేదు- చిటికెలో పేమెంట్స్!




డిజిటల్ చెల్లింపుల దిగ్గజం ఫోన్‌పే తన వినియోగదారులకు మరో శుభవార్త చెప్పింది. ఆన్‌లైన్ పేమెంట్స్‌ను మరింత వేగవంతం చేసేందుకు శనివారం 'ఫోన్‌పే పీజీ బోల్ట్ పేరుతో సరికొత్త ఫీచర్‌ను లాంచ్ చేసింది. ఇకపై వీసా, మాస్టర్ కార్డ్ వినియోగదారులు ప్రతిసారీ తమ కార్డు సీవీవీ నంబర్‌ను ఎంటర్ చేయాల్సిన అవసరం లేదు. కేవలం ఒక్క క్లిక్‌తోనే అత్యంత సురక్షితంగా పేమెంట్స్ పూర్తి చేయవచ్చు. వినియోగదారుల సమయాన్ని ఆదా చేయడంతో పాటు, చెల్లింపుల వైఫల్యాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చినట్లు కంపెనీ ప్రకటించింది.

**అసలేంటి ఈ 'బోల్ట్ ఫీచర్?**

ఫోన్‌పే పేమెంట్ గేట్‌వే తీసుకొచ్చిన ఈ కొత్త ఫీచర్ 'డివైజ్ టోకనైజేషన్ణ(సురక్షితమైన డిజిటల్ చెల్లింపులు) అనే అధునాతన టెక్నాలజీపై పనిచేస్తుంది. వీసా, మాస్టర్ కార్డ్ క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను వాడుతున్న కస్టమర్ల కోసం దీనిని రూపొందించారు. ఫోన్‌పే యాప్‌లో మీ కార్డు వివరాలను ఒక్కసారి సేవ్ చేసుకుంటే చాలు. ఆ తర్వాత ఫోన్‌పే పేమెంట్ గేట్‌వేను ఉపయోగించే ఏ మర్చంట్ యాప్‌లో అయినా సరే, మళ్లీ కార్డు వివరాలు నమోదు చేయాల్సిన పనిలేదు. ముఖ్యంగా పేమెంట్ చేసే ప్రతిసారీ సీవీవీ నంబర్ వెతుక్కుని టైప్ చేసే తిప్పలు తప్పుతాయి.

**ఒకే ఒక్క క్లిక్, సూపర్ ఫాస్ట్ పేమెంట్**

సాధారణంగా ఆన్‌లైన్ పేమెంట్ చేసేటప్పుడు అనేక దశలు ఉంటాయి. కానీ 'బోల్ట్ వల్ల ఇవన్నీ సులభం కానున్నాయి. కార్డు వివరాలను సురక్షితమైన టోకెన్లుగా మారుస్తారు. దీనివల్ల మీరు అదే డివైజ్ నుంచి పేమెంట్ చేసేటప్పుడు మళ్లీ సీవీవీ అడగదు. పేమెంట్ చేసేటప్పుడు వేరే పేజీకి రీ-డైరెక్ట్ అవ్వడం, అక్కడ బ్యాంక్ సర్వర్ డౌన్ అవ్వడం వంటి సమస్యలు ఇక ఉండవు. మర్చంట్ యాప్‌లోనే ఉండి లావాదేవీని క్షణాల్లో పూర్తి చేయవచ్చు. దీనివల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, పేమెంట్స్ ఫెయిల్ అయ్యే ఛాన్స్ చాలా తక్కువగా ఉంటుంది.

**కంపెనీ ఏమంటోందంటే?**

ఈ కొత్త ఫీచర్ గురించి ఫోన్‌పే మర్చంట్ బిజినెస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ యువరాజ్ సింగ్ షెకావత్ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. "కోట్లాది మంది భారతీయులకు డిజిటల్ చెల్లింపులను సులభతరం చేయాలనే మా ప్రయాణంలో ఇదో కీలక ముందడుగు. పాత పద్ధతిలో పేమెంట్స్ చేయడం కాస్త చికాకుగా, ఆలస్యంగా ఉండేది. ఇప్పుడు 'టోకనైజేషన్ణ ద్వారా వన్-క్లిక్ పేమెంట్ అనుభవాన్ని అందిస్తున్నాం. ఇది వినియోగదారులకు సౌకర్యంగా ఉండటమే కాదు, వ్యాపారులకు కూడా ఎంతో మేలు చేస్తుంది. పేమెంట్స్ ఫెయిల్ కాకపోవడం వల్ల వ్యాపారం పెరుగుతుంది" అని ఆయన పేర్కొన్నారు.

**వ్యాపారులకు లాభమేంటి?**

కేవలం వినియోగదారులకే కాదు, ఆన్‌లైన్ వ్యాపారులకు కూడా ఈ ఫీచర్ వరం లాంటిది. చాలామంది కస్టమర్లు పేమెంట్ పేజీకి వచ్చాక, ప్రాసెస్ లేట్ అవుతోందని క్యాన్సిల్ చేసి వెళ్లిపోతుంటారు. ఈ కొత్త ఫీచర్ వల్ల పేమెంట్స్ వేగంగా జరిగిపోతాయి. ఫోన్‌పే నేటివ్ ఎస్‌డీకేను ఉపయోగించడం వల్ల లావాదేవీల సక్సెస్ రేట్ భారీగా పెరుగుతుంది. మాన్యువల్‌గా కార్డు నంబర్లు ఎంటర్ చేసే పనిలేదు కాబట్టి తప్పులు జరిగే అవకాశం ఉండదు. వ్యాపారులు తమ యాప్‌కు తగినట్లుగా ఈ పేమెంట్ ఇంటర్‌ఫేస్‌ను మార్చుకునే వెసులుబాటు కూడా ఉంది. మొత్తానికి ఫోన్‌పే తెచ్చిన ఈ 'బోల్ట్ ఫీచర్ రాబోయే రోజుల్లో ఆన్‌లైన్ షాపింగ్, బిల్లు చెల్లింపుల విధానాన్ని పూర్తిగా మార్చేయనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కొత్త లేబర్ కోడ్‌లతో మెరుగైన పని వాతావరణం

కోడ్‌ల ప్రధాన రూపకర్త ఓంకార్ శర్మ




నాలుగు కొత్త లేబర్ కోడ్‌ల రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషించిన కేంద్ర కార్మిక శాఖ మాజీ చీఫ్ కమిషనర్ ఓంకార్ శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ కోడ్‌ల వల్ల ఉద్యోగులు, కార్మికుల పని వాతావరణం మరింత మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. వ్యాపారాల వికాసానికీ ఇవి దోహదకరంగా ఉంటాయన్నారు. అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు సామాజిక భద్రతా ప్రయోజనాలనూ అందించేలా కొత్త లేబర్ కోడ్‌లను తయారు చేశామన్నారు. పాత ముంబయి, నవీ ముంబయిఅబ్రశ్రీశ్రీ జంట నగరాలకు చెందిన 'ట్విన్ సిటీ ఇండస్ట్రియల్ ఎంప్లాయర్స్ అసోసియేషన్ణ ఆధ్వర్యంలో కొత్త లేబర్ కోడ్‌లపై దేశ వాణిజ్య రాజధానిలో నిర్వహించిన సెమినార్‌అబ్రశ్రీశ్రీలో ఓంకార్ శర్మ ముఖ్యోపన్యాసం ఇచ్చారు. "నాలుగు కొత్త లేబర్ కోడ్‌లు : అవి వరమా ? ఆటంకమా ? సవాళ్లు – అవకాశాలు, వాణిజ్యంపై ప్రభావం, వ్యాపారాలు – పరిశ్రమలు" అనే అంశంపై చాలామంది ఆర్థిక నిపుణులు, న్యాయవాదులు, హెచ్ఆర్ నిపుణులు, కన్సల్టెంట్లు ప్రసంగించారు. ఈ సెమినార్ ప్రారంభ సెషన్‌కు ఛైర్మన్‌గా బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మిలింద్ జాదవ్ వ్యవహరించారు.

**సమతూకంగా లేబర్ కోడ్‌లు**

కేంద్ర కార్మిక శాఖ మాజీ చీఫ్ కమిషనర్‌గా పనిచేసిన అనుభవం కొత్త లేబర్ కోడ్‌ల రూపకల్పనలో తనకు బాగా పనికొచ్చిందని ఓంకార్ శర్మ తెలిపారు. కార్మికుల సాధకబాధకాలు, వారి సంక్షేమ ప్రాధాన్యాలపై తనకు మంచి అవగాహన ఉందని ఆయన చెప్పారు. వ్యాపార సంస్థల ప్రయోజనాలు దెబ్బతినకుండా, కార్మికుల సంక్షేమానికి విఘాతం కలగకుండా సమతూకంగా లేబర్ కోడ్‌లను తయారు చేశామన్నారు.

**సెమినార్‌లో ప్రసంగాలు – ప్రస్తావనలు**

కొత్త లేబర్ కోడ్‌ల వల్ల ఉత్పన్నమయ్యే చట్టపరమైన అంశాల గురించి సీనియర్ అడ్వకేట్ జేపీ కామా ప్రసంగించారు.

కార్మికులపై కొత్త లేబర్ కోడ్‌లు చూపే ప్రభావం గురించి మహారాష్ట్ర సీఐటీయూ కార్యదర్శి వివేక్ మోంటీరో ప్రసంగించారు.

లేబర్ కోడ్‌ల వల్ల వ్యాపారాలు, పరిశ్రమలపై పడే ప్రభావాల గురించి రాజేన్ మెహ్రోత్రా మాట్లాడారు. గతంలో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ కార్మిక సంస్థ దక్షిణాసియా ప్రాంత సీనియర్ ఎంప్లాయర్స్ స్పెషలిస్ట్‌గా సేవలుఅందించిన అనుభవం ఈయనకు ఉంది. 'ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, 2020' అనేది నాలుగు కొత్త లేబర్ కోడ్‌లలో ఒకటి. గత కార్మిక చట్టాలతో పోలిస్తే ఈ నిర్దిష్ట విభాగంలో జరిగిన మార్పులేంటి? అవి కార్మికులు, సంస్థలపై చూపబోయే ప్రభావాలు ఏమిటి? అనే దాని గురించి అడ్వకేట్ శైలేశ్ నాయుడు ప్రసంగించారు.

**ఏమిటీ లేబర్ కోడ్స్? ఎప్పటి నుంచి అమల్లోకి?**

'వేతనాల కోడ్ – 2019', 'పారిశ్రామిక సంబంధాల కోడ్ – 2020', 'కార్మికుల భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ – 2020', 'సామాజిక భద్రత కోడ్ – 2020' పేర్లతో నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర సర్కారు రూపొందించింది. బ్రిటీష్ కాలం నాటి 29 కార్మిక చట్టాల స్థానంలో ఈ నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చేందుకు సర్కారు సమాయత్తం అవుతోంది. కొత్త లేబర్ కోడ్‌లకు సంబంధించిన డ్రాఫ్ట్ రూల్స్‌ను 2025 సంవత్సరం డిసెంబరు 30న కేంద్ర సర్కారు నోటిఫై చేసింది. దీని ప్రకారం వేతనాలు, సామాజిక భద్రత, పారిశ్రామిక సంబంధాలు, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులతో ముడిపడిన కోడ్‌ల ముసాయిదా నిబంధనలపై అభిప్రాయ సేకరణను చేపడతారు. 2026 ఏప్రిల్ 1 నుంచి వీటిని దేశవ్యాప్తంగా అమల్లోకి తెస్తారు. కార్మిక సంక్షేమం అనేది ఉమ్మడి జాబితాలోకి వచ్చే అంశం. అందుకే దేశంలోని రాష్ట్రాలు కూడా ఈ డ్రాఫ్ట్ రూల్స్‌ను నోటిఫై చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం పారిశ్రామిక సంబంధాల కోడ్ – 2020కి 30 రోజులు, మిగిలిన మూడు కోడ్‌లకు 45 రోజులు చొప్పున రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం గడువు ఇచ్చింది. కొత్త లేబర్ కోడ్‌లను నోటిఫై చేసేంత వరకు పాత కార్మిక చట్టాలే అమల్లో ఉంటాయి.

# ఏథర్ ఎనర్జీ 450 ఎక్స్ లో ఇన్ఫినిట్ క్రూయిజ్ ఆవిష్కరణ



బెంగళూరు: భారతదేశపు ఎలక్ట్రిక్ టూ-వీలర్ తయారీ దిగ్గజాల్లో ఒకటైన ఏథర్ ఎనర్జీ లిమిటెడ్ తమ ఉత్పత్తుల శ్రేణిలో సాఫ్ట్‌వేర్ ఆధారిత ఫీచర్లను మరింతగా విస్తరిస్తూ ఏథర్ 450ఎక్స్ లో ఇన్ఫినిట్ క్రూయిజ్‌ని ప్రవేశపెడుతున్నట్లు వెల్లడిం చింది. ఓటీఏ (ఓవర్-ది-ఎయిర్) అప్‌డేట్‌గా ఈ ఫీచరు అందించబడుతుంది. స్టాండర్డ్ ఫీచరుగా లభిస్తుంది ఇన్ఫినిట్ క్రూయిజ్ అనేది గంటకు 10 కి.మీ. మరియు గంటకు 90 కి.మీ. వేగం మధ్య పని చేస్తుంది. సాధారణ క్రూయిజ్ కంట్రోల్ సిస్టంల పరిధికి వెలుపల ఉండే సిటీ స్పీడ్స్‌లోనూ దూసుకెళ్లేందుకు వీలు కల్పిస్తుంది. ట్రాఫిక్‌లో మారే స్పీడ్‌లకు అనుగుణంగా వ్యవహరించే సిటీక్రూయిజ్; ఎత్తుపల్లాల్లో ప్రయాణించేటప్పుడు లోడ్ మార్పులకు తగ్గట్లుగా వ్యవహరిస్తూ ఏథర్ యొక్క మ్యాజిక్ బ్రేకింగ్ అల్గోరిథం ద్వారా రీజెనరేటివ్ బ్రేకింగ్‌ని ఉపయోగించుకుని స్థిరమైన వేగంతో ప్రయాణించేందుకు తోడ్పడే హిల్ కంట్రోల్; గతుకులుగా ఉండే రోడ్లలో తక్కువ వేగంతో స్థిరంగా ముందుకెళ్లేందుకు ఉపయోగపడే క్రాల్ కంట్రోల్, తడి మరియు జారిపోయే ఉపరితలాలపై పట్టు తప్పిపోకుండా చూసే మల్టీమోడ్ ట్రాక్షన్ కంట్రోల్ మొదలైన వాటిని ఈ ఫీచరు సమగ్రపరుస్తుంది.

# హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌పై ఫోకస్




హెయిర్ లాస్ చికిత్సలు, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో భద్రత, నైతికత, శాస్త్రీయ ప్రమాణాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఎఫ్‌యూఈ ఏషియా రీజినల్ కాన్ఫరెన్స్--2026 ఘనంగా జరిగింది. హైదరాబాద్ మాదాపూర్‌లోని వెస్టిన్ హోటల్‌లో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సు లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డా. కె. మహేష్ కుమార్, ఈసీ సభ్యుడు డా. సన్నీ దేవిస్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హెయిర్ సమస్యలపై ఎవిడెన్స్ బేస్డ్ మెడిసిన్, రోగి సంరక్షణ, రోగి భద్రత, శాస్త్రీయత వంటి అంశాలపై లోతైన చర్చలు జరిగాయి. మహిళల్లో హెయిర్ లాస్ చికిత్సలు, మందుల కొత్త డెలివరీ విధానాలు, జీవనశైలి మార్పులు, చికిత్స భద్రతపై చర్చించారు. ఆసియా, యూరప్, ఉత్తర--దక్షిణ అమెరికా దేశాల నుంచి 20కి పైగా దేశాల ప్రతినిధులు, నిపుణులు పాల్గొన్నారు. సదస్సు నిర్వాహక అధ్యక్షురాలు డా. రాజేతా దమిశెట్టి (మోహనా స్కిన్, హెయిర్ అండ్ ఏస్తెటిక్ క్లినిక్, హైదరాబాద్), ఎఫ్‌యూఈఏషియా వ్యవస్థాపకుడు సెక్రటరీ డా. కవిష్ చౌహాన్, ఎఫ్‌యూఈ ఏషియా అధ్యక్షుడు డా. బెన్ బట్‌వాంగ్ (థయిలాండ్), ఎఫ్‌యూఈ యూరప్ చైర్మన్ డా. ఓజ్గుర్ ఓజ్తాన్, ఎఫ్‌యూఈ ఏషియా వ్యవస్థాపకుడు--ఖజానాదారు డా. కుల్దీప్ సక్సేనా తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

# అమెరికా 500% సుంకాల ప్రభావం అంతంతే-

భారత్‌కు దన్నుగా దేశీయ మార్కెట్: వ్యాపార్ మండల్రా

యూఎస్ సుంకాలపై కీలక వ్యాఖ్యలు చేసిన వ్యాపార వర్గాల ప్రతినిధులు




రష్యా చమురును కొనే దేశాలపై అమెరికా 500 శాతం సుంకాల అంశం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ సుంకాల వల్ల భారత్‌పై ప్రభావం పెద్దగా ఉండదని భారత్ ఉద్యోగ్ వ్యాపార్ మండల్ తేల్చి చెప్పింది. ఈ తరహా సవాళ్లను ఎదు ర్కొనే సత్తా భారత్‌కు ఉందని స్పష్టం చేసింది. ఇలాంటి వాణిజ్య సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవడానికి దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరింది. దేశంలో తయారయ్యే వస్తు, ఉత్పత్తులకు మెరుగైన వేదికలను కల్పిస్తే, ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలిచే సామర్థ్యం దేశీయ మార్కెట్‌కు లభిస్తుందని సూచించింది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో 'భారత్ ఉద్యోగ్ వ్యాపార్ మండల్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ వాణిజ్య, పరిశ్రమల సదస్సు (ఎన్‌సీటీఐ)లో వ్యాపార వర్గాల ప్రతినిధులు ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

**500 శాతం సుంకాలు -ఎన్‌సీటీఐ సదస్సు:** భారతదేశపు అతిపెద్ద వాణిజ్య భాగస్వాముల్లో అమెరికా ఒకటి. మన దేశం నుంచి ఏటా భారీగా అమెరికాకు వస్తు, ఉత్పత్తుల ఎగుమతులు జరుగుతుండేవి. అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ సర్కారు భారత్‌పై గతేడాది 50 శాతం అదనపు దిగుమతి సుంకాలను విధించడంతో ఈ వ్యాపారం తగ్గిపోయింది. భారత్, చైనా, బ్రెజిల్‌లు రష్యా నుంచి ముడి చమురును కొనుగోలు చేస్తుండటంపై ట్రంప్ సర్కారు తీవ్ర ఆగ్రహంతో ఉంది. ఈనేపథ్యంలో రష్యా నుంచి చమురును కొనే దేశాలపై 500 శాతం సుంకాలను విధించే ప్రతిపాదనతో కూడిన 'యూఎస్ సాంక్షనింగ్ రష్యా చట్టం 2025'ను జనవరి 8న ప్రెసిడెంట్ ట్రంప్ ఆమోదించారు. ఈనేపథ్యంలో రాజస్థాన్‌లోని జైపూర్ నగరం వేదికగా 'భారత్ ఉద్యోగ్ వ్యాపార్ మండల్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వాణిజ్య, పరిశ్రమల సదస్సు (ఎన్‌సీటీఐ) ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

**ఎన్‌సీటీఐ సదస్సులో వ్యాపార వర్గాలు చర్చించే అంశాలివీ**

వోకల్ ఫర్ లోకల్, దేశీయ ఉత్పత్తులు, వాణిజ్యం, పర్యాటక రంగంపై చర్చ – దేశంలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం – గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి పనులను ప్రోత్సహించడం, ఆర్థిక మద్దతు అందించడం – చిన్న, మధ్య తరహా సంస్థలకు స్థిరమైన మార్కెట్ లభించేలా ఏర్పాట్లు–ఈ-కామర్స్ మార్కెట్‌అబ్రశ్రీశ్రీతో పోటీపడేలా సంప్రదాయ వ్యాపారాలకు సాంకేతిక, డిజిటల్ చేదోడును అందించడం కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక,వాణిజ చట్టాలలో సవరణలకు రూపకల్పన

**కొన్ని దిద్దుబాటులతో అమెరికా సుంకాలను ఎదుర్కోవచ్చు :** 'అమెరికా 500 శాతం సుంకాలను ఎదుర్కొనే సత్తామన దేశానికి ఉంది. ఎందుకంటే మన దేశీయ మార్కెట్ చాలా పెద్దది. దేశ జనాభా చాలా ఎక్కువ. భారత ప్రజల కొనుగోలు శక్తి, తలసరి ఆదాయాలు తక్కువగానే ఉన్నా, జనాభా ఎక్కువగా ఉండటం మన అడ్వాంటేజీ. అమెరికా సుంకాలను మనం ధీటుగా ఎదుర్కోవాలంటే, భారత ప్రభుత్వం పారిశ్రామిక, వాణిజ్య చట్టాలలో కొన్ని సంస్కరణలు చేయాల్సి ఉంటుంది. ఈ-కామర్స్ మార్కెట్‌అబ్రశ్రీశ్రీతో పోటీపడేలా సంప్రదాయ వ్యాపారాలకు సాంకేతిక, డిజిటల్ చేదోడును అందించాలి. చిన్న, మధ్య తరహా సంస్థలకు స్థిరమైన మార్కెట్ లభించేలా ఏర్పాట్లు చేయాలి. మనదేశంలో గ్రామాలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి పనులు చేసుకునే వారిని ప్రోత్సహించాలి. తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఫలితంగా అక్కడి ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. పర్యవసానంగా గ్రామీణ ప్రాంతాల్లో వస్తు, ఉత్పత్తుల విక్రయాలు పెరుగుతాయి' అని భారత్ ఉద్యోగ్ వ్యాపార్ మండల్ జాతీయ అధ్యక్షుడు బాబులాల్ గుప్తా పేర్కొన్నారు.

**చట్టాలకు సవరణలను ప్రతిపాదిస్తాం:** 'మన దేశ ఆర్థిక వృద్ధి కోసం సంస్కృతి, వారసత్వం, వాణిజ్యాన్ని సమన్వయం చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జానపద సంస్కృతి, హస్తకళలు, పర్యాటక ప్రదేశాల ద్వారా ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాలి. జీఎస్టీ, వినియోగదారుల వ్యవహారాల సమస్యలతో పాటు మార్కెట్ రుసుములపై ??జాతీయ విధానాన్ని రూపొందించాలి. పరిశ్రమ, వాణిజ్య విధానాలతో ముడిపడిన వివిధ అంశాలను చర్చించడానికి భారత్ ఉద్యోగ్ వ్యాపార్ మండల్ ఆధ్వర్యంలో ఈ రెండు రోజుల సమావేశాన్ని నిర్వహించాం. ఈ సమావేశంలో మేం చర్చించే అంశాల ప్రాతిపదికన, పలు కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పారిశ్రామిక చట్టాలకు మేం సవరణలను ప్రతిపాదిస్తాం. వాటిని ప్రభుత్వానికి అందిస్తాం' అని భారత్ ఉద్యోగ్ వ్యాపార్ మండల్ జాతీయ అధ్యక్షుడు బాబులాల్ గుప్తా తెలిపారు.

**భారత్, అమెరికా సంబంధాలు పట్టాలు తప్పాయ్:** 'భారత్, అమెరికా సంబంధాలు పట్టాలు తప్పినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య పరిస్థితులు సరిగ్గా లేవని స్పష్టంగా తెలుస్తోంది. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయిన కొత్తలో భారత్, అమెరికా సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని అందరూ అనుకున్నారు. కానీ అనూహ్యంగా ట్రంప్ భారత్ వ్యతిరేక వైఖరిని తీసుకున్నారు. ఇలా ఎందుకు జరిగిందో అర్థం కావట్లేదు. ప్రస్తుతానికి ఇరుదేశాలలో పరస్పర విశ్వాస లేమి కనిపిస్తోంది' అని అమెరికాలోని వాషింగ్టన్‌లో ఉన్న జాన్స్ హాప్కిన్స్ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో ప్రాక్టీస్ ప్రొఫెసర్‌గా వ్యవహరిస్తున్న జోషువా టి వైట్ విశ్లేషించారు.

**ఆశలన్నీ ఆవిరి, అంచనాలన్నీ తారుమారు:** 'ప్రెసిడెంట్ ట్రంప్‌అబ్రశ్రీశ్రీపై భారత్ పెట్టుకున్న ఆశలన్నీ ఆవిరయ్యాయి. అంచనాలన్నీ తారుమారు అయ్యాయి. భారత్‌కు అమెరికా నుంచి పెట్టుబడుల ప్రవాహం తగ్గింది. అమెరికా మార్కెట్లో భారత ఎగుమతుల పోటీతత్వం తగ్గింది. వస్త్రాలు, ఔషధాలు, ఇంజినీరింగ్ వస్తువులు, ఆభరణాల తయారీతో ముడిపడిన భారతీయ పరిశ్రమలపై దీని ప్రతికూల ప్రభావం పడింది. ఫలితంగా దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందాలు ఆగిపోయాయి. పెట్టుబడిదారుల విశ్వాసానికి విఘాతం కలిగింది. వెరసి భారతదేశానికి ఆర్థికపరమైన చిక్కులు ఏర్పడ్డాయి' అని దక్షిణాసియా వ్యవహారాల నిపుణుడైన మాజీ వైట్ హౌస్ అధికారి ఒకరు పేర్కొన్నారు.






# మదురోకు సాయం చేయొద్దు

● న్యాయవిచారణపై ఖర్చు చేస్తే ఖబడ్దార్ ● వెనెజువెలా చమురు ఆదాయంపై ట్రంప్ కీలక ఆదేశం
● చమురుపై అమెరికా ప్రభుత్వంతోనే ఒప్పందాలు చేసుకోండి ● - అమెరికా ఇంధన కంపెనీలకు ట్రంప్ సూచన

వాషింగ్టన్ : వెనెజువెలా ముడి చమురుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలకమైన కార్యనిర్వాహక ఆదేశాన్ని జారీ చేశారు. ఆ దేశానికి ముడి చమురు ద్వారా వచ్చే రాబడిని మదురో దంపతులకు సంబంధించిన కోర్టు కేసుల్లో వినియోగించకుండా రక్షణ కల్పించడమే ఈ ఆదేశం ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. ఒకవేళ వెనెజువెలా ఆర్జించే చమురు ఆదాయాన్ని మదురోకు న్యాయ సహాయం చేయడానికి వెచ్చిస్తే, ఆ దేశంలో ఆర్థిక, రాజకీయ సుస్థిరతకు అమెరికా చేస్తున్న ప్రయత్నాలకు విఘాతం కలుగుతుందని ఆదేశంలో పేర్కొన్నారు.

**ఆ సమావేశం జరిగిన 24 గంటల్లోనే 'ఆర్డర్' :** గత శుక్రవారం అమెరికాలోని దిగ్గజ ఇంధన రంగ కంపెనీల సీఈఓలతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమావేశమయ్యారు. వెనెజువెలా చమురు మార్కెట్‌లోని అవకాశాలు, అక్కడ అమెరికా కంపెనీలు పెట్టుబడులు పెట్టడంపై చర్చించారు. ఈసందర్భంగా ఎగ్జాన్ మొబిల్ కంపెనీ సీఈఓ డారెన్ వుడ్స్ కీలక సూచన చేశారు. ప్రస్తుతం వెనెజువెలా అమలుచేస్తున్న వాణిజ్య విధానాలు, దానితో ముడిపడిన కార్యాచరణ వ్యవస్థలు చాలా సంక్లిష్టంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో అక్కడ పెట్టుబడులు పెట్టడం కష్టమని స్పష్టం చేశారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ, వెనెజువెలా చమురుకు సంబంధించి ఆ దేశ ప్రభుత్వంతో కాకుండా నేరుగా అమెరికా ప్రభుత్వంతోనే ఒప్పందాలను కుదుర్చుకోవాలన్నారు. తద్వారా నిర్భయంగా వెనెజువెలా చమురుతో వ్యాపారాన్ని చేయాలని అమెరికా కంపెనీలను ఆయన కోరారు. వెనెజువెలాలోని ముడి చమురు రంగ మౌలిక సదుపాయాలను పునర్నిర్మించడానికి భారీ పెట్టుబడులు పెట్టాలని వాటికి పిలుపునిచ్చారు. ఇకపై వెనెజువెలా నుంచి ప్రపంచ దేశాలకు జరిగే ముడి చమురు సప్లైలను కూడా అమెరికాయే నియంత్రిస్తుందని తెలిపారు. ఈ సమావేశం జరిగిన 24 గంటల్లోనే వెనెజువెలా దేశ ముడి చమురు ఆదాయాల వినియోగంపై పరిమితులను విధిస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఇచ్చారు. ఆ ఆదాయంతో మాజీ వెనెజువెలా ప్రెసిడెంట్ మదురోకు న్యాయం సహాయం లభించరాదని తేల్చిచెప్పారు. తద్వారా వెనెజువెలాకు మాజీ ప్రెసిడెంట్ మదురో వెంటనే తిరిగి రాడు అనే గ్యారంటీని అమెరికా ఇంధన రంగ కంపెనీలు ట్రంప్ నుంచి పొందాయి.

**ఆర్డర్‌లోని ఒక్క వాక్యంతో ఫుల్ క్లారిటీబీ** మొత్తం మీద ఆర్థికంగా, వాణిజ్యపరంగా వెనెజువెలాను ఏలాలి అనే స్కెచ్‌తో అమెరికా సర్కారు సమాయత్తం అవుతోంది. ట్రంప్ తాజా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లోని ఒక్క వాక్యంతో ఈవిషయం తేటతెల్లం అవుతోంది. "వెనెజువెలా చమురుతో వచ్చే ఆదాయం కచ్చితంగా ఆ దేశానిదే. అమెరికా నిర్వహణలో ఉండే ఆ ఆదాయాన్ని వెనెజువెలా ప్రభుత్వ అవసరాలు, దౌత్య అవసరాలకు వినియోగించొచ్చు. ప్రైవేటు అవసరాలకు వాడకూడదు" అని ఆర్డర్‌లో స్పష్టంగా ప్రస్తావించారు. ఇందులో ప్రైవేటు అవసరాలు అంటే మాజీ ప్రెసిడెంట్ మదురో దంపతులు అమెరికాలో ఎదుర్కొంటున్న కోర్టు కేసులు. వాటి కోసం వెనెజువెలా చమురు ఆదాయాన్ని వెచ్చించరన్న మాట. అమెరికా జాతీయ అత్యవసరాల చట్టం, అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద ఈ ఆర్డర్‌ను ట్రంప్ జారీ చేశారు. ఒకవేళ వెనెజువెలా చమురు ఆదాయ వనరుల నుంచి మదురోకు న్యాయ సహాయం లభిస్తే, అది అమెరికాకు అసాధారణ ముప్పుగా పరిణమిస్తుందన్నారు.

**వెనెజువెలా ప్రజలంటే చాలా ఇష్టం బీ** "వెనెజువెలా ప్రజలంటే నాకు చాలా ఇష్టం. ఆ దేశ ప్రజలను సంపన్నులుగా చేయడానికి, సేఫ్‌గా మార్చడానికి ఇప్పటికే నేను కసరత్తును మొదలుపెట్టాను. అమెరికా సైనిక ఆపరేషన్‌ను సక్సెస్ చేయడంలో కీలక పాత్ర పోషించిన వెనెజువెలా ప్రజలందరికీ నా ధన్యవాదాలు" అంటూ తాజాగా తన సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు.

# ప్రపంచమంతా అనిశ్చితి ఉన్నా భారత్‌లో మాత్రం స్థిరత్వం





● ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ● మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా భారత్ పయనం ● అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ తో అదుపులో ద్రవ్యోల్బణం ● అత్యధికంగా వ్యాక్సిన్లు ఉత్పత్తి చేస్తున్న దేశం మనదే ● వైబ్రెంట్? గుజరాత్? ప్రాంతీయ సదస్సును ప్రారంభించిన మోడీ

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్న సమయంలో భారత్? రాజకీయ స్థిరత్వం, సుస్థిరతతో ఉందన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని అన్నారు. త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తుందని వెల్లడించారు. ప్రస్తుత సమయంలో మౌలిక సదుపాయాలతో పాటు, పరిశ్రమలకు సిద్ధంగా ఉన్న కార్మిక శక్తి అత్యంత అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆదివారం గుజరాత్? కచ్?లో ఏర్పాటు చేసిన వైబ్రెంట్? గుజరాత్? ప్రాంతీయ సదస్సును ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు.

"ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు భారత్? వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పుడు ఉన్న డేటా ప్రకారం భారత ప్రగతిపై ప్రపంచ వ్యాప్తంగా ఆశలు పెట్టుకున్నాయని స్పష్టమవుతోంది. భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. ద్రవ్యోల్బణం అదుపులో ఉంది. వ్యవసాయ ఉత్పత్తులు కొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. పాల ఉత్పత్తిలో మనం ప్రథమ స్థానంలో ఉన్నాం. జనరిక్? మందుల ఉత్పత్తిలో నంబర్? వన్?గా ఉన్నాం. ప్రపంచంలోనే అత్యధికంగా వ్యాక్సిన్లు ఉత్పత్తి చేస్తున్న దేశం భారత్?. గత 11 ఏళ్లుగా భారత వృద్ధి గణాంకాలు ప్రకారం ప్రపంచంలోనే అతిపెద్ద మొబైల్ డేటా వినియోగదారు భారత్. మన యూపీఐ ప్రపంచంలోనే రియల్ టైమ్? డిజిటల్? లావాదేవీల్లో మొదటిగా రికార్డ్ సాధించింది. ఇప్పుడు ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్? ఉత్పత్తిదారుగా భారత్? నిలిచింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్? వ్యవస్థగా భారత్?, మూడో అతిపెద్ద పౌరవిమానయాన మార్కెట్?గా ఉంది."ప్రధానమంత్రి --నరేంద్ర మోదీ అన్నారు

"అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు భారత్? వేగంగా అడుగులు వేస్తోంది. ఈ లక్ష్యాన్ని అందుకోవడంలో సంస్కరణలే కీలక పాత్ర పోషిస్తాయి. అంతర్జాతీయ నిపుణులు, సంస్థలు భారత్? ప్రగతి పథంలో పయనిస్తోందని చెబుతున్నారు. భారత్?ను ఐఎంఎఫ్? ప్రపంచ వృద్ధికి ఇంజిన్?గా అభివర్ణించింది. భారత రేటింగ్స్?ను 18 ఏళ్ల తర్వాత ఎస్? అండ్ పీ సవరించింది. ఫిచ్? రేటింగ్స్ కూడా భారత ఆర్థిక వ్యవస్థ స్థిరత్వాన్ని అభినందించింది. మౌలిక సదుపాయాలతో పాటు కార్మిక శక్తి కూడా అవసరం ఉంది." అని ప్రధానమంత్రి మోదీ అన్నారు.



# శబరిమలలో మకరజ్యోతి దర్శనంకు సర్వం సిద్ధం

● జనవరి 14వ తేదీ మధ్యాహ్నం 3.13 గంటలకు మకరజ్యోతి

శబరిమల: శబరిమల మకరజ్యోతి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివెళుతుంటారు. ఈ ఏడాది మకరవిళక్కు.. జనవరి 14న నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం మకర సంక్రాంతి రోజున శబరిమల కొండలకు ఎదురుగా ఉన్న పొన్నాంబలమేడుపై మకరజ్యోతిని వెలిగిస్తారు. ఆ రోజు మధ్యాహ్నం 3.13 గంటలకు దివ్య జ్యోతి దర్శనమిస్తుంది. ఈ అద్భుతమైన ఘట్టాన్ని వీక్షించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు మాలధారణ, ఇరుముడితో శబరిమలకు చేరకుంటారు.

జ్యోతి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని శబరిమల దేవస్వం బోర్డు కఠిన నిబంధనలను అమలు చేస్తోంది. భక్తులు ఇబ్బంది పడకుండా ముందస్తుగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కల్పించారు. ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న వారికి మాత్రమే దర్శనాలు కల్పిస్తున్నారు. భక్తుల భద్రత కోసం శబరిమల మార్గాల్లో, సన్నిధానం వద్ద అదనపు పోలీసు బలగాలను, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశారు. : **మకరజ్యోతి అంటే** శబరిమల ఆలయానికి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న పొన్నాంబలమేడులో కనిపించే దివ్య జ్యోతిని మకరజ్యోతి లేదా మకర విళక్కు అని పిలుస్తారు. మకరజ్యోతిని ఆ రోజు సాయంత్రం మూడుసార్లు దర్శనమిస్తుంది. భక్తులు దీనిని దైవ దర్శనంగా భావిస్తారు. పవిత్రమైన జ్వాల దర్శనం చేసుకుంటే మనశ్శాంతి, భక్తిభావం బలపడుతుందని భక్తులు నమ్ముతారు.

**శబరిమల తీర్థయాత్ర ముగింపు :**
మకరజ్యోతి దర్శనం శబరిమల తీర్థయాత్ర ముగింపును సూచిస్తుంది. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు జ్యోతి దర్శనానికి వస్తుంటారు. మకర సంక్రాంతి నాడు జరిపే ఈ వేడుక సూర్యుని ఉత్తర దిశగా ప్రయాణాన్ని సూచిస్తుంది.

**ట్రాఫిక్ ఆంక్షలు** మకరజ్యోతి దర్శనాని : పెద్ద సంఖ్య భక్తులు వస్తుండడంతో.. కాలినడక మార్గాల్లో రద్దీ పెరుగుతోంది. దీంతో కేరళ ప్రభుత్వం పలు ఆంక్షలు విధించింది. నీలక్కల్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలను ఉపయోగించుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక బస్సుల ద్వారా పంబా వరకు ప్రయాణించాలని సూచించారు. భక్తులు ప్రయాణ ప్రణాళికలను సరిచేసుకుని పోలీసుల సూచనలను పాటించాలన్నారు. ట్రాఫిక్ ఆంక్షలతో పాటు భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేసినట్లు కేరళ పోలీసులు పేర్కొన్నారు.



# కుర్చీ కోసం కుమ్ములాట లేదు- అదంతా మీ సృష్టే

● కాంగ్రెస్‌లో సీఎం సీటు వార్ అంటూ బీజేపీ ప్రచారం ● - సంక్రాంతి తర్వాత అసలు సినిమా ఉందన్న కమలనాథులు
-● ఇదంతా ఉత్తుత్తిదేనని కొట్టిపారేసిన కర్ణాటక సీఎం సిద్దరామయ్య

బెంగళూరు : కర్ణాటక కాంగ్రెస్?లో ముఖ్యమంత్రి పీఠం కోసం మళ్లీ వివాదం ప్రారంభం కానుందన్న వార్తలను సీఎం సిద్ధరామయ్య ఖండించారు. "రాష్ట్రంలో సీఎం కుర్చీ కోసం ఎలాంటి గొడవ లేదని, ఇదంతా కేవలం మీడియా సృష్టి మాత్రమేనన్నారు. అనవసరమైన ప్రశ్నలతో గందరగోళం సృష్టించకండని మీడియాపై సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మంగళూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సంక్రాంతి తర్వాత కాంగ్రెస్‌లో అసలు సిసలైన కుర్చీ పోరు మొదలవుతుందని బీజేపీ సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. తన ప్రభుత్వానికి, పదవికి ఎలాంటి ఢోకా లేదని, ఐదేళ్లు తామే సుస్థిర పాలన అందిస్తామని ఆయన పరోక్షంగా స్పష్టం చేశారు.

**అసలు గొడవ ఎందుకు వచ్చింది? :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా రెండున్నరేళ్లు పూర్తైన క్రమంలో సీఎం మార్పు ఉంటుందన్న ప్రచారం జోరందుకుంది. గత నవంబర్ 20తో ప్రభుత్వం ఐదేళ్ల కాలపరిమితిలో రెండున్నరేళ్లు దాటింది. 2023లో ప్రభుత్వ ఏర్పాటు సమయంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య అధికార పంపిణీ ఒప్పందం జరిగిందన్న ఊహాగానాలు ఉన్నాయి. దీని ప్రకారం, సగం కాలం సిద్ధూ, మిగతా సగం డీకే సీఎంగా ఉంటారని టాక్. ఇప్పుడు ఆ సమయం దాటడంతో బీజేపీ దీనిని రాజకీయ అస్త్రంగా వాడుకుంటోంది. "సంక్రాంతి తర్వాత చూడండి, కాంగ్రెస్ కుర్చీలాట మొదలవుతుంది" అని బీజేపీ నేతలు, సోషల్ మీడియా ప్రచారం చేస్తున్నాయి. దీనిపైనే సిద్ధరామయ్య సీరియస్‌గా స్పందించారు. "అసలు గొడవ ఎక్కడుంది? మీరే (మీడియా) సృష్టిస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**విద్వేష ప్రసంగాల బిల్లుపై రచ్చ** ఈ సందర్భంగా గవర్నర్ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్న 'ద్వేషపూరిత ప్రసంగాల నిరోధక బిల్లు' గురించి కూడా సీఎం మాట్లాడారు. ఈ బిల్లును ఆమోదించవద్దని గవర్నర్ థవర్‌చంద్ గహ్లోత్?ను కోరింది బీజేపీ. దీనిపై సీఎం స్పందిస్తూ, "ఈ బిల్లును చట్టసభలు ఆమోదించాయి. గవర్నర్ దీన్ని తిరస్కరించలేదు, వెనక్కి పంపలేదు, అలాగని ఆమోదమూ తెలపలేదు. ఆయన ఎప్పుడు పిలిస్తే అప్పుడు రాజ్ భవన్‌కు వెళ్తాను. బిల్లు ఆవశ్యకత గురించి గవర్నర్‌కు స్వయంగా వివరిస్తాను" అని చెప్పారు. ద్వేషపూరిత ప్రసంగాలు, నేరాలకు పాల్పడితే రూ.50 వేల జరిమానాతో పాటు ఏడాది నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించేలా ఈ బిల్లులో కఠిన నిబంధనలు ఉన్నాయి.

**బళ్లారి పాదయాత్ర, బీజేపీ డ్రామా?** బళ్లారిలో ఇటీవల జరిగిన ఘర్షణల నేపథ్యంలో బీజేపీ 'బళ్లారి టు బెంగళూరు' పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించింది. దీనిపై స్పందించిన సీఎం, "వాళ్లను యాత్ర చేసుకోనివ్వండి. వద్దని ఎవరు చెప్పారు?" అంటూ సిద్ధరామయ్య ఎద్దేవా చేశారు. "గతంలో మేం (కాంగ్రెస్) పాదయాత్ర చేసింది ఒక నిర్దిష్ట కారణం కోసం. అప్పట్లో బళ్లారిని గాలి జనార్దన్ రెడ్డి సోదరులు అక్రమ మైనింగ్‌తో రిపబ్లిక్ ఆఫ్ బళ్లారిగా మార్చేశారని లోకాయుక్త నివేదిక ఇచ్చింది. అసెంబ్లీలో నేను మాట్లాడితే అప్పటి సీఎం యడియూరప్ప, రెడ్డి సోదరులు అడ్డుకున్నారు. అందుకే నేను పాదయాత్ర చేసి వారి అక్రమాలను బయటపెట్టాను. అది 2013లో మా గెలుపునకు పునాది వేసింది. కానీ ఇప్పుడు బీజేపీ చేస్తోంది కేవలం రాజకీయ లబ్ధి కోసమే" అని విమర్శించారు.



**అసలు బళ్లారిలో ఏం జరిగింది?** జనవరి 1న బళ్లారిలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి వర్గీయులు గాలి జనార్దన్ రెడ్డి ఇంటి ముందు వాల్మీకి విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన బ్యానర్ కట్టారు. దీన్ని బీజేపీ ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి వర్గీయులు తొలగించడంతో గొడవ మొదలైంది. ఇది రాళ్ల దాడికి, కాల్పులకు దారితీసింది. ఈ ఘటనలో ఒక కాంగ్రెస్ కార్యకర్త మరణించాడు. "వాల్మీకి విగ్రహం బ్యానర్ తీసేయాల్సిన అవసరం ఏముంది? అదే రెచ్చగొట్టే చర్య. బళ్లారిలో పట్టు కోల్పోయామని జనార్దన్ రెడ్డి, శ్రీరాములు అసూయతో రగిలిపోతున్నారు. అందుకే ఇలాంటి గొడవలు సృష్టిస్తున్నారు" అని సిద్ధరామయ్య ఆరోపించారు.




# ప్రపంచ చమురు నిధి వెనిజులా

● అపారమైన నిల్వలు ఉన్నా తప్పని సవాళ్లు ● అత్యధిక, ఆంక్షలు, మౌలిక సదుపాయాల కొరత
● పరిస్థితుల కారణంగా పడిపోతున్న చమురు ఉత్పత్తి

వెనుజులా: ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు ఉన్న దేశంగా వెనిజులాకు రికార్డు ఉంది. అయినా కూడా ఆ దేశం ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. యూఎస్ వల్ల వెనిజులా చమురు నిల్వలు అలాగే ఉండిపోయాయి. చమురు ఉత్పత్తి కూడా నిలిచిపోయింది. ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలవాల్సిన చమురు ఉన్నా, రాజకీయ, వాణిజ్య ఆంక్షల వల్ల ఆ దేశం ఇబ్బందుల్లో పడింది.వెనిజులా వద్ద సుమారు 303 బిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. ప్రపంచం మొత్తం నిల్వలతో పోల్చితే 17 శాతానికి సమానం.

**భారీగా తగ్గిన ఉత్పత్తి :** ఒకప్పుడు మిలియన్ల కొద్దీ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేసిన వెనిజులా, నేడు అందులో కొంత భాగాన్ని మాత్రమే ఉత్పత్తి చేస్తోంది. దీనికి ప్రధాన కారణాలు మౌలిక సదుపాయాల కొరత, పరిపాలనా లోపాలు, నిర్వహణ లోపాలు, అంతర్జాతీయ ఆంక్షలు అని తెలుస్తోంది.

**అమెరికా జోక్యం బీ** చమురు సరఫరాపై పట్టు సాధించేందుకు, చైనా వంటి ప్రత్యర్థులను అడ్డుకునేందుకు, తమ ఇంధన భద్రతను బలోపేతం చేసుకునేందుకు అమెరికా ఈ ప్రాంతంలో తన ప్రభావాన్ని చూపుతోంది. అమెరికా విధిస్తున్న ఆంక్షల వల్ల చమురు వాణిజ్య మార్గాలు మారిపోయి, చైనా వంటి దేశాలు ప్రధాన కొనుగోలుదారులుగా తెరపైకి వచ్చాయి. తన పవర్‌ని బలోపేతం చేసుకోవడానికి, లాటిన్ అమెరికాలో తన ప్రభావాన్ని నిలబెట్టుకోవడానికి అమెరికా కూడా ఈ సరఫరాపై పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తోంది.

**ప్రపంచ దేశాల చమురు నిల్వలు (బిలియన్‌బ్యారెళ్లలో):** ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల వద్ద ఉన్న చమురు నిల్వల వివరాలు కింది విధంగా ఉన్నాయి

**దేశం - చమురు నిల్వలు (బిలియన్‌బ్యారెల్స్)**

| | | |
|---|---|---|
| వెనిజులా - 303 | నైజీరియా - 37 | నార్వే - 5.4 |
| సౌదీ అరేబియా - 267 | కజకిస్తాన్ - 30 | ఈజిప్ట్ - 3.3 |
| ఇరాన్ - 209 | చైనా - 28 | అర్జెంటీనా - 3 |
| కెనడా - 163 | ఖతర్ - 25 | మలేషియా - 2.7 |
| ఇరాక్, -145 | బ్రెజిల్ - 15.9 | కొలంబియా - 2 |
| యూఏఈ - 113 | అల్జీరియా - 12.2 | ఆస్ట్రేలియా - 1.8 |
| కువైట్ - 102 | ఈక్వెడార్ - 8.3 | యూకే - 1.5 |
| రష్యా - 80 | అంగోలా - 8 | బ్రూనై - 1.1 |
| లిబియా - 48.4 | అజెర్బైజన్ - 7 | డెన్మార్క్ - 0.4 |
| యూఎస్ - 45 | మెక్సికో - 5.8 | |

# ధమరుకం మోగించిన మోదీ

సోమనాథ్ శౌర్య యాత్రలో ప్రధాని- శివయ్యకు ప్రత్యేక పూజలు
సోమ్‌నాథ్ ఆలయ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వారికి గౌరవ సూచకంగా యాత్ర



సోమనాథ్ : గుజరాత్‌లోని సోమ్‌నాథ్‌లో స్వాభిమాన్ పర్వ్‌లో భాగంగా నిర్వహించిన శౌర్య యాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పూలతో అలంకరించిన వాహనంలో యాత్రలో పాల్గొన్న ఆయన, మధ్యలో ధమరుకం మోగించారు. ఇందులో ప్రధాని మోదీతో పాటు గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, ఉప ముఖ్యమంత్రి హర్ష్ సింఘ్వీ పాల్గొన్నారు. యాత్ర తర్వాత సోమ్‌నాథ్ ఆలయానికి చేరుకున్న ప్రధాని మోదీ శివునికి ప్రత్యేక పూజలు చేశారు.వలసవాదుల దాడుల నుంచి సోమ్‌నాథ్ ఆలయ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వారికి గౌరవ సూచకంగా ఈ యాత్రను చేపట్టారు. శౌర్యం, త్యాగానికి ప్రతీకగా 108 అశ్వాలతో ఊరేగింపు నిర్వహించారు. దాదాపు కిలోమీటరు మేర సాగిన ఈ యాత్రలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనగా, హరహర మహాదేవ్ నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది.

**3వేల డ్రోన్లతో షో బీ** అంతకుముందు గుజరాత్‌లో మూడు రోజుల పర్యటన భాగంగా శనివారం ప్రధాని నరేంద్ర మోదీ సోమనాథ్ చేరుకున్నారు. సోమనాథ్‌లోని మహాదేవుడి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌వద్ద ప్రధానికి ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తదితరులు మోదీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం శనివారం సాయంత్రం 'ఓంకార్ మంత్ర' సామూహిక ఆలాపనలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. 3,000 డ్రోన్లతో నిర్వహించిన షోను ఆయన తిలకించారు. ఇందులో ఆలయ చారిత్రక ఘట్టాలను అద్భుతంగా ఆవిష్కరించారు. "మన సాంస్కృతిక వారసత్వ ధైర్యసాహసాలకు ప్రతీక అయిన సోమనాథ్‌లో స్వాభిమాన్ పర్వ్ సందర్భంగా ఉండటాన్ని ఆశీర్వచనంగా భావిస్తున్నా. 1026లో సోమనాథ్‌పై దాడి జరిగి వెయ్యేళ్లు అయిన ఈ సందర్భాన్ని దేశమంతా కలిసి స్మరించుకుంటోంది. ఇక్కడి ప్రజల స్వాగతానికి కృతజ్ఞతలు" అని ఎక్స్‌లో మోదీ పేర్కొన్నారు.

# ట్రంప్ హింట్‌తో ఇజ్రాయెల్ హైఅలర్ట్..

సమావేశమైన ఇరాన్ పార్లమెంట్



ఇరాన్: ఇరాన్ లో కొన్ని రోజులుగా జరుగుతోన్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు చేసిన పోస్టుపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. తమపై అమెరికా దాడి చేస్తే.. ఆ దేశంతో పాటు ఇజ్రాయెల్ తమ లక్ష్యాలుగా మారతాయని హెచ్చరించింది. ఈ పరిణామాల వేళ ఇజ్రాయెల్ ప్రభుత్వం అత్యంత అప్రమత్తతతో వ్యవహరిస్తోంది.

ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ దారుణంగా పడిపోవడం, జీవన వ్యయాలు పెరగడం వంటి సమస్యలతో డిసెంబర్ 28 నుంచి ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారు. ఇంటర్నెట్ సేవలపై నిషేధం కొనసాగుతోంది. ఈ క్రమంలో ట్రంప్.. "ఇంతకుముందు ఎన్నడూ లేనివిధంగా ఇరాన్ స్వేచ్ఛ కోసం ఎదురుచూస్తోంది. వారికి సహాయం చేయడానికి అమెరికా సిద్ధంగా ఉంది" అని నిరసనకారులకు మద్దతుగా పోస్టు పెట్టి కలకలం రేపారు. తాజా పరిణామాల వేళ ఇరాన్ పార్లమెంట్ సమావేశమైంది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులపై చట్టసభ సభ్యులు చర్చించారు. ఈ క్రమంలోనే ఇరాన్ పార్లమెంట్ స్పీకర్.. అమెరికా, ఇజ్రాయెల్‌కు హెచ్చరికలు చేశారు. సభలో పలువురు సభ్యులు అమెరికాకు వ్యతిరేకంగా, తమ సుప్రీం లీడర్ ఖమేనీకి అనుకూలంగా నినాదాలు చేశారు.మరోవైపు ట్రంప్ పోస్టు నేపథ్యంలో.. ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. ఇరాన్ మద్దతు ఉన్న హమాస్ మిలిటెంట్లు 2023లో ఈ దేశంపై దాడులకు తెగబడ్డారు. అలాగే మరో గ్రూప్ హెజ్‌బొల్లాతోనూ పోరాడిన సంగతి తెలిసిందే.

# ఫోన్, ఇంటర్నెట్ వాడను

భద్రతా సలహాదారుఅజిత్ ధోబాల్..



న్యూఢిల్లీ : భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ ఫోన్, ఇంటర్నెట్ వాడరట. తన రోజువారీ కార్యకలాపాల్లో వాటికి చోటివ్వరట. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు."నేను ఇంటర్నెట్ ఉపయోగించననే మాట నిజమే. ఫోన్ కూడా వాడను. కుటుంబ సభ్యులు, ఇతర దేశాల్లోని ప్రజలతో మాట్లాడేందుకు కొన్ని సందర్భాల్లో మాత్రమే ఉపయోగిస్తాను. అది కూడా అవసరం అనుకుంటేనే. అవి రెండూ లేకుండా విధులు నిర్వర్తించేలా ప్లాన్ చేసుకుంటాను. కమ్యూనికేషన్‌కు చాలా మార్గాలు ఉన్నాయి. అందులో ప్రజలకు తెలియనివి ఎన్నో ఉన్నాయి. వాటిని కూడా పరిచయం చేయాలి" అని ధోబాల్ సూచించారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

**ఈ అలవాటును విడిచిపెట్టొద్దు :** 1945లో ఉత్తరాఖండ్‌లో జన్మించిన ధోబాల్.. 1968లో ఐపీఎస్‌లో చేరారు. విధుల్లో చూపిన ధైర్యసాహసాలకుగానూ కీర్తిచక్ర అందుకున్నారు. ఆ అవార్డు అందుకున్న పిన్నవయస్కుడైన పోలీసు ఆఫీసర్ ఆయనే కావడం విశేషం. మిజోరం, పంజాబ్, ఈశాన్య ప్రాంతాల్లో చోటుచేసుకున్న తిరుగుబాటు వ్యతిరేక ఆపరేషన్లలో కీలకంగా వ్యవహరించారు. కేరళ క్యాడర్‌కు చెందిన ఆయన నిఘా, అంతర్గత భద్రతా విభాగాల్లో ఎక్కువకాలం పనిచేశారు. జాతీయ భద్రతా నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. వాటిల్లో 2016 సర్జికల్ స్ట్రైక్స్, 2019 బాలాకోట్ స్ట్రైక్స్ ఉన్నాయి.

## ఏపీ మీదుగా కొత్తగా మూడు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు




న్యూఢిల్లీ : ఏపీ ప్రజలకు రైల్వేశాఖ భారీ గుడ్‌న్యూస్ అందించింది. సంక్రాంతి సందర్భంగా ప్రయాణికులకు భారీ గిఫ్ట్ ప్రకటించింది. కొత్తగా మరో మూడు రైళ్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానుంది. త్వరలోనే తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న క్రమంలో కేంద్రం ప్రభుత్వం ఆ రాష్ట్రానికి ఉపయోగపడేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది.అందులో భాగంగా తమిళనాడు నుంచి కొత్తగా మూడు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కేటాయించింది. ఈ మూడు రైళ్లు తమిళనాడు నుంచి బయల్దేరి ఏపీ మీదుగా పశ్చిమబెంగాల్ వరకు వెళతాయి. దీంతో ఏపీలోని ప్రజలకు లాభం జరగనుంది. ఈ మూడు ఎక్స్‌ప్రెస్ రైళ్ల షెడ్యూల్స్‌తో పాటు ఏయే ప్రాంతాల మీదుగా వెళతాయి.

**ఏపీ ప్రజలకు పండగే :** తిరుచిరాపల్లి నుంచి పశ్చిమబెంగాల్‌లోని న్యూ జల పాయ్ వరకు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను నడపనున్నారు. ఈ రైలు చిదంబరం, తాంబరం, చెన్నై ఎగ్మోర్, చెంగల్పట్టు, విల్లుపురం, కడలూరు, మైలాడుథురై, కుంభకోణం, తంజావూరు, విజయవాడ, విశాఖపట్నం, భువనేశ్వర్, ఖరగ్‌పూర్ స్టేషన్ల మీదుగా ప్రయాణించనుంది. ఇక రెండో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ తాంబరం-సంత్రాగచ్చి మధ్య సర్వీసులు అందించనుంది. ఈ రైలు చెన్నై ఎగ్మోర్, విజయవాడ, ఖరగ్‌పూర్, భువనేశ్వర్ స్టేషన్లలో ఆగుతుంది. ఇక వీటిల్లో మూడో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు నాఅబశ్రీశ్రీగకోయిల్-న్యూ జలపాయ్ మధ్య నడుస్తోంది. ఈ రైలు దిండిగల్, మధురై, విరుధ్ నగర్, పళని, ఉడుమాల్ పేట, పొల్లాచ్చి, కోయంబత్తూర, తిరుప్పూర్, సేలం, ఈరోడ్ మీదుగా ప్రయాణించి విజయ వాడ, విశాఖపట్నం, భువనేశ్వర్, ఖరగ్ పూర్ మీదుగా ప్రయాణం సాగిస్తోంది.

**త్వరలో మోదీ చేతుల మీదుగా ప్రారంభం :** ఈ మూడు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను త్వరలో ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. దీని వల్ల తమిళనాడు, ఏపీ, పశ్చిమబెంగాల్ ప్రజలకు లాభం జరగనుంది. ఇప్పటికే సామాన్యుల కోసం దేశవ్యాప్తంగా అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది.




# విద్యకు పెద్ద పీట ఎక్కడ..?

- పేదలకు దూరమవుతున్న చదువు
- హాస్టళ్లలో సీట్లు దొరకక చదువు మానుకుంటున్న పేద విద్యార్థులు
- గ్రేటర్‌లో 15 ఎస్టీ కాలేజీ బాలికల, 10 ఎస్టీ కాలేజీ బాలుర హాస్టల్స్ మంజూరు చేయాలి
- విద్య, వసతులు, హాస్టళ్లపై సమీక్ష నిర్వహించాలి
- సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ప్రభుత్వ విద్య పేదలకు దూరమవుతున్న సంగతిని పాలకులు గ్రహించాలని, హాస్టళ్లలో సీట్లు దొరకక పేద విద్యార్థులు ఎంతో మంది చదువు మానుకుంటున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆవేధన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం సీఎం రేవంత్ రెడ్డికి ఆర్.కృష్ణయ్య బహిరంగ లేఖ రాశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో కాలేజీ కోర్సులు చదివే ఎస్టీ అమ్మాయిల, అబ్బాయిల హాస్టల్స్ 25 లోపుగా యున్నవి ఇవి ఏ మాత్రం సరిపోవు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇంజనీరింగ్, డిగ్రీ పీజీ పార్మసీ కాలేజీలు వేల సంఖ్యలో ఉన్న వి. ఎస్టీ అమ్మాయిలకు, అబ్బాయిలకు ఇవి ఏ మాత్రం సరిపోవడం లేదు. పైగా ఎస్సీ/ ఎస్టీల విద్యార్థులకు ప్రైవేట్ హాస్టల్స్ లో నెలకు 5వేల ఖర్చుపెట్టి చదివే ఆర్థిక స్తోమత లేదు. పైగా ఎస్సీ/ఎస్టీలకు అద్దె ఇల్లు కూడా ఇవ్వడం లేదు. పైగా అద్దె రూములు తీసుకొని చదవాలంటే ఆర్థిక, సామాజిక సమస్యలు ఎదుర్కోతున్నారు సామాజిక వివక్షతో సమాజం ఇంకా చిన్న చూపు చూస్తుంది. గిరిజన విద్యార్థులు ఇప్పుడిప్పుడే ఉన్నత విద్య చదవడానికి ముందుకు వస్తున్నారు. వారిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు.

విద్యార్థులు కొందరు హాస్టల్ సీట్లు దొరకక చదువు మానేస్తున్నారు. ఒక వైపు కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులను చదువుకోవడానికి అనేక పదకాలు ప్రకటిస్తుంది. కావున తమరు చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరించాలని కోరారు.

కాలేజీ కోర్సులు చదివే, ఎస్టీ అమ్మాయిలకు హైదరాబాద్ 5, రంగారెడ్డి 4, మేడ్చల్ 4 కాలేజ్ హాస్టల్స్ లో గ్రేటర్ హైదరాబాద్ పరిదిలో మంజూరు చేయాలి. ఎస్టీ అబ్బాయిలకు హైదరాబాద్ 5, రంగారెడ్డి 4, మేడ్చల్ కాలేజీ హాస్టల్ గ్రేటర్ హైదరాబాద్ పరిదిలో 5 హైదరాబాద్ : మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని కృష్ణయ్య తన లేఖలో పేర్కొన్నారు.

## వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- విద్యా, ఉద్యోగ, రాజకీయపరంగా వెనుకబడిన వడ్డెరలు
- ఎస్టీ జాబితాలో చేర్చాలని విద్యార్థి ఐకాసా చైర్మన్ వేముల రామకృష్ణ డిమాండ్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః విద్యా, ఉద్యోగ, రాజకీయ రాంగాల్లో వెనుకబడ్డ వడ్డెర సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ విద్యార్థి ఐకాసా ఛైర్మన్ వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం వడ్డే ఓబన్న 219 జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిపై పోరాటం చేసిన యోధుడు వడ్డే ఓబన్న అన్నారు. నరసింహారెడ్డి సైన్యానికి సైన్యాధిపతిగా వీరోచితమైన పోరాటం చేశారు. పండించే పంటపై శిస్తు అధికంగా వసూలు చేసే బ్రిటిష్ వాళ్లను తరిమికొట్టాలని ముందుండి పోరాటం చేసిన ధీరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమర శంకర్, కొమ్మర గణేష్, వేముల రమేష్, దండుల బాబు, కొమర బాబు, కుమ్మరి రవి, దనుగుల శ్రీనివాస్, దీపక్, జగదీష్, మహేష్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తలసాని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఫైర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి తలసాని చేసిన వ్యాఖ్యలనను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఖండించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. నోరు ఉందని ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే నాలుగు ముక్కలైందని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ముక్కలు చెక్కలు చేసిన విషయం తలసాని శ్రీనివాస్ యాదవ్ మర్చిపోయాడా అని ప్రశ్నించారు.పరిపాలనా సౌలభ్యం కోసమే జీహెచ్ఎంసీని ప్రభుత్వం మూడు కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసిందని చెప్పారు.

సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తలసాని ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే ఇటీవల తలసాని మాట్లాడుతూ సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని అన్నారు. రాజ్యాంగానికి లోబడి పనులు చేయాలన్నారు. ఇష్టం వచ్చినట్టు సికింద్రాబాద్ ప్రాంతాన్ని ముక్కలు చేస్తానంటే నిన్ను ముక్కలు చేస్తామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## హైమన్ డార్ఫ్ స్ఫూర్తితో ఆదివాసీల అభివృద్ధి

### ఎంపీ గోడం నగేష్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైమన్ డార్ఫ్ దంపతుల స్ఫూర్తితో ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తామని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. ఆదివారం జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామంలో నిర్వహించిన హైమన్ డార్ఫ్ దంపతులు 39 వ వర్థంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్పీ నితిక పంత్, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్, ఎమ్మెల్యేలు వేద్మ బొజ్జు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ. ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి శ్యాం నాయక్లతో డార్ఫ్ దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఆదివాసీల పై అధ్యయనం చేయడానికి వచ్చి డార్ఫ్ దంపతులు వారితో మమేకమై వారి అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. హైమన్ డార్ఫ్ దంపతుల స్ఫూర్తితో ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ చెప్పారు.

**హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజబెత్ దంపతుల పేరిట స్మృతివనం**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజబెత్ దంపతులు స్వాతంత్రం రాకముందే ఈ ప్రాంతంలో పర్యటించి గిరిజనులతో మమేకమై ఆదివాసీల చైతన్యం కోసం కృషి చేశారని, హైమన్ మానవ పరిణామ పర్యావరణవేత్త, గొప్ప శాస్త్రవేత్త అని తెలిపారు. ఈ ప్రాంత సమస్యలను గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేశారని, వీరి స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు.

ఆదివాసీలు విద్య, ఉద్యోగ రంగాలలో రాణించి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజబెత్ దంపతుల పేరిట స్మృతివనం ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఖానాపూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాయి సెంటర్ల ఏర్పాటు, గిరిజనులలో పట్టేళ్ల వ్యవస్థ బలోపేతం చేయడంలో కృషి చేశారని, మార్లవాయి ప్రాంత అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## అల్మాంట్-కిడ్ణ సిరప్ రాష్ట్రానికి సరఫరా జరగలేదు

### ఔషధ నియంత్రణ మండలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జలుబు తగ్గించేందుకు చిన్నారులకు వాడే 'అల్మాంట్-కిడ్ సిరప్ రాష్ట్రానికి సరఫరా జరగలేదని రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి తెలిపింది. బీహార్కు చెందిన ట్రిడస్ రెమెడీస్ సంస్థ తయారుచేసిన ఏఎల్-24002 బ్యాచ్ సిరప్ లో మోతాదుకు మించి ఇథిలీన్ గ్లైకాల్ ఉన్నట్లు కలకత్తాలోని ల్యాబ్లో పరీక్షించగా తేలింది. దీనిని అనుసరించి... రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు చేపట్టిశీది. ప్రైవేటు మందుల దుకాణాల్లో వీటి విక్రయాలు జరగడంలేదని, దిగుమతి కాలేదని ప్రాథమికశీగా తేలింది. ఇంకా తనిఖీలు.. బిల్లుల పరిశీలన జరుగుతోంది. మరో పక్క ప్రభుత్వాసుపత్రులకు మందులను సరఫరా చేసే రాష్ట్ర వైద్య, మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా కూడా ఈ సిరప్ కొనుగోలు జరగలేదు. అప్రమత్తంగా ఉండాలని అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ ఆదేశించారని నేడొక ప్రకటనలో వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ సిరప్ వాడకా తెలంగాణాలోనూ నిలిపేశారు.

# యువతలో దేశభక్తి - దైవభక్తి పెంపొందించాలి

- హరిహర క్షేత్రంలో 'మన్నె శ్రీ భజన కీర్తనలు' గ్రంథ ఆవిష్కరణ
- మాజీ మండలి ఛైర్మన్ స్వామి గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః యువకుల్లో దేశభక్తితో పాటు దైవభక్తిని పెంపొందించినప్పుడే సమాజానికి సుస్థిరమైన భవిష్యత్తు లభిస్తుందని ప్రముఖులు పేర్కొన్నారు. రాజేంద్రనగర్ హరిహర క్షేత్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించిన 'మన్నె శ్రీ భజన కీర్తనలు' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో వారు ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్వామి గౌడ్ (మాజీ శాసనమండలి సభాపతి) మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు భజన కీర్తనల ద్వారా జీవం పోసే ప్రయత్నం అభినందనీయమన్నారు. ఆధ్యాత్మిక చింతన యువతలో నైతిక విలువలను పెంచి, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, భజన కీర్తనలు కేవలం ఆధ్యాత్మిక సాధన మాత్రమే కాకుండా సామాజిక ఐక్యతకు కూడా దోహదపడతాయన్నారు. ఇలాంటి గ్రంథలు ప్రజల్లో ఆత్మవిశ్వాసం, శాంతి, సద్భావనలను పెంపొందిస్తాయని తెలిపారు. భీమ్ అర్జున్ రెడ్డి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో యువత ఆధ్యాత్మికత వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, అటువంటి దిశగా 'మన్నె శ్రీ భజన కీర్తనలు' గ్రంథం మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థి జేఏసీ ఛైర్మన్ వేముల రామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థుల్లో మానసిక స్థైర్యం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో భజన కీర్తనల వంటి ఆధ్యాత్మిక రచనలు కీలకమని చెప్పారు.

యువతను సన్మార్గంలో నడిపించే శక్తి ఆధ్యాత్మిక సాహిత్యానికి ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రంథకర్త మన్నె శ్రీ మహాత్మ రావు గురించి ప్రముఖులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. గాయకుడిగా, ఆధ్యాత్మిక రచయితగా గుర్తింపు పొందిన ఆయన ఇప్పటివరకు 13 ఆధ్యాత్మిక గ్రంథలను రచించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. చిన్ననాటి నుంచే ఆధ్యాత్మిక చింతనతో ఆయన 2000కు పైగా భజన, తత్వ గీతాలను రచించగా, వాటిలో ప్రజాదరణ పొందిన 108 పాటలను సంకలనం చేసి లిలి'మన్నె శ్రీ భజన కీర్తనలు'లిలిగా ఈ గ్రంథన్ని రూపొందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో వై. శ్రీధర్ బాలరాజు ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, సతీష్ కుమార్, ఎన్. కృష్ణ, డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని గ్రంథకర్తను సత్కరించారు. భజన కీర్తనలతో హరిహర క్షేత్రం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.

ఈ గ్రంథం ద్వారా యువతలో ఆధ్యాత్మిక స్పృహ మరింత పెరిగి, దేశభక్తి-దైవభక్తులు సమన్వయంగా వికసిస్తాయని వక్తలు ఆకాంక్షించారు.

# హెటెరో యూనిట్-1ను వెంటనే మూసివేయాలి

- దోమడుగులో కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ భారీ ర్యాలీ
- పరిశ్రమ మూసివేయకపోతే మున్సిపల్ ఎన్నికల బహిష్కరణ

**ఎన్నికల బహిష్కరణకు పిలుపు : టీపీజేఏసీ జిల్లా అధ్యక్షులు వై. అశోక్ కుమార్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేవలం నివేదికలు ఇవ్వడం తోనే పీసీబీ బాధ్యత తీరిపోదు. 2013లో కూడా ఇలాంటి ఉత్తర్వులే ఇచ్చారు, కానీ కంపెనీ కాలుష్యం ఆపలేదు. ఇప్పుడు మాకు మాటలు వద్దు. హెటెరో యూనిట్-1 మూసివేత కావాలి" అని దోమడుగు గ్రామ ప్రజలు గర్జించారు. కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గ్రామ పురవీధుల్లో నిర్వహించిన ర్యాలీలో నిన్నదించారు. వైఫల్యాల పుట్ట పీసీబీ 2013లో పీసీబీ ఏ రకమైన ఆదేశాలు ఇచ్చిందో, ఇప్పుడు 2026లో కూడా అవే ఆదేశాలు ఇవ్వడం పీసీబీ చేతకానితనానికి నిదర్శనం. కంపెనీ కాలుష్యాన్ని వెదజల్లడం ఆపలేదు సరే కదా, అధికారులు రిపోర్టుల పేరుతో కంపెనీకి కాలయాపన చేసే అవకాశం ఇస్తున్నారని, 2013 లో నల్లకుంట చెరువు కాలుష్య నీటిని, మట్టిని ఎత్తి పోయాలని ఆర్డర్స్ ఇచ్చారు. ఇపుడు అదికూడా పి సి బి ఉత్తర్వుల్లో పేర్కొన లేదు. పాడైన చెరువు నీటిని, మట్టిని ఎవరు ఎత్తిపోయాలి, 12 ఏళ్లుగా విష వాయువులను వదిలి ప్రజల ఆరోగ్యాలను పాడు చేస్తే ఎవరు బాగు చేయాలి, పశువుల మరణానికి మూల్యం ఎవరు చెల్లించాలి, వీటన్నింటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని టీపీజేఏసీ జిల్లా అధ్యక్షులు వై. అశోక్ కుమార్ మండిపడ్డారు. దోమడుగులో గాలి, నీరు విషతుల్యం కావడం వల్ల మహిళలకు గర్భవిచ్ఛిన్నం కావడం, క్యాన్సర్ వ్యాధులు పెరగడం, చిన్న పిల్లలు రకరకాల అకాల వ్యాధుల బారిన పడటంలి అత్యంత దారుణమని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. పశువులు చనిపోతున్నా, వ్యవసాయం పూర్తిగా నాశనమైనా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులో భాగంగా మంచి గాలి, స్వచ్ఛమైన నీరు పొందడం మా ప్రాథమిక హక్కు. మా హక్కును కాలరాస్తున్న హెటెరో డ్రగ్స్ యూనిట్-1ను వెంటనే మూసివేయాలి" అని ప్రజలు నినదించారు. కాలుష్య సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పాల్గొనబోమని, ఎన్నికలను పూర్తిస్థాయిలో బహిష్కరిస్తామని కమిటీ హెచ్చరించింది. లి"సమస్య తీర్చని ప్రజాప్రతినిధులు మా ఊరికి ఓట్ల కోసం రావొద్దు అని గ్రామస్తులు స్పష్టం చేశారు.బాధ్యులు పాల్గొని ప్రత్యక్షంగా పాల్గొని వారి సంపూర్ణమద్దతును ప్రకటించారు.ఈ కార్యక్రమంలో టీపీ జేఏసీ జిల్లా అధ్యక్షులు వై. అశోక్ కుమార్, రాష్ట్ర కో-కన్వీనర్ కన్నెగంటి రవి, జిల్లా కన్వీనర్ శ్రీధర్ మహేంద్ర, చంద్రారెడ్డి, క్లయిమేట్ ఫ్రంట్ బాధ్యులు రుచిత్,అభిలాష్ మరియు దోమడుగు కాలుష్య వ్యతిరేక కమిటీ కన్వీనర్లు బాల్ రెడ్డి, మంగయ్య, శారదమ్మతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# కుల సంఘాలు రాజకీయ పార్టీలకు ఊడిగం చేయొద్దు



**ఎంపీగా గెలవడం కంటే వార్డు మెంబర్‌గా గెలవడం కష్టం : బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కుల సంఘాలు కుల సంఘంలా ఉండాలి తప్ప రాజకీయ పార్టీలకు ఊడిగం చేయవద్దని, అలా చేస్తే మన హక్కులను ఖతం పట్టించినట్లేనని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కులం ఎంత ఐక్యంగా ఉంటే రాజకీయ నాయకులకు అంత బలం ఉంటుందన్నారు. ఇవాళ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ మరియు ఉప సర్పెంచ్?లకు సన్మానం, 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఈటల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. సంఘాలు చచ్చిపోతే చైతన్యం చచ్చిపోతుందని చైతన్యం చచ్చిపోతే అణగారిన జాతులకు అండ లేకుండా పోతుందన్నారు. అణిచివేతకు గురవుతున్న వారికి, సంఖ్య ఉండి కూడా విద్య ఉద్యోగం రాజకీయం ఆర్థికపరంగా అవకాశాలు రానివారికి సంఘం కావాల్సిందేనన్నారు. కుల సంఘాల నాయకులకు కుటుంబం బాధ్యతతో పాటు సంఘటితశక్తిగా జాతిని నడిపే రెండు బాధ్యతలు ఉంటాయన్నారు.

**ఎంపీ కంటే వార్డు మెంబర్ గెలవడం కష్టం**

ఎంపీ ఎమ్మెల్యే గెలవడం కంటే వార్డు మెంబర్, సర్పంచ్ గెలవడం కష్టం అని మనం ఒకరిని తిట్టాల్సిన అవసరం లేదు మనకేం కావాలో కొట్లాడి తీసుకోవాలన్నారు. ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని చెప్పారు. రాజకీయాలు డబ్బులు మయం అయ్యాయని మహిళ రిజర్వేషన్ ఉన్న దగ్గర ఆడవాళు పోటీ చేయమంటే ఏడ్చారు. ఈ పైసల ఉచ్చు నుండి బయట పడాలంటే చైతన్యం ఐక్యతప్ప మరో మార్గం లేదున్నారు. దీనిని ధ్వంసం చేయగలిగిన శక్తి యువతకు, సంఘాలకు మాత్రమే ఉంటుందని. మీరు అనుకున్న గోల్ ఎంతో దూరంలో లేదని సందర్భం వస్తుంది కొట్టుడు కొడదామన్నారు.

దేశం యువశక్తి చేతుల్లో ఉందని మన ప్రధాని సరేంద్ర మోదీ పదే పదే చెబుతున్నారు. యువతకు రాజీ పడే అలవాటు ఉండదన్నారు. మన చరిత్ర మనం చెప్పుకోకుండా, రాసుకోకుండా ఉంటే మనం చిన్న వాళ్ళం అయిపోతామన్నారు.

# నిజామాబాద్ ప్రగతి పథంలో మరో ముందడుగు

**రూ.60 కోట్లతో 33/11 కె.వి సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నిజామాబాద్ నగర అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తూ మరో కీలక ముందడుగు వేసింది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రూ.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 33/11 కె.వి సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..ప్రతి డివిజన్‌కు కోటి రూపాయల చొప్పున నిధులు కేటాయించి నిజామాబాద్ నగర రూపురేఖలను పూర్తిగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.33/11 కె.వి సబ్‌స్టేషన్ ఏర్పాటు ద్వారా నిజామాబాద్ పట్టణంలో లో వోల్టేజ్ సమస్యలు పూర్తిగా తొలగి, నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఇది వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కూడా దోహదపడుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిజామాబాద్ నగరానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసిందని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎస్ఎల్‌బీసీ సొరంగం తవ్వకాలకు ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నాం

- ఎస్ఎల్‌బీసీ పనుల పురోగతిపై సమీక్ష
- సొరంగం తవ్వకాలకు ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నామని వెల్లడి
- ప్రాజెక్టు పూర్తిచేసి నల్గొండలో ఫ్లోరోసిస్ లేకుండా చేస్తామని ప్రకటన : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎస్ఎల్‌బీసీ పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, ఇంజనీర్లతో మంత్రి సమావేశమై పనుల పురోగతిపై చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన పునఃప్రారంభ పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సొరంగం తవ్వడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనున్నట్లు తెలిపారు.ఎస్ఎల్‌బీసీ పూర్తిచేసి నల్గొండలో ఫ్లోరోసిస్ లేకుండా చేస్తాం : తొలగించిన టీబీఎం స్థానంలో అత్యాధునిక పద్ధతిలో టన్నెల్ తవ్వకాలు జరపనున్నారని, మిగిలిన సొరంగ మార్గం 9.8 కిలోమీటర్ల పరిస్థితులపై సమాచారం అందించే ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పూర్తయినట్టు అధికారులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలిపారు. భూగర్భ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసే విధంగా సపోర్ట్ సిస్టం కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగ మార్గం ఎస్ఎల్‌బీసీని పూర్తి చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి వివరించారు. సొరంగ మార్గం పనుల్లో క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి 25 % అదనపు జీతాలు ఉంటాయని అన్నారు. భారత రాష్ట్ర సమితి పది సంవత్సరాల పాలన వల్లే ఎస్ఎల్‌బీసీ పనుల్లో ఆలస్యం జరిగిందని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ నిర్మాణ పనులపై ప్రతి సోమవారం సమీక్ష చేస్తామని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండను సస్యశ్యామలం చేయడమే కాకుండా, ఫ్లోరోసిస్‌ను శాశ్వతంగా లేకుండా చేస్తామని మంత్రి ప్రకటించారు.

ఎస్ఎల్‌బీసీ నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు. సొరంగం తవ్వకాలకు ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నాం. భూగర్భ పరిస్థితుల అంచనాకు సపోర్ట్ సిస్టం ఏర్పాటు. సొరంగ మార్గం రెండువైపులా తవ్వకాలకు నిధులు మంజూరు. ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగ మార్గంగా ఎస్ఎల్‌బీసీకి గుర్తింపు. సొరంగ మార్గం పనుల్లో క్షేత్రస్థాయి సిబ్బందికి 25 శాతం అదనపు జీతాలు. ఎస్ఎల్‌బీసీ సొరంగ నిర్మాణ పనులపై ప్రతి సోమవారం సమీక్ష. ఎస్ఎల్‌బీసీ పూర్తిచేసి నల్గొండలో ఫ్లోరోసిస్ లేకుండా చేస్తాం.- ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి.

## పండగని పండగలా జరుపుకోండి

### ప్రాణాలు తీసి కాదు: సీపీ సజ్జనార్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : చైనా మాంజాను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. హైదరాబాద్ లో వరుస దాడులు చేస్తూ చైనా మాంజా విక్రయాలపై పంజా వేస్తున్నారు. అయినప్పటికీ అక్రమంగా కొంతమంది మాంజాను అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సీపీ సజ్జనార్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. సంక్రాంతి వస్తే పిల్లలు పెద్దలు పతంగ్ లు ఎగరవేస్తారని అన్నారు. ఈ పండుగను చాలా ఎంజాయ్ చేస్తారని వ్యాఖ్యానించారు. కానీ చైనా మాంజా వాడకం పండుగలో విషాదాన్ని మిగిలుస్తుందని హెచ్చరించారు.చైనా మాంజాను గాజులు, నైలాన్, సింథిటిక్ దారంతో తయారు చేస్తారని చెప్పారు. కాబట్టి కరెంట్ తీగలకు తాకినా షాక్ కొట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీని వల్ల వచ్చే ఆనందం కంటే విషాదమే ఎక్కువ అన్నారు. అమాయక ప్రాణాల్లో కాదని అన్నారు. చైనీస్ మాంజా దారం తెగదు కానీ మనుషుల మెడలు, పక్షుల రెక్కలు కోస్తుందని అన్నారు. నిషేధిత చైనా మాంజా అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రాణాలు తీసి కాదన్నారు.





# కేరింతలు పెట్టించే గాలిపటాలు



## సంక్రాంతి సంబరాల ఆగమన సూచికలు

## ఆనందోత్సాహాల నడుమ చిన్నారులు

**జనవరి మాసం వచ్చిందంటే చాలు ప్రతి ఒక్కరూ సంక్రాంతి సంబరాల్లో మునిగి తేలుతారు. సరదాల సంక్రాంతి పండుగ అంటే భోగి మంటలు.. కోడి పందేలు.. ఎడ్ల పందేలు.. పిండి వంటలు.. బోగి పళ్లు.. యువత కేరింతలు ఇవన్నీ మన తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. అయితే సంక్రాంతి అంటే మరిన్ని విశేషాలు, ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ పండుగను ఆయా రాష్ట్రాల్లో వేర్వేరు పేర్లతో.. భిన్నమైన సంప్రదాయాలతో జరుపుకుంటారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలను అంబరాన్నంటేలా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో చాలా మంది సంక్రాంతి పండుగ వేళ విధిగా గాలిపటాలను ఎగురవేస్తారు. మరికొన్ని ప్రాంతాల్లో నల్ల చెరకు కచ్చితంగా వాడాలని పెద్దలు చెబుతారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ వేళ గాలిపటాలను ఎందుకు ఎగరేస్తారు.. నల్ల చెరకు లేకుండా ఈ పండుగ ఎందుకని పూర్తవ్వదు అనే పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం...**



సంక్రాంతి అంటే గుర్తుకు వచ్చేది రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు, భోగి మంటలు, పిండి వంటలు. కుటుంబ సభ్యులతో కలిసి భోగి మంటలు వేసి వాటి చుట్టూ ఆడటం ఇదంతా ఒక ఎత్తు. అయితే సంక్రాంతి అనగానే మనకు అమితంగా ఇష్టమైన గాలిపటాలు ఎగరవేయడం ఆనవాయితీ. చిన్నా పెద్దా తేడా లేకుండా ఆ రోజు కైట్స్ ను ఎగురవేస్తారు. సంక్రాంతి పండుగ రాగానే గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఆకాశం రంగురంగుల గాలిపటాలతో కళకళలాడుతుంది. ప్రతి ఏటా సంక్రాంతి రోజుల్లో గాలిపటాలు ఎగురవేయడం ఒక సంప్రదాయంగా మారింది. అయితే ఈ ఆనవాయితీ వెనుక ఉన్న అసలు కారణాలు చాలామందికి తెలియదు. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే ఈ పుణ్యకాలాన్ని పురస్కరించుకొని గాలిపటాలు ఎగురవేయడం ఆనవాయితీగా మారింది. సూర్యుడికి కృతజ్ఞత చాటే ప్రతీకగా ఈ సంప్రదాయం కొనసాగుతోంది. వాతావరణం అనుకూలంగా ఉండటం, పంట చేతికి రావడం ఆనందాన్ని సూచించడంలో గాలిపటాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఆరోగ్యం, ఆనందం, సామాజిక ఐక్యతకు సంక్రాంతి గాలిపటాలు ప్రతీకగా నిలుస్తున్నాయి.

అయితే గాలిపటాలు ఎగరవేయడం అన్ని రాష్ట్రాల్లో లేకపోయినప్పటికీ హైదరాబాద్ తో పాటు గుజరాత్, మహారాష్ట్ర వంటి పలు రాష్ట్రాల్లో సంక్రాంతికి ప్రజలంతా గాలి పటాలను ఎగురవేస్తారు. కొన్ని రాష్ట్రాల్లోనైతే పతంగుల పోటీలు కూడా నిర్వహిస్తారు. అయితే గాలిపటాలు ఎగరవేయడం వెనుక కొన్ని నమ్మకాలు, మరికొన్ని కథలు ప్రచారంలో ఉన్నాయి. పురాణాల ప్రకారం రాముడు మకర సంక్రాంతి రోజున గాలి పటాన్ని ఎగురవేశాడని చెబుతారు. రాముడు ఎగరేసిన గాలిపటం కాస్త ఇంద్రలోకానికి చేరిందట. ఇక అప్పటి నుంచి ప్రతి ఏడాది సంక్రాంతికి పతంగులు ఎగురవేయడం అనవాయితీ అయిందంటారు.

ఇదేకాదు, సంక్రాంతి కి పతంగులు ఎగురవేయడం వెనుక కొన్ని శాస్త్రీయ కారణాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు. సంక్రాంతికి విపరీతమైన చలి ఉంటుంది. ఈ సమయంలో పొద్దున్నే పతంగులు ఎగురవేయడం వల్ల సూర్య కిరణాలు శరీరాన్ని తాకుతాయి. వీటి వల్ల వ్యాధులు దరి చేరవు. చలి కాలంలో జలుబు, దగ్గు వంటివి వస్తుంటాయి. కాబట్టి సంక్రాంతి వేళ పొద్దున, సాయంత్రం గాలిపటాలను ఎగురవేసేటప్పుడు సూర్య కిరణాలు శరీరానికి మంచి ఔషధంగా పని చేస్తాయని చెబుతున్నారు.

ఆంగ్ల నూతన సంవత్సరంలో వచ్చే తొలి పండగ సంక్రాంతి. దసరా లాగే తెలుగువారికి ముఖ్యమైన పండగ. ఈ సమయంలోనే గ్రామాల్లో రైతులు పండించిన కొత్త ధాన్యం ఇంటికొస్తుంది. ఈ సందర్భంగా తమకు సాగులో సాయపడిన ఆవులు, ఎడ్లను లక్ష్మీదేవితో సమానంగా పూజిస్తారు అన్నదాతలు. మూడు రోజుల పాటు జరుపుకునే ఈ పండగకు ఒక్కో రోజుకు ఒక్కో విశిష్టత ఉంటుంది. భోగి రోజున సూర్యోదయానికి ముందే భోగిమంటలు, ఇంటి ముందు ముగ్గులు, పిల్లలకు భోగిపళ్లు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, కోడిపందేలు ఇలా ఎన్నో ఉంటాయి. అలాంటి వాటిలో గాలిపటాలు ఎగరవేయడం కూడా ఒకటి.

జనవరిమాసంలో సూర్యుడు ధనూరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. ఈ సమయంలో ఉత్తరాయణ పుణ్యకాలం మొదలవుతుంది. ఇది వసంత ఆగమనాన్ని సూచిస్తుంది. అందుకే ఈ పండగను శ్రేష్ఠమైనదిగా భావిస్తారు తెలుగువారు. భోగి, మకర సంక్రాంతి, కనుమగా విభజించి మూడు రోజులూ ప్రత్యేక వేడుకలు జరుపుకుంటారు. వీటిలో మకర సంక్రాంతిని ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడికి అంకితం చేస్తూ ఆయా సంప్రదాయాలు పాటిస్తారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆకాశంలో రంగురంగుల గాలిపటాలు ఎగరేస్తుంటారు. ఇలా చేయడానికి కారణమేంటంటే.. సాధారణంగా చలికాలంలో క్రిములు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. ప్రతి ఒక్కరూ ఇంట్లోనే ఉండటం వల్ల ఎండ పొడ తగలక జలుబు, జ్వరం వస్తుంటాయి. లేలేత సూర్యకిరణాలు శరీరాన్ని తాకితే డి– విటమిన్ ఉత్పత్తి అయ్యి సహజంగానే బ్యాక్టీరియా నశిస్తుంది. రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

అంతేగాక, మకర సంక్రాంతి రోజున సూర్యకాంతిని నేరుగా పొందటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని నమ్ముతారు. ఈ రోజున శరీరం మీద సూర్య కిరణాలు పడే కిరణాలకు వివిధ వ్యాధులను నయం చేసే శక్తి ఉందని విశ్వసిస్తారు. అందుకే పతంగులు ఎగరేయాలని ఆచారం మొదలైందని అంటారు. మరో కథ కూడా ప్రచారంలో ఉంది. మకర సంక్రాంతి, ఉత్తరాయణ సమయంలో గాలిపటాలు ఎగరేస్తే స్వర్గానికి వెళ్తారని నమ్ముతారు. మంచి జీవితాన్ని, సంతోషాన్ని ఇచ్చినందుకు భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు గాలిపటం ఎగురవేస్తారట. మొత్తం మీద గాలిపటం ఎందుకు ఎగరవేసిన మనిషి ఆనందంగా ఉండడానికి అదోక సందర్భమని చెప్పుకోవచ్చు.



### దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం..

సంక్రాంతి సాధారణంగా చలికాలం ముగింపు దశలో వస్తుంది. ఈ రోజున సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తాడు. ఈ మార్పు భారతీయ సంస్కృతిలో చాలా ప్రాధాన్యత కలిగి ఉంటుంది. ఉత్తరాయణం ప్రారంభమవడం అంటే శుభకాలం మొదలైనట్లు భావిస్తారు. సూర్యుడిని ప్రత్యక్ష దేవుడిగా పూజించే భారతీయ సంప్రదాయంలో ఈ రోజుకు ప్రత్యేక స్థానం ఉంది. అందుకే సూర్యుడికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆకాశం వైపు గాలిపటాలను ఎగరేస్తారని భావిస్తారు.

### దేవతలను ఆహ్వానించే..

పురాణ విశ్వాసాల ప్రకారం దేవతలు ఆరు నెలల పాటు విశ్రాంతి స్థితిలో ఉంటారని, ఉత్తరాయణం ప్రారంభమైన రోజున వారు మళ్లీ చైతన్యవంతులు అవుతారని చెబుతారు. అలాంటి సమయంలో దేవతలను ఆహ్వానించే సంకేతంగా ఆకాశంలో పంతంగులు ఎగరేస్తారని పెద్దలు చెబుతుంటారు. ఈ సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతూ వస్తోంది.

### శ్రీరాముడు ఎగరేసిన గాలిపటం..

కొన్ని కథనాల ప్రకారం శ్రీరాముడు సంక్రాంతి రోజున తన సోదరులు, హనుమంతుడితో కలిసి గాలిపటం ఎగరేశాడని పురాణాల్లో పేర్కొనబడింది. ఆ సందర్భం నుంచి సంక్రాంతి పండుగకు పంతంగులు ఒక భాగంగా మారాయని చెప్పుకుంటారు. ఈ కథలు ప్రజలలో ఈ సంప్రదాయానికి మరింత ప్రాధాన్యత తీసుకొచ్చాయి.

### ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు..

గాలిపటాలు ఎగరేయడం కేవలం ఆనందం కోసం మాత్రమే కాదు. దీనివల్ల శరీరానికి కూడా అనేక ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. సంక్రాంతి సమయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ మృదువుగా ఉంటుంది. ఈ సమయంలో బయట ఉండడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్ డి సహజంగా లభిస్తుంది. ఇది ఎముకల బలం పెరగడానికి, రోగ నిరోధక శక్తి మెరుగుపడడానికి ఎంతో ఉపయోగపడుతుంది. గాలిపటం ఎగరేయడం వల్ల చేతులు, భుజాలు, కాళ్లు కదలడంతో శరీరానికి తేలికపాటి వ్యాయామం లభిస్తుంది. దీని వల్ల రక్తప్రసరణ మెరుగవుతుంది. అలాగే బహిరంగ వాతావరణంలో గడపడం వల్ల మానసికంగా ప్రశాంతత కలుగుతుంది. కుటుంబ సభ్యులతో కలిసి గడిపే ఈ సమయం ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

### రెండు వేల సంవత్సరాల క్రితం..

చరిత్రను పరిశీలిస్తే గాలిపటాల ప్రయాణం వేల సంవత్సరాల క్రితమే ప్రారంభమైంది. సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం గాలిపటాలు మొదట ఉపయోగంలోకి వచ్చాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. కొన్ని కథనాల ప్రకారం చైనాలో తొలిసారి గాలిపటాలు ఉపయోగించారని చెబుతారు. అయితే భారతదేశంలో కూడా ప్రాచీన కాలం నుంచే వీటి వినియోగం ఉందని అనేక మంది చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో గాలిపటాలు పండుగల్లో భాగంగా మారాయి. ముఖ్యంగా గుజరాత్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ సమయంలో ఆకాశమంతా రంగురంగుల పంతంగులతో నిండిపోతుంది. అంతేకాదు అక్కడ గాలిపటాల పోటీలు కూడా నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా సంక్రాంతి వస్తే గ్రామాల్లోనూ పట్టణాల్లోనూ గాలిపటాల సందడి కనిపిస్తుంది.

### శాస్త్రీయ కారణాలు..



మకర సంక్రాంతి రోజున గాలిపటాలను ఎగురవేయడం వెనుక కొన్ని శాస్త్రీయ కారణాలు కూడా ఉన్నాయి. ఈ పండుగ పూట చలి ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో ఉదయాన్నే గాలిపటాలను ఎగురవేయడం వల్ల సూర్య కిరణాలు మన శరీరాన్ని తాకుతాయి. వీటి వల్ల మనకు అనేక వ్యాధులు దరి చేరకుండా ఉంటాయి. ఎందుకంటే చలి కాలంలో జలుబు, దగ్గు వంటివి తరచుగా వస్తుంటాయి. కాబట్టి మకర సంక్రాంతి వేళ సూర్యుడు ఉదయించే వేళ, అస్తమించే సమయంలో గాలిపటాలను ఎగురవేసేటప్పుడు సూర్య కిరణాలు మన శరీరానికి మంచి ఔషధంగా పని చేస్తాయి.

### పతంగుల పోటీలు..



తెలుగు రాష్ట్రాలతో పాటు గుజరాత్, మహారాష్ట్ర ఇంకా అనేక ప్రాంతాల్లో మకర సంక్రాంతి పండుగ రోజున ప్రజలంతా తమ ఇంటి దాబాలపై చేరి గాలిపటాలను ఎగరేస్తారు. కొన్ని ప్రాంతాల్లో పతంగుల పోటీలు కూడా నిర్వహిస్తారు. ఈ సమయంలో మైదానంలో పెద్ద పెద్ద గాలిపటాలు, రంగు రంగుల పతంగులను ఎగరవేయడం వెనుక కొన్ని నమ్మకాలు ఉన్నాయి. ఇలా గాలిపటాలు ఎగురవేయడం వెనుక అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి.

### గాలిపటాలు ఎగురవేయడం ఆనవాయితీగా..

పురాణాల ప్రకారం, శ్రీరాముడు మకర సంక్రాంతి పండుగ రోజున ఆకాశంలో ఓ గాలి పటాన్ని ఎగురవేశాడు. అలా రాముడు ఎగరేసిన గాలిపటం కాస్త ఇంద్రలోకానికి చేరింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం మకర సంక్రాంతి పండుగ రోజున గాలిపటాలను విధిగా ఎగురవేయడం ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో సంక్రాంతితో పాటు కనుమ, ముక్కనుమ రోజున కూడా గాలిపటాలను ఎగురవేస్తారు.

### నల్లచెరకు ప్రాముఖ్యత..

మకర సంక్రాంతి వేళ మరో ప్రత్యేకత ఉంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నల్ల చెరకు లేకుండా ఈ పండుగ అనేది అస్సలు పూర్తవ్వదు. సంక్రాంతి పండుగ సందర్భంగా నల్ల చెరకును నువ్వుల బెల్లంతో కలిపి బంధువులకు ఇవ్వడం.. నల్ల చెరకును విధిగా తినడం అనే సంప్రదాయం ఎప్పటినుంచో ఉంది. వీటితో పాటు ఈ పండుగ పూట గుమ్మడికాయతో చేసిన పులుసు, మినప గారెలు, నువ్వుల వంటలు, నల్ల చెరకు ముక్కలు కచ్చితంగా తినాలని శాస్త్రాలలో పేర్కొనబడింది.

### ఆరోగ్య ప్రయోజనాలు..

సంక్రాంతి సమయంలో చలి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ సమయంలో ఆరోగ్యంగా ఉండేందుకు ఎన్నో ఔషధ గుణాలున్న నల్ల చెరుకు, నువ్వుల, బెల్లంతో తయారు చేసిన పదార్థాలను కచ్చితంగా తినాలని పెద్దలు చెబుతారు. గుమ్మడికాయ పులుసు తినడం వల్ల మహిళలు, మగవారిలో వంధ్యత్వం రాకుండా, వీర్యానికి సంబంధించిన సమస్యలకు చెక్ చెప్పడంలో గొప్ప ఔషధంగా పని చేస్తుంది. సంతాన సమస్యలను సైతం గుమ్మడికాయ నివారిస్తుందని పెద్దలు చెబుతారు.

**బి.వి.రమణ**
**94407 40015**



# నికోల్స్ కాన్వే ఓపెనింగ్ సెంచరీ



వడోదర వేదికగా భారత్తో ఇవాళ (జనవరి 11) జరుగుతున్న వన్డే మ్యాచ్లో న్యూజిలాండ్ ఓపెనర్లు హెన్రీ నికోల్స్ (62), డెవాన్ కాన్వే (56) చెలరేగిపోయారు. తొలి వికెట్కు 117 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి 27 ఏళ్ల కిందటి రికార్డు బద్దలు కొట్టారు. భారత్లో న్యూజిలాండ్ ఓపెనర్ల అత్యధిక భాగస్వామ్యం విభాగంలో నికోల్స్-కాన్వే తాజా భాగస్వామ్యం రెండో స్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్కు ముందు వరకు ఈ రికార్డు నాథన్ ఆస్టల్-క్రెయిగ్ స్పియర్మన్ పేరిట ఉండేది. 1999లో రాజ్కోట్లో ఈ న్యూజిలాండ్ ఓపెనింగ్ జోడీ భారత్పై 115 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. ఈ విభాగంలో టాప్ ప్లేస్లో ఆండ్రూ జోన్స్-జాన్ రైట్ జోడీ ఉంది. 1988లో ఈ కివీ ఓపెనింగ్ పెయిర్ ఇదే వడోదరలో తొలి వికెట్కు 140 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది.

మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ ఓడి టీమిండియా ఆహ్వానం మేరకు తొలుత బ్యాటింగ్ చేస్తున్న న్యూజిలాండ్ 43.3 ఓవర్ల అనంతరం 7 వికెట్ల నష్టానికి 239 పరుగులు చేసింది. ఓపెనర్లు సెంచరీ భాగస్వామ్యం నమోదు చేసి శుభారంభం అందించినా, ఆతర్వాత వచ్చిన బ్యాటర్లు పెద్దగా రాణించకపోవడంతో కివీస్ స్వల్ప స్కోర్కే పరిమితమయ్యేలా ఉంది. డారిల్ మిచెల్ (56 నాటౌట్) గౌరవప్రదమైన స్కోర్ను అందించే ప్రయత్నం చేస్తున్నాడు. అతనికి జతగా క్రిస్టియన్ క్లార్క్ (1) క్రీజ్లో ఉన్నాడు. భారత బౌలర్లలో సిరాజ్, హర్షిత్ తలో 2.. ప్రసిద్ధ్, కుల్దీప్ చెరో వికెట్ తీసి న్యూజిలాండ్ను ఇబ్బందుల్లోకి నెట్టారు. న్యూజిలాండ్ ఇన్నింగ్స్లో విల్ యంగ్ (12), గ్లెన్ ఫిలిప్ (12), మిచెల్ హే (18), కెప్టెన్ మైఖేల్ బ్రేస్వెల్ (16) మంచి ఆరంభాలు లభించినా,ఈ మ్యాచ్కు ముందు వరకు ఈ రికార్డు నాథన్ ఆస్టల్-క్రెయిగ్ స్పియర్మన్ పేరిట ఉండేది. 1999లో రాజ్కోట్లో ఈ న్యూజిలాండ్ ఓపెనింగ్ జోడీ భారత్పై 115 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. ఈ విభాగంలో టాప్ ప్లేస్లో ఆండ్రూ జోన్స్-జాన్ రైట్ జోడీ ఉంది. పెద్ద స్కోర్లుగా మలచలేకపోయారు. జకరీ ఫౌల్క్స్ 1 పరుగుకే ఔటయ్యాడు.కాగా, న్యూజిలాండ్ జట్టు 3 వన్డేలు, 5 టీ20ల సిరీస్ల కోసం భారత్లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో భాగంగా ఇవాళ తొలి వన్డే జరుగుతుంది. తుది జట్లు.. న్యూజిలాండ్ (ప్లేయింగ్ ఎ×): డెవాన్ కాన్వే, హెన్రీ నికోల్స్, విల్ యంగ్, డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ హే(వికె), మైఖేల్ బ్రేస్వెల్(కె), జకారీ ఫౌల్క్స్, క్రిస్టియన్ క్లార్క్, కైల్ జామిసన్, ఆదిత్య అశోక్ భారత్ (ప్లేయింగ్ ఎ×): రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్(కె), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, ఖూ రాహుల్(వికె), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ .

# ఎంఐ ఘన విజయం




మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2026లో తమ మొదటి మ్యాచ్లో ఓటమి తర్వాత ముంబై ఇండియన్స్ పుంజుకుని, శనివారం, జనవరి 10న నవీ ముంబైలోని డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్పై 50 పరుగుల తేడాతో విజయం సాధించింది. విజేత జట్టు తరపున నాట్ స్కివర్-బ్రంట్ మరియు హర్మన్ప్రీత్ కౌర్ బ్యాటింగ్లో రాణించగా, బౌలర్ల సమష్టి ప్రదర్శన వారికి ఈ మ్యాచ్లో విజయాన్ని అందించింది. 196 పరుగుల లక్ష్య ఛేదనలో డీసీ పతనం 196 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, ఢిల్లీ క్యాపిటల్స్ ఏ దశలోనూ మ్యాచ్లో నిలదొక్కుకున్నట్లు కనిపించలేదు, ఎందుకంటే వారు క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతూనే ఉన్నారు. ముగ్గురు బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితం కాగా, నలుగురు డబుల్ డిజిట్ స్కోర్ల వద్ద అవుటయ్యారు మరియు క్లిష్ట పరిస్థితుల్లో కేవలం చినెల్ హెన్రీ మాత్రమే తన అద్భుతమైన బ్యాటింగ్తో కొంత ప్రతిఘటన చూపింది. మరోవైపు వికెట్లు పడుతున్నప్పటికీ, హెన్రీ అర్ధ సెంచరీ సాధించింది. ఆమె 33 బంతుల్లో 56 పరుగులు చేసింది, కానీ ఆమె పోరాటం డీసీని గెలిపించడానికి సరిపోలేదు.మొదట బ్యాటింగ్ చేసిన ఎంఐ 195/4 పరుగులు చేసింది మ్యాచ్ ప్రారంభంలో, ఢిల్లీ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఎంఐ, అమేలియా కెర్ (0) మరియు జి కమలినీ (16) రూపంలో రెండు ప్రారంభ వికెట్లను కోల్పోయి 51/2 స్కోరుతో నిలిచింది. అయితే, నాట్ స్కివర్-బ్రంట్ (70) మరియు హర్మన్ప్రీత్ కౌర్ బాధ్యత తీసుకుని మూడవ వికెట్కు కేవలం 47 బంతుల్లో 66 పరుగులు జోడించారు. స్కివర్-బ్రంట్ తన అర్ధ సెంచరీ పూర్తి చేసిన తర్వాత అవుట్ కాగా, భారత కెప్టెన్ జట్టు కోసం ఒక కీలకమైన ఇన్నింగ్స్ ఆడింది. చివరిలో నికోల్ క్యారీ కేవలం 12 బంతుల్లో వేగంగా 21 పరుగులు చేసింది, కానీ మూడు సిక్సర్లతో కూడిన 42 బంతుల్లో అజేయంగా 74 పరుగులు చేసిన హర్మన్ప్రీత్ తన అద్భుతమైన ఇన్నింగ్స్తో ఇన్నింగ్స్లో ప్రధాన పాత్ర పోషించింది. ఆమె ఇన్నింగ్స్ ఎంఐ మొదట బ్యాటింగ్ చేసి 195/4 అనే సవాలుతో కూడిన స్కోరును సాధించడంలో కీలక పాత్ర పోషించింది. నందిని శర్మ రెండు వికెట్లు తీయగా, చినెల్ హెన్రీ మరియు శ్రీ చరణి చెరో వికెట్ పడగొట్టారు.

# సలాహ్‌షో, ఐవరీ కోస్ట్ ఔట్

శనివారం జరిగిన ఉత్కంఠభరితమైన క్వార్టర్ ఫైనల్లో ఈజిప్ట్ 3-2 తేడాతో గెలిచి డిఫెండింగ్ ఛాంపియన్స్ ఐవరీ కోస్ట్ను ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్ నుంచి బయటకు పంపడంతో మొహమ్మద్ సలా గోల్ చేశాడు. ఈజిప్ట్ తరపున ఒమర్ మార్మౌష్ మరియు రామి రాబియా గోల్ చేశారు, ఆ తర్వాత అహ్మద్ అబౌల్-ఫెటౌ హాఫ్ టైమ్కు ముందే సొంత గోల్ చేశారు. విరామం తర్వాత సలాహ్ ఆధిక్యాన్ని రెట్టింపు చేయడం ద్వారా మొదటి ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్ విజేత పతకానికి దగ్గరగా ఉన్నాడు, ఆపై ఐవరీ కోస్ట్ తరపున గుయెలా డౌ ఒక గోల్ చేశాడు, కానీ అది హోల్డర్లకు సరిపోలేదు. ఆనందోత్సాహాలతో ఉన్న ఈజిప్షియన్లు బుధవారం టాంజియర్స్లో సెనెగల్తో తలపడతారు, విజేతలు నాలుగు రోజుల తర్వాత ఫైనల్లో ఆతిథ్య మొరాకో లేదా నైజీరియాతో తలపడతారు."ఆటగాళ్లకు నేను ఎంతో కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. వారు తమ ప్రజల ఆనందం కోసం పోరాడే నిజమైన ఈజిప్షియన్లు" అని కోచ్ హొసామ్ హసన్ అన్నారు."విజయం ఆటగాళ్లదే, సలా మరియు మార్మౌష్తో ప్రారంభించి, వారు ప్రెస్ను ముందు నుండి నడిపిస్తారు. ఖాళీలు ఉంటాయని మాకు తెలుసు మరియు మా ఆటగాళ్ళు వాటిని ఉపయోగించుకోవచ్చు."అగాదిర్లో జరిగిన విజయం 56 సంవత్సరాల క్రితం తొలిసారి తలపడినప్పటి నుండి ఐవరీ కోస్ట్పై ఈజిప్ట్ యొక్కాఫీజూచీ ఆధిపత్యాన్ని ధృవీకరించింది. ఫారోలు 11 సార్లు మరియు ఎలిఫెంట్స్ ఒక్కసారి మాత్రమే గెలిచారు. 2010లో ఈజిప్ట్ ఈ ఘనతను సాధించినప్పటి నుండి ఐవరీ కోస్ట్ వరుసగా ఎనిమిదవ టైటిల్ను గెలుచుకుంది. లివర్పూల్ దాని మునుపటి ఫార్మాట్లో ప్రీమియర్ లీగ్, ఫీఫా కప్, లీగ్ కప్, ఛాంపియన్స్ లీగ్ మరియు క్లబ్ వరల్డ్ కప్ను గెలవడంలో సలాహ్ సహాయం చేశాడు, కానీ అత్యంత విలువైన ఆఫ్రికన్ పతకం అతనికి దక్కలేదు. 33 ఏళ్ల అతను 2017లో కామెరూన్తో జరిగిన ాఫీజూచీ ఫైనల్లో మరియు ఐదు సంవత్సరాల తర్వాత సెనెగల్తో జరిగిన ఓడిపోయిన తర్వాత రెండుసార్లు రన్నరప్గా నిలిచాడు. ఈజిప్ట్ రికార్డు స్థాయిలో ఎనిమిదోసారి ాఫీజూచీను గెలవడంలో సహాయపడాలనే తన చిరకాల కలను సాకారం చేసుకోవడానికి ఇప్పుడు అతను రెండు మ్యాచ్ల దూరంలో ఉన్నాడు. లీడ్స్లో జరిగిన డ్రా తర్వాత లివర్పూల్లో తన భవిష్యత్తుపై అనిశ్చితి మధ్య సలా మొరాకోకు చేరుకున్నాడు. క్లినికల్ బెస్ట్ ఆన్ఫీల్డ్ జట్టు వరుసగా పేలవమైన ఫలితాలను సాధించిన తర్వాత సబ్స్టిట్యూట్ల బెంచ్కి తగ్గించబడిన ఈజిప్షియన్, తనను "బస్సు కింద పడేశారని" పేర్కొన్నాడు. కానీ అతను ాఫీజూచీలో తన దోపిడీ అత్యుత్తమ ప్రదర్శనకు తిరిగి వచ్చాడు, గ్రూప్ దశలో జింబాబ్వే మరియు దక్షిణాఫ్రికాపై విజయ గోల్స్ చేశాడు, ఆ తర్వాత బెనిన్పై చివరి-16 విజయాన్ని నమోదు చేసిన గోల్ చేశాడు. శనివారం, మాంచెస్టర్ సిటీ స్ట్రైకర్ మార్మౌష్ ద్వారా కిక్-ఆఫ్ తర్వాత



కేవలం 182 సెకన్లలో ఈజిప్ట్ ఆధిక్యంలోకి వెళ్ళింది. ఐవరీ కోస్ట్ గోల్ కోల్పోయింది, ఎమామ్ అషోర్ అద్భుతమైన పాస్ ఇచ్చాడు మరియు మార్మౌష్ ఓడిలాన్ కొసౌనౌ జారిపోవడాన్ని సద్వినియోగం చేసుకుని గోల్ కీపర్ యాహియా ఫోఫానాను ఓడించాడు. 32 నిమిషాలలో సెంటర్-బ్యాక్ రాబియా ఇబ్రహీం సంగరే కంటే పైకి ఎగబాకి సలా కార్నర్ను ఎదుర్కొన్నప్పుడు మరియు అతని లూపింగ్ హెడర్ ఫోఫానాను ఓడించినప్పుడు ఈజిప్ట్ తమ ఆధిక్యాన్ని పెంచుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్లు కంగారుపడ్డారు మరియు గోల్ చేయాల్సి వచ్చింది. 40 నిమిషాల తర్వాత ఈజిప్షియన్ అబౌల్-ఫెటౌ సొంత గోల్ ఇచ్చాడు. 19 ఏళ్ల =దీ లీప్జిగ్ స్ట్రైకర్ యాన్ డియోమాండే ఆరు గజాల పెట్టె మధ్యలోకి ఫ్రీ కిక్ కొట్టాడు, కొసౌనౌ బంతిని గోల్ వైపు తల వంచి, అది అబౌల్-ఫెటౌ మిడ్రిఫ్ నుండి నెట్లోకి ప్రవేశించింది. రెండవ అర్ధభాగం ప్రారంభమైన ఏడు నిమిషాల్లోనే సలా ఈజిప్ట్ జట్టుకు రెండు గోల్స్ ఆధిక్యాన్ని పునరుద్ధరించాడు మరియు మరోసారి ఆఫ్రికన్ క్లబ్ దిగ్గజాలు అల్ అహ్లీ నుండి అషోర్ సృష్టికర్త అయ్యాడు. మిడ్ఫీల్డర్ ఎడమ వింగ్లో గోల్ను స్వాధీనం చేసుకున్నాడు మరియు గిస్లైన్ కోనన్ ఒత్తిడిలో ఉన్నప్పటికీ సలాహ్ బంతిని నెట్లోకి నెట్టడానికి అతని తక్కువ క్రాస్ సరిగ్గా ఉపయోగపడింది. గ్రూప్ మ్యాచ్లో ఐవరీ కోస్ట్, 73 నిమిషాల తర్వాత మరోసారిలోటును సగానికి తగ్గించింది.

# చికారా వివాదం




విరాట్ కోహ్లి భక్తుడు, గత సీజన్లో ఆర్సీబీ టైటిల్ గెలిచిన జట్టులో భాగమైన స్వస్తిక్ చికారా వివాదంలో చిక్కుకున్నాడు. రాధికా శర్మ అనే యువతితో అతను చేసిన అభ్యంతరకర సంభాషణ సోషల్మీడియాలో లీకైంది. ఇందులో చికారా రాధికాను కేఫ్ లేదా రెస్టారెంట్లో కలవాలని ఒత్తిడి చేశాడు. చికారా రాధికాను కన్పూర్లోని ఓ మాల్లో కలిశాడు. ఆ పరిచయంతో ఆమెను ఇబ్బంది పెట్టడం ప్రారంభించాడు. విసిగిపోయిన రాధికా చికారా వేధింపులను బయటపెట్టింది. చికారా తనను సోషల్ మీడియాలో స్టాక్ చేసి, ఫ్లర్ట్ మెసేజ్లు పంపాడని ఆధారాలతో (చాట్ స్క్రీన్షాట్లు) సహా సోషల్మీడియాలో షేర్ చేసింది. లీకైన ఈ చాట్ల వల్ల చికారా వ్యక్తిగత ఇమేజ్ దెబ్బతినడంతో పాటు అతని మాజీ జట్టు, డిఫెండింగ్ ఐపీఎల్ ఛాంపియన్ అయిన ఆర్సీబీ బ్రాండ్కు భంగం వాటిల్లుతుంది. క్రికెటేతర విషయాల కారణంగా ఆర్సీబీ పరువు పోవడం ఇది తొలిసారి కాదు. గతంలో వేర్వేరు ఘటనల్లో అమ్మాయిలను వేధించి, ఇబ్బంది పెట్టాడన్న కారణంగా ప్రస్తుత ఆర్సీబీ బౌలర్ యశ్ దయాల్పై ఘాజియాబాద్, జైపూర్లో కేసులు నమోదయ్యాయి. యశ్ దయాల్ ఉదంతంతోనే ఆర్సీబీ పరువు గంగలో కలిసింది. తాజాగా చికారా ఎపిసోడ్ ఆ ఫ్రాంచైజీ పరువును మరింత దిగజార్చింది. 17 సీజన్ల పాటు టైటిల్ గెలవలేకపోయినా, ఫ్రాంచైజీగా క్లీన్ ఇమేజ్ కలిగిన ఆర్సీబీ దయాల్, చికారా కారణంగా బజారుకెక్కింది. దయాల్ను ఆర్సీబీ 2026 మినీ వేలానికి ముందు అట్టిపెట్టుకోగా.. చికారాను విడుదల చేసింది. చికారాను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. అతను ఆర్సీబీలో ఉండగా కూడా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. యూపీలో జన్మించిన 20 ఏళ్ల చికారాను ఆర్సీబీ 2024 సీజన్లో కొనుగోలు చేసింది. కుడి చేతి వాటం ఓపెనింగ్ బ్యాటర్ అయిన చికారా విరాట్ కోహ్లిని దేవుడి కంటే ఎక్కువగా కొలుస్తాడు. ఈ గెలుపుతో విరాట్ కోహ్లి పాత్ర కూడా చాలా ఉంది. సీజన్ ఆద్యాంతం అద్భుతంగా రాణించి టైటిల్ కలను నెరవేర్చుకున్నాడు. అయితే ఈ సంతోషం ఆర్సీబీకి కానీ విరాట్ కోహ్లికి కానీ ఎన్నో గంటలు మిగల్లేదు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన విజయోత్సవ వేడుకలో తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. ఈ కారణంగా బెంగళూరు ఇప్పుడు ఆర్సీబీకి హోం గ్రౌండ్ అయ్యే అర్హత కూడా కోల్పోనుందని తెలుస్తుంది. ఆర్సీబీలో ఉండగా అతనెప్పుడూ విరాట్ వెంటే ఉండేవాడు. కొన్ని సందర్భాల్లో విరాట్ చికారా అతి వినయానికి తట్టుకోలేక కోపడ్డాడని కూడా వార్తలు వచ్చాయి. అయితే ఈ సంతోషం ఆర్సీబీకి కానీ విరాట్ కోహ్లికి కానీ ఎన్నో గంటలు మిగల్లేదు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన విజయోత్సవ వేడుకలో తొక్కిసలాట చికారా విరాట్ను బాగా విసిగించేవాడని ప్రచారం ఉంది. మొత్తంగా యశ్ దయాల్, చికారా ఉదంతాలు ఆర్సీబీ ప్రతిష్ట దెబ్బ తీశాయి. దీనిపై ఆ ఫ్రాంచైజీ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. ఆటగాళ్లను ఎంపిక చేసుకునేప్పుడు వారి బ్యాక్ గ్రౌండ్ కూడా చెక్ చేసుకోవాలని ఫ్రాంచైజీ యాజమాన్యానికి సూచిస్తున్నారు. కాగా, ఆర్సీబీ 17 సీజన్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం గత సీజన్లోనే తమ తొలి ఐపీఎల్ టైటిల్ను సొంతం చేసుకుంది. ఫైనల్లో పంజాబ్పై జయకేతనం ఎగురవేసి ఛాంపియన్గా నిలిచింది. ఈ గెలుపును ఆర్సీబీ ఆటగాళ్లు దిగ్గజ ప్లేయర్ విరాట్ కోహ్లికి అంకితమిచ్చారు. ఈ గెలుపుతో విరాట్ కోహ్లి పాత్ర కూడా చాలా ఉంది. సీజన్ ఆద్యాంతం అద్భుతంగా రాణించి టైటిల్ కలను నెరవేర్చుకున్నాడు. అయితే ఈ సంతోషం ఆర్సీబీకి కానీ విరాట్ కోహ్లికి కానీ ఎన్నో గంటలు మిగల్లేదు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన విజయోత్సవ వేడుకలో తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. ఈ కారణంగా బెంగళూరు ఇప్పుడు ఆర్సీబీకి హోం గ్రౌండ్ అయ్యే అర్హత కూడా కోల్పోనుందని తెలుస్తుంది. ఈ ఘటనపై విరాట్ కోహ్లి చాలా విచారం వ్యక్తం చేశాడు.

# ఎఫ్ఏ కప్‌లో మహాసంచలనం



ఆదివారం ఎఫ్ఏ కప్లో రెండు విభిన్న ఫలితాలు నమోదయ్యాయి. మాంచెస్టర్ సిటీ ఎక్సెటర్ను చిత్తు చేయగా, ఆరో డివిజన్ జట్టు మాక్లెస్ఫీల్డ్ డిఫెండింగ్ ఛాంపియన్ క్రిస్టల్ ప్యాలెస్ను టోర్నమెంట్ నుండి నిష్క్రమించేలా చేసింది. టోర్నమెంట్ చరిత్రలోనే అతిపెద్ద సంచలనంగా నిలిచిన ఈ మ్యాచ్లో, ఇంగ్లీష్ ఫుట్బాల్ లీగ్లో తమ కంటే ఐదు డివిజన్లు పైనున్న జట్టుపై మాక్లెస్ఫీల్డ్ 2-1 తేడాతో విజయం సాధించింది. ఆట ప్రారంభం నుంచే మాక్లెస్ఫీల్డ్ జట్టు ప్యాలెస్ జట్టుకు దీటుగా ఆడింది, తొలి దశలోనే ఒక సంచలనం జరగబోతోందనే సూచనలు ఇచ్చింది. జట్టు అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తుండటంతో, మ్యాచ్ అర్ధభాగం సమీపిస్తున్న కొద్దీ సొంత ప్రేక్షకుల మద్దతు మరింత బిగ్గరగా వినిపించడం మొదలైంది. 43వ నిమిషంలో కెప్టెన్ పాల్ డాసన్, ల్యూక్ డఫీ అందించిన క్రాస్ను హెడర్తో గోల్గా మలిచి స్కోరు పట్టికలో తన పేరును నమోదు చేయడంతో, జట్టు అభిమానుల నమ్మకాన్ని నిలబెట్టుకుంది. విరామం తర్వాత మాక్లెస్ఫీల్డ్ జోరు మరింత పెరిగింది. 60వ నిమిషంలో మాంచెస్టర్ సిటీ యూత్ అకాడమీ నుండి వచ్చిన ఐజాక్ బక్లీ-రికెట్స్, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గోల్ చేశాడు. సంయమనం పాటిస్తూ, అతను ప్రత్యర్థి గోల్ కీపర్ వాల్టర్ బెంటిజ్ను దాటి బంతిని నెట్లోకి పంపాడు. డిఫెండింగ్ ఛాంపియన్లు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించడంలో విఫలమయ్యారు మరియు చివరికి ఓడిపోయారు. రెండో అర్ధభాగంలో యెరెమీ పినో కొట్టిన కర్లింగ్ ఫ్రీ కిక్తో వారు ఒక గోల్ చేసినప్పటికీ, స్కోరును సమం చేయలేకపోయారు. చివరి విజిల్ మోగిన వెంటనే, సొంత అభిమానులు ఎఫ్ఏ కప్ చరిత్రలో అతిపెద్ద సంచలనాన్ని జరుపుకోవడానికి మైదానంలోకి దూసుకువచ్చారు. గతంలో కూడా ఈ టోర్నమెంట్లో కొన్ని సంచలనాలు ప్యాలెస్ ఇప్పుడు అన్ని పోటీలలో తొమ్మిది ఆటలలో విజయం సాధించలేదు మరియు సెట్-పీస్ డిఫెండింగ్ ఆ పతనానికి కేంద్రబిందువుగా ఉంది. హాఫ్ టైమ్కు ముందు డాసన్ ఫ్రీ-కిక్ నుండి హెడర్ను కొట్టినప్పుడు మాక్లెస్ఫీల్డ్ పూర్తి ప్రయోజనాన్ని పొందింది. మాక్లెస్ఫీల్డ్ రెండవ గోల్కు దారితీసిన గోల్మౌత్ స్క్రాంబుల్ను గ్లాస్నర్ "స్లాప్స్టిక్‌గా అభివర్ణించాడు. ప్యాలెస్ ప్రమాదాన్ని తొలగించడానికి అనేక అవకాశాలను సద్వినియోగం చేసుకున్న గంట తర్వాత బక్లీ-రికెట్స్ వాల్టర్ బెనిటెజ్ను దగ్గరగా దూరం చేశాడు. 90వ నిమిషంలో స్పానిష్ అంతర్జాతీయ యెరెమీ పినో యొక్క పిన్పాయింట్ ఫ్రీ-కిక్ ప్రీమియర్ లీగ్ జట్టు కలిగి ఉన్న నాణ్యతను చూపించింది. కానీ వెంబ్లీలో మాంచెస్టర్ సిటీని ఓడించి మొదటిసారిగా ఒక ప్రధాన ట్రోఫీని గెలుచుకున్న కొన్ని నెలల తర్వాత తప్పుడు కారణాల వల్ల వారు చరిత్రలో దిగజారకుండా తమను తాము రక్షించుకోలేకపోయారు. జోర్గెన్ స్ట్రాండ్ లార్సెన్ హ్యాట్రిక్కు ధన్యవాదాలు, ష్రూస్బరీని 6-1 తేడాతో ఓడించి నాల్గవ రౌండ్కు చేరుకున్న తర్వాత ప్రీమియర్ లీగ్ స్ట్రగులర్స్ వోల్వ్స్ ఇప్పుడు నాలుగు ఆటలలో అజేయంగా ఉంది. నమోదయ్యాయి, వాటిలో 1972లో న్యూకాజిల్ జట్టుపై హెరిఫోర్డ్ విజయం మరియు 1990లో లివర్పూల్పై ప్యాలెస్ సాధించిన అనూహ్య విజయం వంటివి ఉన్నాయి. మాంచెస్టర్ సిటీ 10-1 తేడాతో ఎక్సెటర్ సిటీని ఓడించింది ఎతిహాద్ స్టేడియంలో జరిగిన మూడో రౌండ్ పోరులో సిటీ జట్టు 10-1 తేడాతో ఎక్సెటర్ను ఓడించింది. మొత్తం ఏడుగురు వేర్వేరు ఆటగాళ్లు స్కోరు పట్టికలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఎక్సెటర్ సిటీ తరఫున జార్జ్ బిర్చ్ ఏకైక గోల్ చేశాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044

సూర్య www.suryaa.com

# సినిమా



## భర్త మహాశయులకు విజ్ఞప్తి ఫుల్ ఫన్ రైడ్ లా వుంటుంది

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్వి సినిమాస్ బ్యానర్పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటించిన ఈ చిత్రం, ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలతో హ్యూజ్ బజ్ను సృష్టించింది. ఈ సినిమా జనవరి 13న గ్రాండ్గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ... మా ఆర్ట్ డైరెక్టర్ ప్రకాష్, నేను కలిసి 13 సినిమాలు చేశాం. మా సినిమాలన్నీ దాదాపు హిట్ అయ్యాయి. ఈ సినిమాలో మా హీరోయిన్స్ చాలా అందంగా కనిపిస్తారు. నన్ను కూడా చాలా అందంగా చూపించాడు డీవోపీ ప్రసాద్ మూరెళ్ళ. తనతో తొమ్మిది సినిమాలు చేశాను. కొరియోగ్రాఫర్స్ శేఖర్, భాను కంపోజ్ చేసిన పాటలన్నీ కూడా సూపర్ హిట్ అయ్యాయి. ఫైట్ మాస్టర్ పృధ్వి ఇందులో ఎంటర్ టైనింగ్ గా ఉండే ఫైట్లు కంపోజ్ చేశారు. ప్రొడ్యూసర్ సుధాకర్ చెరుకూరి ఎక్కువ మాట్లాడరు. ఆస్ట్రేలియన్ క్రికెటర్ లాగా కనిపిస్తారు. సినిమాని చాలా పాషన్ తో చేశారు. ఇందులో సునీల్ తో మళ్ళీ దుబాయ్ శీను లాంటి ఫన్ చూడబోతున్నారు. సత్య కిషోర్ మురళీధర్ గారు గెటప్ శీను సోని అందరు కూడా అద్భుతంగా చేశారు. వీళ్ళతో కలిసి చాలా ఎంజాయ్ చేశాను. అనిల్ రావిపూడి, హరీష్ శంకర్, బాబి, కిషోర్.. వీరి డైరెక్షన్లో నేను విపరీతంగా ఎంజాయ్ చేస్తూ వర్క్ చేస్తాను. నెక్స్ట్ శివ నిర్వాణతో చేస్తున్నాను. ఆ సినిమా గురించి తర్వాత మాట్లాడదాం. బీమ్స్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. సక్సెస్ మీట్ లో తన గురించి మాట్లాడుతాను. మ్యూజిక్ ఇరగదీసాడు. హీరోయిన్స్ చాలా బ్రహ్మాండంగా నటించారు. మీరు అందరూ విపరీతంగా ఎంజాయ్ చేస్తారు.



పవన్ కళ్యాణ్ బహుముఖ ప్రజ్ఞాశాలి. సినీ రంగంలో నటుడిగా చెరగని ముద్ర వేశారు. నటుడిగా మాత్రమే కాకుండా రచయితగా, దర్శకుడిగా, స్టంట్ కోఆర్డినేటర్ గా, కొరియోగ్రాఫర్ గా, గాయకుడిగా ఇలా పలు విభాగాల్లో తన ప్రతిభను చాటుకున్నారు. అలాగే రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రజా నాయకుడిగా మన్ననలు పొందుతున్నారు.

## అత్యంత అరుదైన ఘనత సాధించిన పవన్ కళ్యాణ్

మార్షల్ ఆర్ట్స్ లోనూ ప్రావీణ్యులైన పవన్ కళ్యాణ్, ఓ అరుదైన ఘనతను ఖాతాలో వేసుకున్నారు. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ అయిన 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొందడం ద్వారా ఒక గొప్ప అంతర్జాతీయ గౌరవాన్ని సాధించారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన క్రమశిక్షణతో సాగించిన సాధన, పరిశోధన, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనంగా ఈ అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. సినిమాలు, రాజకీయాల్లోకి ప్రవేశించకముందే పవన్ కళ్యాణ్ మార్షల్ ఆర్ట్స్ ప్రయాణం ప్రారంభమైంది. కరాటే మరియు సంబంధిత యుద్ధకళల పట్ల అమితమైన ఆసక్తి కలిగిన పవన్ కళ్యాణ్, చెన్నైలో ఉన్న సమయంలో కఠినమైన శిక్షణతో పాటు నిరంతర సాధన చేసి, సాంకేతికంగా మరియు తాత్వికంగా బలమైన పునాది ఏర్పరుచుకున్నారు. కాలక్రమేణా, శారీరక సాధనకే పరిమితం కాకుండా, జపనీస్ సమురాయ్ మార్షల్ సంప్రదాయాలపై లోతైన అధ్యయనం చేసి, పరిశోధించి, అత్యంత నిబద్ధతతో వాటిని అనుసరించారు. మార్షల్ ఆర్ట్స్ పై ఆయన అవగాహన సినిమాల రూపంలోనూ ప్రతిబింబించింది. అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి, తమ్ముడు, ఖుషి, అన్నవరం, ఓజీ వంటి చిత్రాల ద్వారా ఈ మార్షల్ కళలను తెరపై ప్రదర్శిస్తూ, వాటికి విస్తృత గుర్తింపు మరియు ప్రజాదరణ తీసుకొచ్చారు.



## సరికొత్త వినోదాన్ని అందించే అనగనగా ఒక రాజు

ఈ సంక్రాంతికి వినోదాల విందుని అందించడానికి 'అనగనగా ఒక రాజు' చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. స్టార్ ఎంటర్టైనర్ నవీన్ పొలిశెట్టి కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయిక. ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. తాజాగా కథానాయిక మీనాక్షి చౌదరి, మీడియాతో ముచ్చటించి సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

ఈ సినిమాలో నా పాత్ర పేరు చారులత. సంపన్న కుటుంబంలో పుట్టిన తండ్రి గారాల పట్టి లాంటి పాత్ర. ఇంట్లో యువరాణిలా పెరుగుతుంది. చాలా మంచి అమ్మాయి. అమాయకంగా, సున్నితమైన మనసు కలిగి ఉంటుంది. క్యూట్ గా బిహేవ్ చేస్తుంది. నన్ను పూర్తి కామెడీ పాత్రలో చూడబోతున్నారు.

**చారులత పాత్ర కోసం ఎలాంటి హోంవర్క్ చేశారు?**

ఇది చాలా భిన్నమైన పాత్ర. నిజ జీవితంలో కాలేజ్ సమయంలో ఒకరిద్దరిని ఇలాంటి వారిని చూసి ఉన్నాను. డైరెక్టర్ ఇచ్చిన ఇన్ పుట్స్ ని బట్టి, నాకున్న అవగాహనను బట్టి ఈ పాత్రలో ఒదిగిపోయే ప్రయత్నం చేశాను. నా నిజ జీవిత పాత్రకు పూర్తి భిన్నంగా ఈ పాత్రను చేయాల్సి వచ్చింది. నేను ప్రాక్టికల్ గా ఉంటాను. చారులత పాత్ర మాత్రం ఎమోషనల్, సెన్సిటివ్ గా ఉంటుంది.

**నవీన్ గారితో కలిసి పని చేయడం ఎలా ఉంది?**

నవీన్ గారితో వర్క్ చేయడం అనేది.. సినిమా టీచింగ్ స్కూల్ లా ఉంది. సంక్రాంతికి వస్తున్నాంలో కామెడీ ఒకలా ఉంటే, నవీన్ కామెడీ మరోలా ఉంటుంది. పైగా సంక్రాంతికి వస్తున్నాం సినిమా కామెడీగా ఉన్నా.. నా పాత్ర కాస్త సీరియస్ గా ఉంటుంది. కానీ, ఇందులో పూర్తిగా కామెడీగా ఉంటుంది. ఇందులో టైమింగ్ అనేది చాలా ముఖ్యం. పంచ్ డైలాగ్స్ ని కరెక్ట్ టైమింగ్ లో చెప్పడం అనేది ఛాలెంజింగ్ గా అనిపించింది. ఇప్పటివరకు నేను చేసిన పాత్రల్లో ఇదే ఎక్కువ ఛాలెంజింగ్ అని చెప్పవచ్చు. కామెడీ అనేది చాలా కష్టం. పైగా ఇందులో కామెడీ కామెడీ కొత్తగా ఉంటుంది. ఈ సినిమాలో భాగం కావడం సంతోషంగా ఉంది.

**చారులత పాత్ర మీ కెరీర్ కి ఎంత ఉపయోగపడుతుంది.**

ఇలా పూర్తిస్థాయి కామెడీ పాత్ర చేయడం ఇదే తొలిసారి. ఈ సినిమా వల్ల నటిగా నేను మరింత ఓపెన్ అయ్యాను. లక్కీ భాస్కర్ లోని సుమతి పాత్రకు ఈ చారులత పాత్ర పూర్తి భిన్నమైనది. దర్శకులు ఆ పాత్రలను మలిచిన తీరుకి తగ్గట్టుగా నన్ను నేను మలుచుకుంటాను. ఇందులో అద్భుతమైన కామెడీ టైమింగ్ చూస్తారు.

**ఇందులో మాస్ డ్యాన్స్ నెంబర్ చేశారు కదా.. ఎలా ఉంది?**

భీమవరం బాల్మా, రాజు గారి పెళ్ళిరో లాంటి క్యూట్ మాస్ డ్యాన్స్ నెంబర్స్ ఈ సినిమాలో ఉన్నాయి. సాధారణంగా నేను డ్యాన్స్ చేయడానికి సిగ్గుపడుతుంటాను. కానీ, ఈ సినిమాలో అలాంటి ఇబ్బంది కలగలేదు. చాలా సరదాగా షూట్ చేశాము. ఇందులోని ప్రతి పాట బాగా వచ్చింది.



## కుట్రలకు సినిమా బలి కాకుండా కోర్టు నుంచి రక్షణ

మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకరవరప్రసాద్ గారు సినిమాకు ఆన్ లైన్ టికెటింగ్ ప్లాట్ ఫామ్స్ లో రివ్యూస్, రేటింగ్స్ ఇవ్వకుండా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో కావాలని సినిమాను బ్యాడ్ చేయాలనుకునే వారి కుట్రలకు అడ్డుకట్ట వేసినట్లయింది. ఈ విషయంపై స్పందించారు హీరో విజయ్ దేవరకొండ. ఒకవైపు సంతోషంగా, మరోవైపు బాధగా ఉందని ఆయన అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా పోస్ట్ చేశారు విజయ్ దేవరకొండ. ఒక సినిమాకు మూవీ టీమ్ పెట్టే హార్డ్ వర్క్, డబ్బు, వారి కలలను ఇలా కోర్టు ఆర్డర్ ద్వారా రక్షించుకోవడం సంతోషంగా ఉందని, అయితే మన వాళ్లే ఇలా మన సినిమాలకు పనిగట్టుకుని చెడు చేయాలని చూడటం బాధగా అనిపిస్తోందని ట్వీట్ చేశారు. విజయ్ దేవరకొండ స్పందిస్తూ మనమంతా కలిసి ఎదగాలని, మరొకరికి మంచి చేస్తూ జీవించాలనే స్ఫూర్తి ఏమైపోయింది. మన వాళ్లే మన సినిమాలకు చెడు చేయడం బాధగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి గారి లాంటి పెద్ద హీరో సినిమా కూడా ఇలాంటి వాళ్ల వల్ల ప్రమాదంలో పడుతుందని కోర్టు వారు అర్థం చేసుకున్నారు.


